Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 72 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ బుధవారం 12-3-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

## రాష్ట్రాలపై ఎన్ఇపిని రుద్దుతున్నారు



- ప్రతిపక్ష రాష్ట్రాలకు నిధులు నిలిపివేస్తున్నారు
- రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యుల ఆరోపణ

**న్యూఢిల్లీ :** జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి)ని రాష్ట్రాలపై ప్రభుత్వం బలవంతంగా రుద్దుతున్నదని, వాటి స్వయంప్రతిపత్తిని దెబ్బ తీస్తున్నదని మంగళవారం రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారు. విద్యా మంత్రిత్వశాఖ పని తీరుపై చర్చలో రితబ్రత బెనర్జీ (టిఎంసి), కనిమోళి, ఎన్వీఎన్ సోము (డిఎంకె) పాల్గొంటూ, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు పశ్చిమ బెంగాల్, తమిళనాడులో విద్యా కార్యక్రమాలకు ఉద్దేశించిన నిధులను కేంద్రం నిలిపివేస్తున్నదని ఆరోపించారు. 'రాష్ట్ర ప్రభుత్వాలను ఏమాత్రం సంప్రదించకుండా ఎన్ఇపిని రాష్ట్రాలపై రుద్దారు' అని బెనర్జీ

మిగతా 2లో

## అనర్హత వేటు పడుతుందని.. నేడు కెసిఆర్ అసెంబ్లీకి వస్తున్నారు?

- గతంలో విద్యార్థులు, ప్రజలు మృతిచెందితే వారిని చూడడానికి కూడా వెళ్లలేదు
- సిఎంగా రేవంత్ రెడ్డి పదేళ్లు ఉంటారు
- మార్పు అనేది ప్రచారం మాత్రమే
- చిట్‌చాట్‌లో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్:** ఇన్నాళ్లూ ఫాంహౌజ్‌లో రెస్ట్ తీసుకున్న కెసిఆర్ అనర్హత వేటు పడుతుందనే నేడు అసెంబ్లీకి వస్తున్నారని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మండిపడ్డారు. తూప్రాన్‌లో స్కూల్ బస్సు ప్రమాదం జరిగి విద్యార్థులు చనిపోతే సిఎం హోదాలో కనీసం పిల్లలని చూడటానికి కూడా కెసిఆర్ రాలేదని, అలాంటి కెసిఆర్‌కు ప్రభుత్వాన్ని, కాంగ్రెస్‌ను విమర్శించే హక్కు లేదని మంత్రి కోమటిరెడ్డి మండిపడ్డారు. ఢిల్లీలో మీడియాతో చిట్ చాట్ సందర్భంగా

మిగతా 2లో



# కాంగ్రెస్‌లో ప్రక్షాళన ఇకనైనా జరిగేనా..?

# రాహుల్ గాంధీ వ్యాఖ్యల మర్మమేంటి..

"నాతో వచ్చేదెవరు.. యుద్ధం చేసేదెవరు?" అంటూ బాహుబలి సినిమాలో ఓటమి నైరాశ్యంలో ఉన్న సైన్యానికి ధైర్యం చెప్పి కార్యోన్ముఖులను చేసిన సైన్యాధ్యక్షుడి (ప్రభాస్) డైలాగ్ అందరికీ గుర్తుండే ఉంటుంది. ఇప్పుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పరిస్థితి అలాగే ఉంది. ఓవైపు ప్రత్యర్థి భారతీయ జనతా పార్టీ ముప్పేట దాడి చేస్తోంది. కాంగ్రెస్ చేతిలో ఉన్న ఒక్కొక్క రాష్ట్రాన్ని కైవసం చేసుకుంటూ ముందుకెళ్తోంది. వరుసపెట్టి ఎన్నికల్లో గెలుపొందుతూ దూసుకెళ్తోంది. చాణక్యుడి రాజనీతితో పాటు అన్ని రకాల యుద్ధతంత్రాలను అమలు చేస్తూ గెలుపే పరమావధిగా ఆ పార్టీలో ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా శ్రమిస్తున్నారు. కానీ అందుకు పూర్తి భిన్నమైన పరిస్థితి కాంగ్రెస్‌లో నెలకొంది. నేతలకు స్వార్థ ప్రయోజనాలు, పదవులు, తమ గెలుపు తప్ప పార్టీ గెలుపు ముఖ్యం కాదు.



కొందరైతే ఉండేది ఇక్కడ (కాంగ్రెస్‌లో), పని చేసేది మరో పార్టీ కోసం అన్నట్టుగా ఉన్నారు. ప్రత్యర్థి పార్టీలు ఇచ్చే తాయిలాలకు లొంగిపోయి సొంతపార్టీప్రయోజనాలనుతాకట్టు పెట్టేస్తున్నారు. ఈ విషయం గ్రహించిన రాహుల్ గాంధీ.. పార్టీని సమూలంగా ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం చేపట్టిన రెండ్రోజుల కసరత్తులో ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.

**ఇంతకీ ఏమన్నారంటే!**

కాంగ్రెస్ పార్టీలో నెలకున్న పరిస్థితులపై అవగాహన పెంచుకున్న రాహుల్ గాంధీ గుజరాత్ పర్యటనలో కుండబద్దలు కొట్టినట్టు మాట్లాడారు. కాంగ్రెస్‌లో ఉంటూ బీజేపీ కోసం పనిచేస్తున్న నేతలు, కార్యకర్తలను గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. "గుజరాత్‌లో మా పార్టీలో రెండు రకాల కార్యకర్తలు ఉన్నారు. మొదటి రకం నిజాయితీగా పార్టీ కోసం శ్రమిస్తూ ప్రజలతో మమేకమై ఉన్నారు. రెండో రకం ప్రజలకు దూరంగా బీజేపీకి దగ్గరగా ఉన్నారు. ఆ పార్టీకి బీ-టీమ్‌గా పనిచేస్తున్నారు" అంటూ ఫైర్ అయ్యారు. గుజరాత్‌లో మూడు దశాబ్దాలుగా అధికారం అందుకోలేకపోవడానికి ఈ కోవర్టులే కారణమంటూ నిందించారు. అలాంటి వారు 10 మంది నుంచి 40 మంది వరకు ఉన్నా సరే.. వాళ్లందరినీ పార్టీ నుంచి తొలగించి ఒక సందేశం పంపాలిఅని రాహుల్ వ్యాఖ్యానించారు.

**ఇది గుజరాత్‌కే పరిమితమా?**

రాజకీయాలు, చరిత్ర కాలంలో యుద్ధాలు ఒకటే. Everything is fair in love & war అని అంటారు. అంటే ప్రేమలో, యుద్ధంలో ఏదైనా సమంజసమే అని దానర్థం. గెలుపు కోసం బీజేపీ వంటి కొన్ని పార్టీలు అన్ని రకాల వ్యూహాలు, యుద్ధ తంత్రాలను అమలు చేస్తుంటాయి. ఆ క్రమంలో ప్రత్యర్థులను తమవైపు తిప్పుకోవడం ఒక వ్యూహం.

అలాంటి వ్యూహాలకు సులభంగా చిక్కేది ఎవరంటే.. దేశంలోని కాంగ్రెస్ పార్టీ నేతలే. ఈ పరిస్థితి కేవలం గుజరాత్ వంటి రాష్ట్రానికే పరిమితం కాలేదు. తెలంగాణలోనూ కొంద రు నేతలు భారత రాష్ట్ర సమితికు కోవర్టులుగా పని చేశారన్న

మిగతా 2లో



## ఖర్గే 'అవమానకర' వ్యాఖ్యపై రాజ్యసభలో రభస

**న్యూఢిల్లీ :** వివాదాస్పద జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి)పై చర్చ సమయంలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన అవమానకర వ్యాఖ్య మంగళవారం రాజ్యసభలో పెద్ద ఎత్తును రభసకు దారి తీసింది. చైర్‌పర్సన్ ఉద్దేశించి అమర్యాదకర భాష వాడినందుకు ఖర్గేను బిజెపి ఎంపిలు విమర్శించగా, ఆ వ్యాఖ్య ప్రభుత్వ విధానాలను ఉద్దేశించి చేసినదని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే వివరించారు. ఖర్గే ఆ వ్యాఖ్యకు క్షమాపణ చెప్పారు కూడా. ఆ వ్యాఖ్యను ఆ తరువాత రాజ్యసభ రికార్డుల్లో నుంచి తొలగించారు. విద్యా మంత్రిత్వశాఖ పని తీరుపై రాజ్యసభ చర్చను చేపట్టినప్పుడు ఎన్ఇపిలో త్రిభాషా సూత్రంపై వివాదం నేపథ్యంలో డిఎంకె ఎంపిలపై 'అనాగరిక' వ్యాఖ్య చేసినందుకు విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ క్షమాపణ చెప్పాలరి ప్రతిపక్షాలు ముక్తకంఠంతో కోరాయి. ఆ గలభా మధ్య సభ ఉపాధ్యక్షుడు హరివంశ్ చర్చను ప్రారంభించవలసిందిగా కాంగ్రెస్ నేత దిగ్విజయ్ సింగ్‌కు సూచించారు.

అయితే, ఖర్గే జోక్యం చేసుకుని విద్యా శాఖ మంత్రిపై వ్యాఖ్యలు చేశారు. కూర్చోవలసిందిగా ఖర్గేను హరివంశ్ కోరినప్పేడు 'ఇది నియంతృత్వం' అని ఆయన విమర్శించారు. ఎన్ఇపి వివాదంపై ప్రభుత్వాన్ని ప్రతిపక్షం ఇరకాగంలో పెడుతుందని సూచించేందుకు ఖర్గే అప్పుడు అనియత హిందీ మాటను వాడారు. దీనితో అధికార పక్షం నుంచి అలజడి రేగింది. సభా నాయకుడు జెపి నడ్డా జోక్యం చేసుకుని, ఖర్గే వ్యాఖ్య గర్హనీయమని, అమర్యాదకరమైనదని అన్నారు. గలభా కొనసాగడంతో సభ ఉపాధ్యక్షుని ఉద్దేశించి ఖర్గే క్షమాపణ చెప్పారు. 'అధ్యక్షుని ఉద్దేశించి నేను అటువంటి పదాలు వాడలేదు. నా మాటలకు ఉపాధ్యక్షుడు నొచ్చుకుని ఉన్నట్లయితే క్షమాపణ చెబుతాను. అయితే, ప్రభుత్వ విధానాలను విమర్శిస్తున్నాను' అని ఆయన పేర్కొన్నారు. ఆ తరువాత ఖర్గే 'ఎక్స్' పోస్ట్‌లో 'ఈ దేశంలో

మిగతా 2లో

## యువత కోసం రాజీవ్ యువ వికాసం

మార్చి 15 నుంచి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ ఏప్రిల్ 6 నుంచి దరఖాస్తుల పరిశీలన లబ్ధిదారుల ఎంపిక జూన్ 2న ఎంపిక చేసిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ 5 లక్షల మందికి లబ్ధి గత దశాబ్ద కాలంగా యువ వికాసాన్ని విస్మరించిన బిఆర్ఎస్ ప్రభుత్వం చాకలి ఐలమ్మ యూనివర్సిటీకి రూ. 540 కోట్లు నిధులు మీడియా సమావేశంలో కార్యాచరణ ప్రణాళిక వెల్లడించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్ :** యువత వికాసం గురించి గత బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోలేదు. ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించి వారి అభ్యున్నతికి దోహదపడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి పథకాలు అందక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భట్టి విక్రమార్క, డిప్యూటీ సిఎం రాజీవ్ యువ వికాసం ద్వారా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ నిరుద్యోగ యువతీ యువకులకు రూ.6 వేల కోట్లతో ఐదు లక్షల మందికి స్వయం ఉపాధి పథకాలు అందిస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మలు భట్టి విక్రమార్క వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్ వీర వనిత చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడారు. యువత వికాసం గురించి గత బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోలేదని, ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించి వారి అభ్యున్నతికి దోహదపడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని ఈ సందర్భంగా వివరించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్లను గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల నిరుద్యోగ యువతీ యువకులు స్వయం

మిగతా 2లో




## సారొస్తున్నారు.. కేసీఆర్ మార్క్ వ్యూహం.. అసెంబ్లీ దద్దరిల్లాల్సిందే..!

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ రంగంలోకి దిగారు.. దీంతో సారొస్తారొస్తారు.. అని గులాబీ దళం మాంచి జోష్ మీదున్నది. ఫామ్‌హౌస్ నుంచి ప్రజాక్షేత్రంలోకి వస్తున్నారనే సంకేతాలొచ్చాయి. ఏప్రిల్ 17న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో పార్టీ నేతలతో జరిగిన భేటీలో కీలక సూచనలు చేశారు కేసీఆర్. ప్రజాపోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునివ్వడం ద్వారా మళ్లీ ఉద్యమ

మిగతా 2లో

## పూజారి, ఇఒల అవినీతిపై విచారణ జరపాలి: కొండా సురేఖ

- ఆభరణాల మాయంపై పూజారి, ఈఓల అవినీతిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలి
- పూజారి ఆనంద్ శర్మను విధుల నుంచి తప్పించాలని ధార్మికసంఘాల డిమాండ్
- వెంటనే ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరపాలని కమిషనర్‌ను ఆదేశించిన మంత్రి కొండా సురేఖ



2లో

## ఆ పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలి: పొన్నం

2




- రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

## కాంగ్రెస్‌లో ప్రక్షాళన ఇకనైనా జరిగేనా..?

# రాహుల్ గాంధీ వ్యాఖ్యల మర్మమేంటి..

ఆరోపణలు ఎదుర్కొన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ వెతికితే కోవర్టులు చాలా మంది కనిపిస్తారు. పార్టీ గెలిచే అవకాశం లేదన్న నిరాశ, నిస్పృహలు ఆవహించినప్పుడు ఈ తరహా పరిస్థితి ఎక్కువగా తలెత్తుతుంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో రాజకీయాలు విపరీతమైన ఖర్చుతో కూడుకున్నాయి. తాను గెలిచినా పార్టీ ఓడితే.. ఎన్నికల్లో పెట్టిన ఖర్చు తిరిగి రాబట్టుకొనే అవకాశం ఉండదు. ఇలాంటప్పుడు అధికారంలోకి ఉన్నవారితో చేతులు కలిపితే కనీసం పెట్టుబడి వెనక్కి వస్తుంది అన్నది కొందరి ఆలోచన.

కొందరైతే ఇదంతా ఎందుకని.. ఏకంగా గెలుపొందిన తర్వాత పార్టీ ఫిరాయించి మరీ అధికార పక్షంలో చేరిపోతున్నారు. ఎలాగూ స్పీకర్ అధికారపక్షం నుంచే ఉంటారు కాబట్టి పదవీకాలం పూర్తయ్యేవరకు తమ అనర్హత వేటు వంటి చర్యలు ఉండవన్న భరోసా వారికి ఎలాగూ ఉంటుంది. కాంగ్రెస్ నుంచి ఫిరాయించిన స్థాయిలో బీజేపీ వంటి సైద్ధాంతికంగా బలంగా ఉన్న పార్టీల నుంచి జరగవు. అంటే కాంగ్రెస్ పార్టీలో తమ నేతలను కట్టిపడేసే సైద్ధాంతిక బలం కూడా లేదని అర్థమవుతోంది.

**కోవర్టులే కాదు.. కుమ్ములాటలు వేధించే అంశమే**

కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ అన్న మాట తరచుగా వినిపిస్తూ ఉంటుంది. నిజమే. అది ఏ స్థాయిలో అంటే.. నేతలు పార్టీకి నష్టం కలిగినా ఫర్వాలేదు అన్న స్థాయిలో కుమ్మలాడుకునే స్థాయిలో అక్కడ ప్రజాస్వామ్యం ఉంటుంది. పార్టీ నాయకత్వాన్ని ప్రశ్నిస్తూ సవాళ్లు, విమర్శలు లేవనెత్తినా సరే అక్కడ చెల్లబాటవుతుంది. ఇటీవల హర్యానా, మహారాష్ట్ర మరియు ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో జరిగిన అనేక అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత పార్టీలో జాతీయస్థాయిలో అంతర్గత కలహాలు, గందరగోళంతో పోరాడుతోందని స్పష్టంగా తెలుస్తుంది. శశి థరూర్ నుంచి ముంతాజ్ అహ్మద్ వరకు చాలా మంది సీనియర్ పార్టీ నాయకులు పార్టీలో తమ పాత్రలతో సంతోషంగా లేరని బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు.

పార్టీ నాయకులు మాత్రమే కాదు, INDI కూటమి సభ్యులుకూడా రాహుల్‌నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ముందు ఇంట నెగ్గి, రచ్చ గెలవాలని.. ఆ క్రమంలో పార్టీలో ప్రక్షాళన చేపట్టి తనవెంట వచ్చే వారిని మాత్రమే ముందుకు తీసుకెళ్లాలని రాహుల్ గాంధీ చూస్తున్నారు. తన నాయకత్వంపై సందేహాలు వ్యక్తం చేస్తున్న నేతలను వదిలించుకునేందుకు ఎత్తుగడలు వేస్తున్నారు. అందులో భాగమే తాజా హెచ్చరికలని రాజకీయ పండితులు భావిస్తున్నారు.

# యువత కోసం రాజీవ్ యువ వికాసం

ఉపాధి పథకాలు అందకపోవడంతో ఇబ్బందులు పడ్డారని వివరించారు. ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నందున ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా యువతకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఒక్కో లబ్ధిదారుడికి 3 లక్షల చొప్పున సాయం చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెల్లడించారు.

5 లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఈ సంవత్సరం స్వయం ఉపాధి పథకం అందించడానికి ఈ నెల 15న నోటిఫికేషన్ విడుదల చేస్తామని వెల్లడించారు. స్వయం ఉపాధి పథకం కొరకు ఆన్ లైన్ లో ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు దరఖాస్తుల పరిశీలన, లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న స్వయం ఉపాధి పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందచేస్తామని వివరించారు.

లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి తగిన మార్గదర్శకాలను అధికారులు రూపొందిస్తున్నారని చెప్పారు. సామాజిక స్పృహ కలిగిన ప్రజా ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించడం సామాజిక బాధ్యతగా తీసుకున్నదన్నారు. చాకలి ఐలమ్మ యూనివర్సిటీకి 540 కోట్లు : వీరవనిత చాకలి ఐలమ్మ యూనివర్సిటీ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం 540 కోట్ల రూపాయలు కేటాయించిందని ఉపముఖ్యమంత్రి వెల్లడించారు. దేశంలోనే ఉత్తమ యూనివర్సిటీగా తీర్చిదిద్దడానికి అద్భుతమైన నిర్మాణాలు చేయడానికి ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ డిజైన్ చేసిందని ఈ సందర్భంగా తెలిపారు. యూనివర్సిటీలో ఉన్న హెరిటేజ్ భవనాలను పునరుద్ధరణ చేస్తామన్నారు. యూనివర్సిటీ ప్రధాన ద్వారం మూసి రివర్‌ను ఆనుకుని ఉందని మూసి పునరుజ్జీవం అయిన తర్వాత యూనివర్సిటీ ప్రధాన ద్వారా అన్ని తిరిగి ప్రారంభిస్తామని తెలిపారు.

యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న వారసత్వ కట్టడాల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం 15.5 కోట్లు, నూతన భవన నిర్మాణాలకు తక్షణమే 100 కోట్లు విడుదల చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. హెరిటేజ్ భవనాలు, పునరుద్ధరణ ప్రణాళికలను అధికారులతో కలిసి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క స్వయంగా పరిశీలించారు. ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ రామకృష్ణారావు, సమాచార శాఖ కమిషనర్ హరీష్, ఐలమ్మ యూనివర్సిటీ వీసీ సూర్య ధనుజయ తదితరులు పాల్గొన్నారు.

# సారొస్తున్నారు.. కేసీఆర్ మార్క్ వ్యూహం.. అసెంబ్లీ దద్దరిల్లాల్సిందే..!

పంథాలో విజృంభించాలని పథక రచన చేశారా? అందులో భాగంగానే పోరుగడ్డ ఓరుగల్లును పొలిటికల్ పొలికేకకు వేదికగా నిర్ణయించారా? ఇదంతా ఒక వైపు. అంతకన్నా ముందు అసెంబ్లీ సమావేశాలకు కేసీర్ హాజరు కాబోతున్నారనే చర్చ మరో ఎత్తు.. అయితే.. బుధవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న తరుణంలో మంగళవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ లెజిస్లేటివ్ పార్టీ భేటీ కానుంది.

అసెంబ్లీలో ప్రస్తావించాల్సిన అంశాలు.. సర్కార్‌పై సంధించాల్సిన ప్రశ్నలు..అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేయనున్నారు కేసీఆర్.. అయితే.. డైరెక్షన్ మాత్రమే కాదు డైరెక్ట్‌గా సభకు వస్తారంటున్నారు బీఆర్ఎస్ నేతలు.

టీచర్స్, గ్రాడ్యూయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉండడంపై విమర్శలు వ్యక్తమయ్యాయి. అయితే.. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికల వేళ కేసీఆర్ టోన్‌తో పొలిటికల్ సీన్ మారింది. బీఆర్ఎస్‌కు ప్రస్తుతం సభలో ఉన్న బలం-బలగం ప్రకారం ఒక సీటు గెలవచ్చు. రెండో అభ్యర్థిని నిలబెడితే ఎలా వుంటుందనే చర్చను ఫామ్‌హౌస్ మీటింగ్‌తో తెరపైకి తెచ్చారు. తద్వారా ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు అంశం మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలనే వ్యూహామా? ఫిరాయింపు ఎమ్మెల్యేలకు ఝలక్ ఇచ్చే ఎత్తుగడా? అనే డిస్కషన్స్ నడిచాయి.

ఎమ్మెల్యే కోటాలో బీఆర్ఎస్ రెండు సీట్లకు పోటీ చేస్తుందా?..అని పొలిటికల్ డొమైన్‌లో చర్చకు తావు తీసిన కేసీఆర్.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రావణ్‌కుమార్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయడం ద్వారా తన మార్క్ చాటుకున్నారనేది నడుస్తోన్న టాక్. మరి ఇంతకీ గులాబీ దళం చెప్తున్నట్టుగా బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్ హాజరుకావడం ఖాయమేనా?

అయితే సభలో ఆయన వ్యూహాలు ఎలా ఉండబోతున్నాయి..? రైతు రుణమాఫీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు,కులగణన, బీసీ రిజర్వేషన్.. ఎస్సీ వర్గీకరణ బిల్లు, కాళేశ్వరం, ఎస్ఎల్‌బీసీ, రాష్ట్ర అప్పులు.. ఇలా కీలక అంశాలపై సభలో గళమెత్తడం సహా.. ఔర్ ఏక్ దక్కా అనే రేంజ్‌లో మళ్లీ ఉద్యమ పంథాలో విజృంభిస్తారా? అనే చర్చయితే జోరందుకుంది. ఇదంతా బీఆర్ఎస్ఎల్పీ భేటీలో ఓ క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# ఆ పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలి: పొన్నం

**హైదరాబాద్:** భవిష్యత్‌లో సమర్థవంతంగా పనిచేసి ప్రభుత్వానికి పేరు తీసుకురావడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని, గతంలో నెల రోజుల పాటు శిక్షణ ఉండేదని, ఇప్పుడు నెలుగు నెలల పాటు ఈ శిక్షణ ఉంటుందని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఫీల్డ్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమర్థవంతంగా పని చేయడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని, రవాణా శాఖ గౌరవాన్ని కాపాడుతుందని ఆయన అన్నారు. ఉద్యోగం పొందినప్పుడు ఎలా ఉంటారో దానిని ఎప్పటికీ కంటిన్యూ చేయాలని ఆయన తెలిపారు.రాజా బహుదూర్ వెంకట రామిరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీలో కొత్తగా ఎంపికై నియమకపత్రాలు పొందిన ఏఎంవిఐ (అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్) శిక్షణా తరగతుల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ శ్రీనివాస్ రావు , డిప్యూటీ డైరెక్టర్ నర్మదాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ మీరు చేసే పని రోడ్డు ప్రమాదాల్లో మరణాలు తగ్గించేలా పని చేయాలని, ఫిట్‌నెస్ ఉందా లేదా డ్రైవింగ్ లైసెన్స్ ఇస్తున్నామా లేదా అనే విధంగా పని చేయవద్దన్నారు.

**నెల రోజుల్లో 'వాహన్' ప్రారంభం: కమిషనర్, సురేంద్ర మోహన్**

రవాణా శాఖ కమిషనర్, సురేంద్ర మోహన్ మాట్లాడుతూ ఏఎంవిఐలకు ట్రైనింగ్ లో స్కిల్స్ డెవలప్‌మెంట్, క్రమశిక్షణ తదితర వాటిపై శిక్షణ ఇస్తామన్నారు. ట్రాన్స్‌ఫోర్ట్ డిపార్ట్‌మెంట్ 65 ఆన్‌లైన్ సేవలు అందిస్తుందన్నారు. ప్రభుత్వం శిక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఎన్ఐసి పోర్టల్ ద్వారా సారథి డేటాను అప్‌లోడ్ చేశామని, 10 రోజుల్లో సికింద్రాబాద్ ఆర్టీఓ కార్యాలయంలో ప్రారంభించుకుంటామని ఆయన తెలిపారు.

నెల రోజుల్లో 'వాహన్' కూడా ప్రారంభం అవుతుందని ఆయన తెలిపారు. ప్రమాదాల్లో మరణాలు తగ్గించడానికి రవాణా శాఖ అవగాహన కల్పిస్తుందన్నారు. 2024 లో 26 వేల ప్రమాదాలు తెలంగాణలో జరిగితే 7 వేల మంది మృత్యువాత పడ్డారని ఆయన తెలిపారు. ఉమెన్ అండ్ చిల్డ్రన్ రక్షణ కొరకు రవాణా శాఖ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ పెట్టడం జరిగిందని, ఈ వ్యవస్థ త్వరలోనే ప్రారంభం కానుందన్నారు.

# త్రైపాక్షిక చర్చలకు రష్యా సమాయత్తం

**న్యూఢిల్లీ :** రష్యాఉక్రెయిన్ యుద్ధాన్ని నివారించి శాంతిని నెలకొల్పడానికి ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో భారత్ లోని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్%౫%సౌదీ అరేబియాలో త్రైపాక్షిక సమావేశంలో చర్చించడానికి రష్యా సమాయత్తం అవుతోందని పేర్కొన్నారు. ఇండియా టుడే కార్యాలయం లోని అంతర్గత సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రస్తుత అమెరికా ప్రభుత్వ యంత్రాంగం గత ప్రభుత్వం కన్నా యుద్ధం నివారించడానికి సరైన సంకేతాలు అందిస్తోందని అభిప్రాయపడ్డారు. యుద్ధాన్ని నివారించడమే తన అభిమతంగా ట్రంప్ వెల్లడించడాన్ని ప్రస్తావించగా, రష్యా దృక్పథంలో ప్రస్తుత పరిస్థితిపై ఉన్న ఆలోచనలను వివరించారు. " ఈ విషయాన్ని సులువుగా చెప్తాను. అమెరికా అధికార యంత్రాంగం మమ్మల్ని కలిసి చర్చించింది. సౌదీ అరేబియాలో బాగానే సమావేశం ఏర్పాటవుతోంది. అమెరికా ప్రతినిధులు ఇప్పుడు దీనిపై ఆలోచించడమే కాదు, వినడానికి కూడా సిద్ధమవుతున్నారు. మేం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, ఉక్రెయిన్‌ను, యూరోపియన్లను చూస్తాం. రష్యా వైదొలగాల్సిన అవసరం ఉందని, భద్రతా హామీలు కావాలని వారు మాట్లాడుతున్నారు. దీనికి నాటో సభ్యత్వమే సరైన ప్రత్యామ్నాయం కావచ్చు " అని అలిపోవ్ వెల్లడించారు. " యరూరప్ తిరిగి సైనికీకరణ కావాలని మాట్లాడుతున్నారు. దీనికి వారు ఇటీవల సమావేశమయ్యారు కూడా. " ఈ షరతులన్నీ మేం ఎందుకు అంగీకరించాలి ? స్పష్టంగా



చెప్పాలంటే.. ఎలాంటి శాంతి చర్చలు లేకుండా మేం ముందుకు వెళ్లగలం. ఈ యుద్ధాన్ని మేం గెలవబోతున్నాం. అయినా శాంతి ఒప్పందానికి సిద్ధమవుతున్నాం. ఈ మార్గంలో వేగంగా వెళ్లాలని అనుకుంటున్నాం. కానీ ఉక్రెయిన్, ఐరోపాలే ప్రధాన అడ్డంకులుగా కనిపిస్తోంది. ఈ ప్రక్రియ వేగంగా సాగుతుందని వ్యక్తిగతంగా నేను అనుకోవడం లేదు" అని వాదించారు. ట్రంప్, పుతిన్ మధ్య సమావేశానికి సిద్ధమయ్యారా అని ప్రశ్నించగా.. "దాని కోసం మేం రెడీ" .. అని అన్నారు. ఓవల్ కార్యాలయంలో ట్రంప్‌కు, జెలెన్‌స్కీకి జరిగిన భేటీని ప్రస్తావిస్తూ 'వాషింగ్టన్ వెళ్లే ముందు వేగంగా ఈ ప్రక్రియ సాగేందుకు జెలెన్‌స్కీ సిద్ధం కాలేదు. ఇప్పుడు తాను సిద్ధంగా ఉన్నట్టు జెలెన్‌స్కీ చెబుతున్నారు. " అని రష్యా రాయబారి పేర్కొన్నారు. జెలెన్‌స్కీని పుతిన్ కలుసుకుంటారా ? అని ప్రశ్నించగా " అలా జరగవచ్చని నమ్ముతున్నా" అని బదులిచ్చారు." జెలెన్‌స్కీ చట్టబద్ధమైన అధ్యక్షుడని అమెరికన్లు గౌరవిస్తున్నారు. కానీ మేం ఆ విధంగా నమ్మడం లేదు. అయినా సరే మేం త్రైపాక్షిక సమావేశానికి సిద్ధమవుతున్నాం. " అని వివరించారు. ఇందులో భారత్ పాత్ర గురించి ఏం అనుకుంటున్నారు ? అన్న ప్రశ్నకు ఈ విషయంలో భారత్ నుంచి తామేమీ అనుకోవడం లేదన్నారు. భారత్, రష్యా మధ్య ద్వైపాక్షిక పాత సంబంధాల గురించి మాట్లాడుతూ ఈ సంబంధాల భవిష్యత్ గురించి ఆశాభావంతో ఉన్నామన్నారు.

భారత్‌చైనా సంబంధాల విషయంలో మారుతున్న ప్రణామాల్లో రష్యా వైఖరి గురించి అడగ్గా, భారత్‌చైనా మధ్య విశ్వాసం బలోపేతం చేయడానికి సానుకూలంగా ఉన్నామన్నారు.

రెండు వైపులా వారు అవసరమనుకుంటే తాము సాయం చేయడానికి ఇష్టంగా ఉన్నామన్నారు."సంఘర్షణ ఆంక్షల గురించి తాము ఆలోచించడం లేదు. సమన్వయ నిబంధనల గురించి ఆలోచిస్తున్నాం. యూరప్, ఆసియా, మొత్తం ప్రపంచం అంతా న్యాయమైన పద్ధతులతో మంచి నమ్మకంతో పరస్పర సహకారంతో ఉండాలని కోరుకుంటున్నాం. " అని వివరించారు.

# కుంభమేళా ముగిసినప్పటికీ 'సంగం'కు భక్తుల రాక

**ప్రయాగ్‌రాజ్ :** మహా కుంభమేళా అధికారికంగా ముగిసినప్పటికీ భక్తులు ఇంకా వస్తూనే ఉన్నారని, కనుక కొన్ని ఏర్పాట్లను ఏడాది పొడవునా కొనసాగించనున్నట్లు అధికారులు తెలిపారు.

ప్రయాగ్‌రాజ్‌కు చెందిన కల్నల్‌గంజ్ నివాసి నీరజ్ కేసరివనీ 'మహాకుంభమేళాకు పెద్ద ఎత్తున జనం రావడం వల్ల మేము ఇదివరలో దర్శించుకోలేకపోయాము. అయితే ఇప్పుడు వచ్చాము. ఆహ్లాదకరమైన సాయంత్రం, లెడ్ లైట్ల కాంతిలో సంగం ప్రాంతం నయనానందకరంగా ఉంది. ఇప్పటికీ మేళా కొనసాగుతుందన్నట్లుగా ఉంది' అని వివరించాడు.

మహాకుంభమేళాకు పెద్ద ఎత్తున భక్త జనకోటి రావడం వల్ల చాలా మంది కుంభమేళాను సందర్శించలేక పోయారు. ఈ విషయాన్ని ఢిల్లీకి చెందిన డాక్టర్ దీక్ష పేర్కొంటూ 'జనం విపరీతంగా వస్తున్నారని తెలిసి మేము ఇదివరకు రావడంలో కాస్త వెనుకాడాము, ఇప్పుడు సంగంలో పుణ్యస్నానం ఆచరించి పుణ్యం సంపాదించుకున్నాను. అయితే మాకు నిరాశ కలిగించిన విషయం



ఏమిటంటే నాగ సాధువులను చూడలేకపోయామన్నది' అని వివరించారు. పిటిఐ వార్తా సంస్థ విలేకరి మహాకుంభమేళా ప్రాంతం వెళ్లి చూశారు. అక్కడ అనేక మంది కార్మికులు త్రివేణి సంగం, అరైల్ ఘాట్, ఝూన్సీ వద్ద ఉన్న తాత్కాలిక కట్టడాలను కూల్చివేయడం గమనించారు.

ఇదిలావుండగా మేళా అధికారి విజయ్ కిరణ్ ఆనంద్ అనేక మౌలిక వసతులు ఏడాది పొడవునా ఉండగలవని వివరించారు. వాటిలో లెడ్ లైట్లు, దుస్తులు మార్చుకునే గదులు, ఘాట్ల నిర్వహన వంటివి ఉన్నాయి. కాగా 3600 'పాంటూన్ వంతెనలు' మాఘ మేళా వరకు అలాగే కొనసాగిస్తామని వివరించారు. 4000 హెక్టార్ల మేర మహాకుంభమేళా ప్రాంతమంతా విద్యుత్తు సరఫరా నిరంతరాయంగా కొనసాగుతుందని కూడా ఆయన తెలిపారు. కుంభమేళాకు రైల్వే శాఖ 16000 ప్రత్యేక రైళ్లు నడిపింది. ఉత్తర్‌ప్రదేశ్ రోడ్‌వేస్ 8850 బస్సులను నడిపింది. కుంభమేళాలో అనేక వసతులు కల్పించడానికి వివిధ రంగాల శ్రామికులు విశేషంగా కృషి చేశారు.

## రాష్ట్రాలపై ఎన్ఇపిని

# రుద్దుతున్నారు

విమర్శించారు. అంతర్ విభాగ, బహుళ విభాగ వ్యవస్థతో నాలుగు సంవత్సరాల గ్రాడ్యుయేషన్ కోర్సును పశ్చిమ బెంగాల్ నిలిపివేయవలసి వచ్చిందని ఆయన తెలిపారు. ఎన్ఇపి 2020పై ప్రభుత్వాన్ని బెనర్జీ తూర్పారపడుతూ, సునిశిత ఆలోచన, వైజ్ఞానిక దృక్పథం, రాజ్యాంగ విలువలను ప్రోత్సహించడం గురించి ప్రభుత్వం మాట్లాడుతుంటుందని, కానీ డార్విన్ పరిణామ సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం వంటి సైన్స్‌కు ప్రాథమికమైన అంశాలకు స్వస్తి పలికిందని ఆక్షేపించారు. 'దేశవ్యాప్తంగా వేలాది మంది శాస్త్రవేత్తలు నిరసించినప్పటికీ వాటిని తొలగించారు' అని ఆయన విమర్శించారు. ఎన్‌సిఇఆర్‌టి కూడా ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. యుపి ప్రభుత్వం సిలబస్‌ను సవరంచిందని, ఆ సవరణలో రవీంద్రనాథ్ ఠాగూర్‌ను సిలబస్‌లో నుంచి మినహాయించిందని కూడా బెనర్జీ తెలిపారు. 'ఎన్నికైన ప్రభుత్వానికి ఆ పని చేసే హక్కు ఉంది. అది వారి విచక్షణాధికారం. రవీంద్రనాథ్ ఠాగూర్ స్థానంలో రామ్‌దేవ్‌ను తీసుకురావచ్చునని వారు బహుశా భావించి ఉంటారు' అని బెనర్జీ అన్నారు.

కనిమోళి, సోము చర్చలో పాల్గొంటూ, భారత్‌లో విఖ్యాత విద్యా శాఖ మంత్రులు ఎందరో ఉన్నారని, కానీ ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తరువాత విద్యా మంత్రిత్వశాఖ సవాళ్లను, ముఖ్యంగా 'నిర్హేతుక విధాన నిర్ణయాలను' ఎదుర్కొన్నదని వ్యాఖ్యానించారు. 'ఆయన సారథ్యంలో రాష్ట్ర స్వయంప్రతిపత్తిని ఉల్లంఘిస్తున్నారు, నిర్ధారిత ఫెడరల్ సూత్రాల నుంచి మళ్లుతున్నారు, అభివృద్ధి, సమ్మిళిత పాలన వ్యవస్థను చిన్నచూపు చూస్తున్నారు' అని వారు ఆరోపించారు. 201416 దరిమిలా 'కేంద్రీకరణ, పాఠ్యాంశాల మార్పులు' జరుగుతున్నాయని, 201619 దరిమిలా 'రాష్ట్ర ప్రతిపత్తిని కించపరుస్తూ' నీట్‌ను అమలు పరుస్తున్నారని సోము ఆరోపించారు. సంజయ్ సింగ్ (ఆప్) చర్చలో పాల్గొంటూ, దేశంలో పాఠశాలల్లో మధ్యలో చదువులు మానివేస్తున్నవారి సంఖ్య అధికంగా ఉంటుండడం ఆందోళనకరమని అన్నారు. వైసిపి ఎంపి జి బాబూరావు, ఆర్‌జెడి ఎంపి మనోజ్ కుమార్ ఝూ కూడా చర్చలో పాల్గొన్నారు.

## అనర్హత వేటు పడుతుందని..

## నేడు కెసిఆర్ అసెంబ్లీకి వస్తున్నారు?

మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ దొంగ దీక్షలు చేశారన్నారు. కొండగట్టు బస్సు యాక్సిడెంట్ జరిగి ప్రజలు చనిపోతే కెసిఆర్ వెళ్లలేదని ఆయన ఆరోపించారు. కానీ, తన ఇంట్లో కుక్క చనిపోతే మాత్రం డాక్టర్‌ను వెంటనే సస్పెండ్ చేశారని ఆయన ఆరోపించారు. కెసిఆర్ తెచ్చిన అప్పులకు వడ్డీలు కడుతున్నామని ఆయన తెలిపారు. 10 ఏళ్లు తెలంగాణలో అధికారంలో ఉంటామని, రైతులకు బోనస్ ఇచ్చామని ఆయన పేర్కొన్నారు. దేశంలో ఎవరూ ఇప్పటివరకు రూ.2 లక్షల రుణమాఫీ చేయలేదని ఆయన తెలిపారు. మోడీ రూ.15 లక్షలు ప్రజల అకౌంట్‌లో వేస్తామని, 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పినా ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. బిజెపి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కావడం లేదన్నారు. సిఎంగా రేవంత్ రెడ్డి పదేళ్లు ఉంటారని, మార్పు అనేది ప్రచారం మాత్రమేనని ఆయన తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, రాష్ట్రంలో అందరూ ఇప్పుడు సన్న వడ్లు వేశారని ఆయన తెలిపారు. ఒక్క నిజామాబాద్ రైతులకు సన్న వడ్లకు రూ.95 కోట్ల బోనస్ వచ్చిందని ఆయన అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, గ్రాడ్యుయేట్స్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిని నిలబెట్టలేదని, బిజెపిని గెలిపించేందుకు అభ్యర్థిని నిలబెట్టలేదని ఆయన ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి నేతలు కలిసి ప్రచారం చేశారని ఆయన అన్నారు. భవిష్యత్‌లో బిఆర్ఎస్ పార్టీ ఉండదని, బ్రహ్మ దేవుడు వచ్చినా ఆ పార్టీని కాపాడలేరని ఆయన తెలిపారు. బిసి కులగణనపై మాట్లాడే హక్కు కెసిఆర్, హరీష్ రావు, కెటిఆర్‌కు లేదన్నారు. కులగణనలో పాల్గొనని వారికి మాట్లాడే హక్కు ఎక్కడిదని ఆయన ప్రశ్నించారు.

## ఖర్గే 'అవమానకర'

## వ్యాఖ్యపై రాజ్యసభలో రభస

ఒక భాగం, ఆ వర్గ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీస్తున్న' ప్రధాన్ వ్యాఖ్యలను ప్రస్తావించి ఆ వ్యాఖ్య చేశానని తెలిపారు. 'అవి అనాగరికమైనవని, అమర్యాదకరమని మీరు అంటుంటే మంత్రిని రాజీనామా చేయవలసిందిగా కోరండి. మోడీ ప్రభుత్వం దేశాన్ని చీల్చడం గురించి మాట్లాడుతోంది. వారి దేశాన్ని విడగొట్టడం గురించి మాట్లాడుతున్నారు' అని ఖర్గే అన్నారు. తమిళనాడు గట్టిగా వ్యతిరేకిస్తున్న ఎన్ఇపి కింద త్రిభాషా సూత్రం ఈ వివాదానికి మూల కారణం. తమిళనాడు అని అధికార డిఎంకె కాంగ్రెస్ ప్రభుత్వం దానిని రాష్ట్రంపై హిందీని రుద్దే యత్నంగా దీర్ఘకాలంగా భావిస్తోంది.

## పూజారి, ఇఒల అవినీతిపై

## విచారణ జరపాలి: కొండా సురేఖ

**హైదరాబాద్:** జోగులాంబ ఆలయంలోని ఆభరణాల మాయంపై పూజారి, ఈఓల అవినీతిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపితే నిజాలు బయట పడతాయని వనపర్తికి చెందిన దూప,దీప, నైవేద్య అర్చక సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కలిసి పూజారి ఆనంద్ శర్మను విధుల నుంచి తప్పించాలని కోరారు. దీనిపై తక్షణమే విచారణ చేసి చర్యలు తీసుకోవాలని దేవాదాయ కమిషనర్‌ను మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. జోగులాంబ ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ, ఈఓ పురేందర్ అవినీతిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ హిందూ ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ దేవాదాయ శాఖ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం మంగళవారం చేపట్టారు. కొత్తకోట ఆశ్రమ అర్చకుడు శివానంద స్వామి ఈ నిరసనలో పాల్గొన్నారు. శక్తిపీఠాలలో ఒక పీఠం అయిన అలంపూర్ జోగులాంబ ఆలయ పవిత్రతను కాపాడాలని అర్చక సంఘం సభ్యులు డిమాండ్ చేశారు.

ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మపై క్రిమినల్ కేసులు ఉన్నందున వెంటనే సస్పెండ్ చేయాలని వారు సూచించారు. మూడు నెలలుగా ఆనంద్ శర్మ పై ఆరోపణలు వస్తున్నా దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు చూసీ చూడనట్టు వ్యవహారిస్తున్నారని, వెంటనే చర్యలు చేపట్టాలని దూప,దీప, నైవేద్య అర్చక సంఘం అధ్యక్షుడు పివి లక్ష్మీకాంతాచార్యులు, ఉపాధ్యక్షుడు నడరాజ్, బాల లింగయ్య, రవీందర్ రావు, విరాతాచార్యులు మంత్రి కొండా సురేఖకు విజ్ఞప్తి చేశారు.

# మణిపూర్‌లో మళ్లీ అలజడి

మణిపూర్ లోని కాంగ్‌పోక్పి జిల్లాలో తాజాగా సంఘర్షణలు తలెత్తాయి. రాష్ట్రంలో ఇక ఎలాంటి అడ్డులేకుండా ఈనెల 8 నుంచి ప్రజలు సంచరించవచ్చని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా ఆదేశాలు జారీ చేయడమే ఘర్షణలకు కారణమైంది. మెయిటీ వర్గం నేతృత్వంలో శాంతి ప్రదర్శన నిర్వహిస్తుండగా, దీనికి కొందరు అసమ్మతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆందోళనకారులకు, భద్రతా బలగాలకు మధ్య ఘర్షణ తలెత్తడంతో కొందరు రాళ్లు విసరడం, గాయాలు పాలవడం జరిగింది. కొన్ని ప్రైవేట్ వాహనాలను కూడా ఆందోళన కారులు దగ్ధం చేశారు. ఇంఫాల్ నుంచి సెనాపతి జిల్లాకు వెళ్తున్న రాష్ట్ర రవాణా బస్సును ఆపడానికి ప్రయత్నించారు. ఇంఫాల్ డిమాపూర్ రెండో జాతీయ రహదారిపై ఎలాంటి వాహనాలు వెళ్లకుండా అడ్డుకున్నారు. టైర్లను దగ్ధం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వాహనాలు వెళ్లకుండా అడ్డుకున్నారు. మెయిటీ వర్గానికి చెందిన ఫెడరేషన్ ఆఫ్ సివిల్ సొసైటీ (ఎఫ్ఒసిఎస్) శాంతి ర్యాలీకి వ్యతిరేకంగా కూడా ఆందోళన సాగించారు. శాంతిర్యాలీలో సాగుతున్న పది వాహనాలను సెక్మాల్ వద్ద భద్రతా బలగాలు ఆపివేశాయి. అనుమతి లేనందున శాంతి ర్యాలీని ఆపేశామని భద్రతా బలగాలు పేర్కొన్నాయి. శనివారం నుంచి రాష్ట్రంలో స్వేచ్ఛగా ప్రజలు రాకపోకలు సాగించవచ్చని కేంద్ర మంత్రి అమిత్‌షా ఆదేశాల ప్రకారం ర్యాలీని నిర్వహిస్తున్నామని ఎఫ్ఒసిఎస్ సభ్యులు చెప్పినా భద్రతా బలగాలు వారిని అనుమతించలేదు. అయితే ఈలోగా కుకిజో గ్రామం వాలంటీర్ల గ్రూపు నుంచి గుర్తుతెలియని ప్రదేశం నుంచి వీడియో విడుదలైంది. ప్రత్యేక పాలన అమలు కోసం తాము డిమాండ్ చేస్తున్నామని, అందువల్ల అంతవరకు స్వేచ్ఛగా జనసంచారం కుదరదని, ఎవరైనా తమ ప్రాంతం లోకి ప్రవేశిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని వీడియో ద్వారా హెచ్చరించారు.

## ఫలించిన జుక్కల్ శాసనసభ్యుల కృషి



సత్యమేవజయతేతెలంగాణమద్నూర్ – రుద్రూర్ హైవే కి 156 కోట్లు నిధుల విడుదల తోడుగా రాష్ట్ర రహదారుల మంత్రి కోమటి రెడ్డి మరియు సహకరించిన కేంద్ర మంత్రి . ఎట్టేకేలకు కామారెడ్డి జిల్లా లోని జుక్కల్ నియోజక వర్గం లో ప్రతిపాదించబడిన మద్నూర్ – రుద్రూర్ హైవే కి మహర్దశ మొదలైంది. గత సంవత్సర కాలంగా వివిధ రూపాలలో ఈ రహదారి యొక్క ప్రాధాన్యతని అటు కేంద్ర మంత్రి నితిన్ గడ్కారికి మరియు ఇటు రాష్ట్ర రహదారుల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టి కి తీసుకెళ్ళి, నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయం చేసుకుంటూ అందరిని పరుగులు పెట్టించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కృషి ఫలించింది.

బోధన్ – బాసర – భైంసా రహదారి లో భాగంగా మద్నూర్ – రుద్రూర్ సెక్షన్ రహదారి కలదు. ఈ రహదారి నిర్మాణం కోసం 156 కోట్లు నిధులు విడుదల చేసింది.

ఈ సంధర్భంగా జుక్కల్ ఎమ్మెల్యే పనితీరు పై ప్రజలు ప్రసంశ ల వర్షం కురిపిస్తున్నారు.. నిన్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కి 200 కోట్లు .. ఈ రోజు మద్నూర్ – రుద్రూర్ రహదారి కోసం 155 కోట్లు విడుదల కావడం గమనార్హం గతంలో ఉన్న శాసన సభ్యులు ఇలా పెద్ద మొత్తం లో నిధులు రాబట్టలేదని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం.

## పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే





సత్యమేవజయతేబినారాయణఖేడ్శంకరంపేట్ (అ) పట్టణంలోని చేగూరి రాములు గారి వాళ్ళ తల్లి మరణించడంతో వారి నివాసానికి వెళ్లారు అలాగే తుమ్మల శ్రీశైలం కుమారుడు తుమ్మల హరికృష్ణ గతవారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో వారి కుటుంబాన్ని మరియు వడిచర్ల పద్మమ్మ కొడుకు వడిచర్ల వేణు రోడ్డు ప్రమాదంలో మరణించినందున వారి నివాసాలకు వెళ్ళి పరామర్శించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు శ్రీ మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రమేష్, సీనియర్ నాయకులు సిద్ధ మాణిక్ రెడ్డి, మాజీ కోఆప్షన్ యాదుల్ల తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకుని వర్ధంతి సభలో డిసిసి ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా నాయకులు



సత్యమేవజయతేనాగల్ గిద్ద నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్ద మండలంలోని ఇరక్ పల్లి గ్రామానికి చెందిన సీనియర్ నేత మాజీ సర్పంచ్ పండరినాథ్ పటేల్ 25 వ వర్ధంతి లో పాల్గొనీ నివాళులు అర్పించిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి మరియు వారి సోదరులు జిల్లా నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వారి కుమారులు తాజా మాజీ సర్పంచ్ విట్టల్ రావు పటేల్ , ఖేడ్ నాయబ్ తహసీల్దార్ రాజు పటేల్,సతీష్ పటేల్, వారితో నాయకులు పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ అంజిరెడ్డి వైద్యనాథ్ పటేల్ బి రాజు, పరుశరామ్ రాథోడ్, ర్యాకల్ విఠల్ రెడ్డి మరియు ఇతర గ్రామ పెద్దలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### అగ్నిప్రమాద స్థలాన్ని పరిశీలించిన మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి



సత్యమేవజయతేబినారాయణఖేడ్శంకరంపేట్ (అ) పట్టణంలోని మెదక్ రోడ్డులో చిన్న డబ్బాలో చిరు వ్యాపారం చేసుకుని బ్రతుకుతున్న బుక్క ఫాతిమా బీ దుకాణం అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోవడంతో ప్రమాద స్థలానికి వెళ్లి ఆమెను ఓదార్చిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు శ్రీమహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్,వైస్ ఎంపీపీ రమేష్, సీనియర్ నాయకులు సిద్ధ మాణిక్ రెడ్డి, మాజీ కోఆప్షన్ యాదుళ్ళ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రణయ్ హత్య కేసు లో ఉరిశిక్ష పడిన సుభాష్‌శర్మ వివరాలివీ

### సత్యమేవజయతేతెలంగాణ



ప్రణయ్ హత్య కేసులో దోషిగా తేలిన సుభాష్ శర్మకు కోర్టు ఉరిశిక్ష విధించింది. ఇంతకీ ఇతడు ఎవరు ? ఎక్కడి వాడు ? ప్రణయ్ హత్యలో పాత్ర ఏమిటి ?పోలీసులకు ఎలా చిక్కాడు ? ఈ కథనంలో తెలుసుకుందాం..

సుభాష్ శర్మ ఎవరు ? సుపారీ ఎలా తీసుకున్నాడు ?

సుభాష్‌శర్మ.. బిహార్ రాష్ట్రంలోని సమస్తీ పూర్ జిల్లా జగత్‌సింగ్‌పూర్ గ్రామానికి చెందినవాడు.

అతడు 13 ఏళ్లకే ఓటరు గుర్తింపు కార్డును అక్రమంగా సంపాదించాడు.

సుభాష్ తొలుత ఆయుధాలను అక్రమంగా సప్లై చేసేవాడు. ఈక్రమంలో అరెస్టు చేసి, మహారాష్ట్రలోని పూణే జైలుకు పంపారు. 2011లో ఏపీలోని రాజమండ్రిలో ఓ బంగారు దుకాణంలో దొంగతనం చేస్తూ సుభాష్ దొరికిపోయాడు.

సుభాష్ రాజమండ్రి జైలులో ఉండగా.. గుజరాత్ హోం మంత్రి హరేన్ పాండ్యా హత్యకేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న అబ్దుల్‌బారీ, అస్గర్ అలీలతో పరిచయం ఏర్పడింది. వాళ్లు రూ.కోటి వరకు ఇస్తామంటూ.. ప్రణయ్‌ను హత్య చేసేందుకు సుభాష్ శర్మను ఒప్పించారు.అమృత (ప్రణయ్ భార్య) తండ్రి మారుతీ రావు నుంచి అబ్దుల్‌బారీ, అస్గర్ అలీలకు డబ్బులు అందాయి. ఆ డబ్బులనే ప్రణయ్‌కు ఇచ్చారు.ప్రణయ్‌ను హత్య చేసేందుకు నెల రోజుల వ్యవధిలో సుభాష్ శర్మ నాలుగైదుసార్లు రెక్కీ చేశాడు. అయితే టైమింగ్ సెట్ కాలేదు.

ఐదోసారి రెక్కీ నిర్వహించిన సమయంలో టైమింగ్ కుదరడంతో ప్రణయ్‌ను సుభాష్‌శర్మ హత్య చేశాడు.ప్రణయ్‌ను(%ూతీఖుఋఎ వీబతీనవతీ ఝుంవ%) మిర్యాలగూడలో హత్య చేసిన వెంటనే సుభాష్‌శర్మ బిహార్‌లోని తన సొంతూరికి వెళ్లిపోయాడు.ఈ కేసును నాటి ఉమ్మడి నల్గొండ జిల్లా పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. ఇలాంటి వ్యవహారాల్లో అనుభవం ఉన్న పోలీసు అధికారి బాషాను బిహార్‌కు పంపారు.బాషా బిహార్‌కు వెళ్లి, సమస్తీపూర్ పోలీసులను సంప్రదించారు. అయితే అక్కడి పోలీసుల నుంచి సహకారం లభించలేదు.దీంతో తాను ఎన్ఐఏలో పనిచేసినప్పుడు పరిచయమైన ఓ ఎస్పీ స్థాయి అధికారిని బాషా సంప్రదించారు. ఆయన ద్వారా సమస్తీపూర్ పోలీసుల సహకారాన్ని బాషా పొందారు.చివరకు సుభాష్‌శర్మ సొంతూరు జగత్‌సింగ్‌పూర్‌కు బాషా అండ్ టీమ్ చేరుకున్నారు.

ఆ ఊరిలో సుభాష్‌శర్మను బాషా అండ్ టీమ్ అదుపులోకి తీసుకున్నారు. ఈక్రమంలో పోలీసులపై సుభాష్‌శర్మ సోదరుడు, వందమంది వరకు దాడికి యత్నించారు. వారి వాహనాలను చాలాదూరం వెంబడించారు.ఎలాగోలా కష్టపడి సుభాష్‌శర్మను పాట్నాకు బాషా తరలించారు. పాట్నా నుంచి హైదరాబాద్‌కు.. అక్కడి నుంచి నల్గొండకు తీసుకొచ్చారు.

## చిల్లర వేషాలు మానుకోకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటా.. కాంగ్రెస్ సోషల్ మీడియాకు ఆర్ఎస్పీ వార్నింగ్



సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాపై బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నా రాజకీయ భవిష్యత్‌పై గత రెండు రోజులుగా కాంగ్రెస్ సోషల్ మీడియా చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని స్పష్టం చేశారు. ఈ చిల్లర వేషాలు మానుకోకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ఆర్ఎస్పీ హెచ్చరించారు. నేను రాజకీయాల్లోకి ఎందుకు వచ్చానో, ఏ వర్గాల భవిష్యత్ కోసం పనిచేయాల్నో నాకు క్లారిటీ ఉందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మీ లాగా పదవులకోసం ఢిల్లీకి మూటలు మోసే సంస్కృతి నాకు లేదు. అన్ని పైసలు కూడా నా దగ్గర లేవు. తెలంగాణలో తరతరాలుగా అణచివేతకు గురైన వర్గాల విముక్తికి కేసీఆర్ స్థాపించిన బీఆర్ఎస్ పార్టీ సరైన వేదిక అని బలంగా నమ్మి ముందుకు వెళ్తున్నానని పేర్కొన్నారు. రేపు బీఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వచ్చిన తరువాత కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ప్రోత్సాహంతో తెలంగాణ 2.0ను ఎలా సృష్టించాలన్న పనిలో బిజీగా ఉన్నానని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

## ఎన్ఆర్ఐలకు కూడా భారతీయ జీవిత బీమా పాలసీలు.. కొనుగోలు సమయంలో ఆ జాగ్రత్తలు తప్పనిసరి..



భారతదేశంలో జీవిత బీమా అంటే ఎల్ఐసీ పథకం అనే స్థితికి వచ్చింది. ఎల్ఐసీ ఇచ్చే బీమా ప్రయోజనాలు వేరే ఏ కంపెనీలు ఇవ్వవు. ఈ నేపథ్యంలో ఎల్ఐసీ పథకాలకు డిమాండ్ ఏర్పడింది. జీవిత బీమా పాలసీలు కొనుగోలు చేయడానికి సాధారణంగా భారతీయులకు మాత్రమే అందుబాటులో ఉంటాయి. అయితే ప్రవాస భారతీయులకు భారతదేశంలో కొన్ని ప్రత్యేక జీవిత బీమా పాలసీలు ఉన్నాయి. అయితే ఈ బీమా ప్లాన్ కొనుగోలు చాలా కష్టమని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. ఇది కేవలం అపోహ మాత్రమేనని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు.

%చీ=×ాశీశ్రీఅఎఅవం%: ఎన్ఆర్ఐలకు కూడా భారతీయ జీవిత బీమా పాలసీలు.. కొనుగోలు సమయంలో ఆ జాగ్రత్తలు తప్పనిసరి..

జీవిత బీమా పాలసీలు అంటే మనం అనుకోని సందర్భంగా మన కుటుంబానికి దూరమైనప్పుడు ఆర్థికపరంగా రక్షణగా ఉంటాయి. ముఖ్యంగా భారతదేశంలో జీవితా బీమా పాలసీలను చెల్లించడం అనేది పెట్టుబడి సాధనంగా పరిగణిస్తారు. అయితే భారతదేశంలో వివిధ కంపెనీలు జీవిత బీమా పాలసీలు అందిస్తున్నాయి. ఎన్ని కంపెనీలున్నా భారతదేశంలో జీవిత బీమా అంటే ఎల్ఐసీ పథకం అనే స్థితికి వచ్చింది. ఎల్ఐసీ ఇచ్చే బీమా ప్రయోజనాలు వేరే ఏ కంపెనీలు ఇవ్వవు. ఈ నేపథ్యంలో ఎల్ఐసీ పథకాలకు డిమాండ్ ఏర్పడింది. జీవిత బీమా పాలసీలు కొనుగోలు చేయడానికి సాధారణంగా భారతీయులకు మాత్రమే అందుబాటులో ఉంటాయి. అయితే ప్రవాస భారతీయులకు భారతదేశంలో కొన్ని ప్రత్యేక జీవిత బీమా పాలసీలు ఉన్నాయి. అయితే ఈ బీమా ప్లాన్ కొనుగోలు చాలా కష్టమని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. ఇది కేవలం అపోహ మాత్రమేనని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. పాలసీ తీసుకునే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఎన్ఆర్ఐలు హ్యాపీగా జీవిత బీమా పాలసీలు పొందవచ్చని సూచిస్తున్నారు. ఎన్ఆర్ఐలు జీవితబీమాల పాలసీలు తీసుకునే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో? ఓ సారి తెలుసుకుందాం.

భారతీయ బీమా సంస్థలు ఏదైనా గ్లోబల్ లోకేషన్‌లో నివసిస్తున్న ఎన్ఆర్ఐలకు ప్రత్యేక బీమా పథకాలను అందిస్తున్నాయి. విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం, భారతీయ మూలాల ప్రజలు వారి కుటుంబ అవసరాలను తీర్చడానికి బీమా పథకాలు పొందేందుకు అవకాశం ఇస్తుంది. ఫెమా చట్టం ప్రకారం భారతీయ జీవిత బీమా కంపెనీల్లో బీమా పొందిన వ్యక్తులు భారతదేశంలో నివసించాల్సిన అవసరం ఉండదు. ఎన్ఆర్ఐల కోసం భారతీయ జీవిత బీమా కంపెనీలు ఆన్‌లైన్ ద్వారా బీమా పథకాలను పొందేందుకు అవకాశం కల్పిస్తున్నాయి. ఈ ఆన్‌లైన్ పథకాల వల్ల పాలసీ ఫీచర్లతో పాటు ప్రీమియం రేట్లు ఇతర కంపెనీలతో బేరీజు వేయడానికి ఉపయోగపడతాయి. అయితే ఎన్ఆర్ఐ జీవిత బీమా పొందాలంటే వారి ఆరోగ్య పరిస్థితికి సంబంధించి డాక్యుమెంట్లు బీమా సంస్థకు అందించాల్సి ఉంటుంది. భారతదేశంలోని బీమా సంస్థల ద్వారా బీమా పొందిన ఎన్ఆర్ఐకు ప్రీమియం రేట్లు వారు నివసించే దేశాన్ని బట్టి మారుతూ ఉంటాయి. అంటే పాలసీదారులు అధిక రిస్క్ ఉన్న నివసిస్తుంటే ప్రీమియం రేట్లు భారీగా ఉంటాయి. ఒక్కోసారి నివసించే దేశాన్ని బట్టి బీమా సంస్థలు పాలసీను కూడా తిరస్కరించే అవకాశం ఉంటుంది. తక్కువ రిస్క్ ఉండే దేశాల్లో నివసించే ఎన్ఆర్ఐలు ఎలాంటి అడ్డంకులు లేకుండా పాలసీను పొందవచ్చు. ప్రమాదకర దేశాలు నిత్యం రాజకీయ అస్థిరతతో ఉంటాయి. అందువల్ల నివాసితులను ప్రభావితం చేసేలా పౌర సంఘర్షణలతో పాటు హింసాత్మక ఘటనలు జరిగే అవకాశం ఉంటుంది.పొజిట్లపై అధిక వడ్డీ.. కానీ ఆ జాగ్రత్తలు అవసరం..

ఎన్ఆర్ఐలు భారతీయ బీమా సంస్థల్లో పాలసీను తీసుకుంటే కొన్ని మినహాయింపులను పరిశీలించాల్సి ఉంటుంది. అందులో ముఖ్యంగా పన్ను మినహాయింపులను సరి చూసుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే బీమా మెచ్యూర్ అయ్యాక పన్ను మినహాయింపుల కారణంగా గణనీయమైన రాబడిని పొందవచ్చు.

## ప్రకృతి వైపరీత్యాల్లో నష్ట తీవ్రతను అధిగమించాలంటే .. ఈ బీమాను తీసుకోవాల్సిందే.. వివరాలు ఇవి..

ప్రకృతి వైపరీత్యాలు ప్రజలను భయకంపితులను చేస్తాయి. తుఫాన్లు, భూకంపాలు, సునామీలు విరుచుకుపడితే ఏమి మిగిలదు. ముందుగా గుర్తిస్తే మనిషి ప్రాణాలు మాత్రం దక్కించుకోగలుగుతాడు. ఇల్లు, ఆస్తులు, సంపద, కార్లు అన్ని తుడిచిపెట్టుకుపోతాయి. అయితే మన తెలుగు రాష్ట్రాల్లో తుఫానులు ఎక్కువగా పరిచయమే గానీ, భూకంపాలు చాలా అరుదు. ఎప్పుడైన భూమి కంపించి సందర్భాలున్నాయి గానీ పెద్ద ఎత్తున భూకంపం సంభవించలేదు. కానీ కొన్ని ప్రాంతాల్లో తరచూ భూకంపం సంభవిస్తుంది. ముఖ్యంగా జపాన్ వంటి దేశాల్లో ఇది చాలా సర్వసాధారణం. అందుకే అక్కడి ప్రజలు వారి ఇల్లు, ఇతర కట్టడాలను కాంక్రీట్ తో నిర్మించరు. చెక్కతోనే కడతారు. అయితే ఇలా భూ కంపం కారణంగా కలిగే నష్టాన్ని కూడా తిరిగి పొందుకొనే వెసులు బాటు ఉంది. అదే భూకంప బీమా(ఎర్త్ క్వేక్ ఇన్సురెన్స్) . ఇది భూకంపం సమయంలో కలిగే నష్టాన్నిపూడ్చేందుకు సాయపడుతుంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..

అక్టోబర్ 3న నేపాల్లోని రెండు ప్రాంతాల్లో భూ కంపాలు సంభవించాయి. రెక్టర్ స్కేల్ పై మొదటి భూకంప తీవ్రత 4.6గా నమోదవగా.. రెండో సారి వచ్చిన భూకంప తీవ్రత 6.2గా ఉంది. దీని ప్రభావం మొత్తం నార్త్ పైనా కనిపించింది. ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్, హరియాణా వంటి రాష్ట్రాల్లో కూడా స్వల్పంగా భూమి కనిపించింది.సాధారణంగా భూకంపం వచ్చినప్పుడు నష్ట తీవ్రత అధికంగా ఉంటుంది. కట్టడాలన్నీ కూలిపోతాయి, దానిలో సామగ్రి కూడా నాశనం అయిపోతుంది కాబట్టి ఎక్కువగా భూకంపాలు చూసే ప్రాంతాలు ఈ భూకంప బీమాను తీసుకోవడం ఉత్తమం. అయితే ఈ బీమాను తీసుకొనే ముందు కొన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. అవేంటంటే..హోమ్ ఇన్సురెన్స్ ఉందా.. మీరు మొదటిగా మీ ఇంటికి హోమ్ ఇన్సురెన్స్ ఉందేమో చూసుకోవాలి. చాలా హోమ్ ఇన్సురెన్స్ పాలసీల్లో భూ కంపాలు, సైక్లోన్లు, తుపానులను కవర్ చేస్తాయి. మీ పాలసీ ఎటువంటి ప్రకృతి వైపరీత్యాలను కవర్ చేస్తుందో ముందు తెలుసుకోవాలి.స్ట్రక్చర్ కవర్.. ఇన్సురెన్స్ పాలసీలో మీ ఇంటి స్ట్రక్చర్ డ్యామేజ్ కి కవర్ ఉందో లేదో చూసుకోవాలి. అది మనిషి కల్పించిన ప్రమాదవల్లనైనా లేదా ప్రకృతి వల్ల సంభవించినది అయినా కావొచ్చు.

సత్యమేవ జయతే



# రెండవ రోజువికారాబాద్ టౌన్ ఆర్డీవో కార్యాలయం. ముందు.ఎంఆర్ పి ఎస్.నిరసన దీక్షలు....ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ..

**సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా....**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం అమలు తర్వాతే గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, ఉద్యోగా ఫలితాలు, నియాకాలు చెప్పట్టాలని డిమాండ్ చేస్తూ వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం - నిరసన దీక్షలు.చేయడం జరిగిందిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు నిర్లక్ష్యపూరితంగా, కుట్రపూరితంగా, మాదిగలకు అన్యాయం చేసే విధంగా నిన్న మాట్లాడింద్రు ఆయన తక్షణమే ఎమ్మార్పీఎస్ డిమాండ్ ను పరిష్కరించకపోతే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిచారుగ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, మరియు ఇతర పరీక్ష ఫలితాలను నిలిపివేయాలీ.ఎమ్మార్పీఎస్ - ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్ మాదిగఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణమాదిగ ఉద్యమ కార్యాచరణలో భాగంగాతెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేయకుండా గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, మరియు ఇతర ఉద్యోగ నియామకాల పరీక్ష ఫలితాలు విడుదల చేస్తు, మాదిగల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జరుగు ఈ నిరసన దీక్షను మంగళవారం వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం ముందర చేపట్టగా ఈ దీక్షను వికారాబాద్ సీనియర్ ఎమ్మెస్పీ నాయకులు స్వామిదాస్ మాదిగ ప్రారంభించారు ఈ దీక్షలో దప్పు మహేందర్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి



ఎమ్మార్పీఎస్ మోమిన్పేట్ మండల అధ్యక్షులు ఉద్దాల జైపాల్ మాదిగ, దారూర్ మండల ఇన్చార్జి రాజు మాదిగ యాలాల్ మండల అధ్యక్షులు సూర్య ప్రకాష్ మాదిగ, తాండూర్ మండలం అధ్యక్షులు జగదీష్ మాదిగ మహిళా నాయకులు పుష్పలత తదితరులు పాల్గొన్నారు... ఈ దీక్ష కార్యక్రమాన్ని న్యాయవాది జంగయ్య పళ్ళ రసం ఇచ్చి విరమింప చేయడం జరిగింది..

# మెట్‌పల్లిలో పసుపు రైతుల ఆందోళన.. జాతీయ రహదారిపై బైఠాయింపు



సత్యమేవ జయతే - మెట్‌పల్లి

మెట్‌పల్లి : మద్దతు ధర కోసం రైతు ఐక్యవేది ఆధ్వర్యంలో పసుపు రైతులు మంగళవారం రోడ్డెక్కారు. మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ నుంచి ర్యాలీగా పాత బస్టాండ్ చేరుకున్నారు. 63వ జాతీయ రహదారిపై బైఠాయించి వాహనాల రాకపోకలను స్తంభింపజేశారు. పసుపునకు క్వింటాలకు పదిహేను వేల రూపాయల మద్దతు ధర ప్రకటించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఎంఐఎస్ పథకం కింద కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి నేరుగా పసుపును కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పసుపు రైతులకు మద్దతు ధర కల్పిస్తామని ఎన్నికల ముందు వరంగల్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలన్నారు. సంబంధిత అధికారులు వచ్చేవరకు రాస్తారోకోను విరమించేది లేదని రైతులు భీష్మించి కూర్చున్నారు. ఆర్డీవో శ్రీనివాస్ అక్కడ చేరుకుని రైతులతో మాట్లాడారు. వారి నుంచి వినతిపత్రం తీసుకోవడంతో రైతులు తమ ఆందోళన విరమించారు.

# పాత మొబైల్స్ ఇచ్చి.. ప్లాస్టిక్ వస్తువులు తీసుకెళ్లండి.. సైబర్ నేరగాళ్ల నయా ప్లాన్ బట్టబయలు.. ఆరుగురు అరెస్టు

సత్యమేవ జయతే ఆదిలాబాద్ ఆదిలాబాద్ : మీ ఇంట్లో పనికిరాని పాత మొబైల్‌ను ఇస్తే ప్లాస్టిక్ వస్తువులు ఇస్తామని మీ ఊళ్లో తిరుగుతున్నారా? ప్లాస్టిక్ వస్తువులకు ఆశపడితే ఇబ్బందుల్లో పడే ప్రమాదం ఉంది. ఇలాగే ఆటోలో వీధి వీధి తిరుగుతూ పాత మొబైల్స్‌ను సేకరించి సైబర్ నేరాలకు పాల్పడుతున్న ఓ ముఠా గుట్టు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రట్టయ్యింది. ఆరుగురు నిందితులతో కూడిన బిహార్ ముఠాను ఆదిలాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ఆ వివరాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మీడియాకు తెలిపారు.

పాత, పనికిరాని మొబైల్స్‌ను ఇస్తే ప్లాస్టిక్ వస్తువులను ఇస్తామని బిహార్‌కు చెందిన ముఠా సభ్యులు గ్రామాలు, పట్టణాల్లో తిరుగుతారు.ఊరూరు తిరిగి పాత ఫోన్లను సేకరిస్తారు. అనంతరం ఫేక్ ఐడీ కార్డులతో తీసుకున్న సిమ్ కార్డులను అందులో వేసి, వాటితో సైబర్ నేరాలకు పాల్పడుతుంటారు. ఆ ఫోన్ నంబర్లతో అమాయక ప్రజలకు ఫోన్ చేసి, బ్యాంకు అధికారులమని నమ్మించి డబ్బులు కాజేస్తుంటారు. ఈ ముఠా గురించి తెలుసుకున్న ఆదిలాబాద్ పోలీసులు వారిని అదుపులోకి తీసకున్నారు.

ఆరుగురు ముఠా సభ్యులను అరెస్టు చేసి, వారి దగ్గర నుంచి 2015 పాత మొబైల్స్, 105 సిమ్ కార్డులు, 5 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాలోని సభ్యులు ఇప్పటికే రాష్ట్రంలోని 12 వేల మొబైల్స్‌ను సేకరించి, వివిధ సైబర్ నేరాలకు పాల్పడినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.




# పాతబస్తీలో 30 కిలోల గంజాయి పట్టివేత



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయానే విశ్వసనీయ సమాచారం అందడంతో ఓ ఇంటిపై దాడి చేసినట్లు టాస్క్ ఫోర్స్ అదనపు డీసీపీ అందే శ్రీనివాస రావు తెలిపారు. అదనపు డీసీపీ తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్ రాంపూర్‌కు చెందిన మహమ్మద్ యాసిన్ అధిక ఆదాయం పొందడానికి గంజాయిని సరఫరా చేస్తూ తప్పించుకు తిరుగుతున్నాడు. జైలుకు వెళ్లిన పద్ధతి మార్చుకోకుండా తన వ్యవహారాన్ని కొనసాగిస్తున్నాడు. ఇటీవల జైలు నుంచి విడుదలై హైదరాబాద్ హుస్సేనీ ఆలంలోని ముర్గీచౌక్‌లో నివాసం ఉంటున్నాడు. ఇక్కడ ఒక సెలూన్‌ను లీజుకు తీసుకుని జీవనోపాధి పొందుతున్నట్లు అందరిని నమ్మించాడు. సెలూన్ ద్వారా వచ్చే ఆదాయం సరిపోక పోవడంతో తిరిగి గంజాయి సరఫరా ప్రారంభించాడు. తన పాత సహచరులు ఒడిశా రాష్ట్రానికి చెందిన గోపాల్, ఉత్తమ్‌లతో కలిసి అక్కడ 30 కేజీ ల గంజాయిని కొనుగోలు చేసి నగరానికి వచ్చారు. గంజాయిని ధూల్‌పేట్ ప్రాంతానికి చెందిన కిషన్ అనే వ్యక్తికి విక్రయించేందుకు సిద్ధం చేసుకున్నారు. వీరి వ్యవహారంపై విశ్వసనీయ సమాచారం అందుకున్న సౌత్ ఈస్ట్ టాస్క్ ఫోర్స్ పోలీసులు హుస్సేని ఆలం పోలీసులతో కలిసి నిందితుని ఇంటిపై దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో 30 కేజీల గంజాయితోపాటు యాసిన్, గోపాల్, ఉత్తమ్‌ను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. మరో నిందితుడు కిషన్ పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. నిందితుల వద్ద నుండి 4 సెల్ ఫోన్‌లు, ఓ ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ సమావేశం లో సౌత్-ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్ సైదాబాబు, హుస్సేనిఆలం ఇన్‌స్పెక్టర్ సురేందర్, ఎస్ఐలు పి సాయిరాం, ఎం మధు తదితరులు పాల్గొన్నారు.

# సరూర్‌నగర్ పీఎస్ పరిధిలో పేకాట శిబిరంపై దాడి.. 12 మంది అరెస్ట్



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : సరూర్‌నగర్ పీఎస్ పరిధిలో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. 12 మందిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు కథనం ప్రకారం.. ఈ నెల 10వ తేదీనాడు వీవీ నగర్‌లోని ఓ ఇంట్లో గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న సరూర్‌నగర్ సీఐ సైదిరెడ్డి, ఎస్ఐ మారయ్య పోలీసులతో కలిసి పేకాట శిబిరం వద్దకు చేరుకున్నారు. అక్కడ పేకాట ఆడుతున్న 12 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 35,360 నగదు, 208 పేక ముక్కలు, 12 మొబైల్స్‌ను పోలీసులు సీజ్ చేశారు. అనంతరం వారిని సరూర్‌నగర్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అందర్నీ రిమాండ్‌కు తరలిస్తామన్నారు. పేకాట చట్ట విరుద్ధమని, ఎవరైనా ఆడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ సైదిరెడ్డి హెచ్చరించారు.

# బలూచిస్థాన్ లో ట్రైన్ పై మిలిటెంట్ల దాడి మరియు హైజాక్



సత్యమేవజయతేతెలంగాణజఫ్ఫార్ ఎక్స్ ప్రెస్ ను హైజాక్ చేసిన బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీదాడి సమయంలో రైలులో 400 మంది ప్రయాణికులుబలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఆధీనంలో 100 మంది ప్రయాణికులు బిఎల్ఏ ఆధీనంలో పాక్ మిలటరీ, ఏటీఎఫ్, ఐఎస్ఐ అధికారులు మహిళలు, చిన్నారులు, బలూచ్ ప్రజలను వదిలేసినట్లు ప్రకటన
బందీలను విడిపించేందుకు పాక్ ప్రభుత్వం చర్యలు

## త్వరలోనే రూ.100, రూ.200 కొత్త నోట్లు ఆర్బిఐ




సత్యమేవజయతేతెలంగాణ త్వరలోనే రూ.100, రూ.200 నోట్లను జారీ చేయనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఆర్బీఐ కొత్త గవర్నర్గా సంజయ్ మల్హోత్రా నియమితులైన నేపథ్యంలో ఆయన సంతకంతో ఈ నోట్లు రానున్నాయి. మహాత్మా గాంధీ సిరీస్లోనే కొత్త నోట్లు ఉంటాయని ఆర్బిఐ పేర్కొంది. ఇవి అందుబాటులోకి వచ్చినా పాతవి చెల్లుతాయని వెల్లడించింది.

## పరామర్శించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి



సత్యమేవజయతేబినారాయణఖేడ్ కంగ్టి మండలం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు అలిగే లలప్ప కొడుకు శంకర్ మరియు వగ్గే అర్జున్ తమ్ముడు లక్ష్మణ్ మరణించిన విషయం తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పిఏసియస్ మాజీ చేర్మెన్ మనోజ్ పటేల్,వైద్యనాథ్ పటేల్, పరశురామ్ రాథోడ్,అంజిరెడ్డి, లక్ష్మణ్,సంగ్రామ్,మజారుద్దీన్, దావీద్,జలీల్ తదితరులు పాల్గొన్నారు

## సుప్రీంకోర్టు జడ్జిగా జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ బాధ్యతలు



సత్యమేవజయతేతెలంగాణసుప్రీంకోర్టు నూతన జడ్జిగా జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ సోమవారం బాధ్యతలు చేపట్టారు. సుప్రీంకోర్టు కొలిజియం జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీను ఇటీవల సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ క్రమంలో తాజాగా ఆయన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. ఈయన కలకత్తా జడ్జిగా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై సుప్రీంకోర్టు జడ్జిగా నియమితులయ్యారు...

## వర్ధంతి కార్యక్రమం లో యువనేత సాగర్ షేట్కార్



సత్యమేవజయతే నాగల్గిద్దానారాయణాఖేడ్ నియోజికవర్గం నాగల్గిద్దా మండలం ఇరకపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కి.షే పండరినాథ్ పటేల్ గారి 25 వ వర్ధంతి సందర్బంగా యువనేత సాగర్ షేట్కార్ పాల్గొని వారి ఫోటోకి పూలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమం లో వారి కుమారులు తాజా మాజీ సర్పంచ్ విట్టల్ రావు పటేల్ రాజు పటేల్ సతీష్ పటేల్ ప్రకాష్ పటేల్ రవి పటేల్ ధను పటేల్ నారాయణాఖేడ్ నియోజికవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివకాంత్ పటేల్ నాగల్గిద్దా మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంతోష్ పటేల్ ప్రకాష్ నందు అనిల్ తదితరులు కలరు

సత్యమేవ జయతే



## బడుగు బలహీన వర్గాలతోనే రాజ్యాధికారం.

### ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు విశారధన్ మహరాజ్..

సత్య మేవ జయతే...వికారాబాద్ జిల్లా.... రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరు వాడు కాదని,ఆయన అందరి వాడని ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశారదన్ మహరాజ్ అన్నారు.సోమవారం రాత్రి వికారాబాద్ మండల పరిధిలోని గొట్టిముక్ల గ్రామంలో అంబెద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఆర్. అనంతయ్య ఆధ్వర్యంలో అంబెద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథులుగా ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపకులు విశారదన్ మహరాజ్, ప్రకృతికవి గాయకుడు జయరాజ్ విచ్చేశారు. ఈ సందర్భంగా విశారదన్ మహరాజ్ మాట్లాడుతూ.... యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకోవాలని, బడుగు బలహీన వర్గాల ప్రజల పిల్లలను వారి తల్లిదండ్రులు ఉన్నతంగా చదివించాలని సూచించారు. విద్యతోనే ఏదైనా సాధ్యమని అంబేద్కర్ నిరూపించి, రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొంతమందికి పరిమితం కాకుండా అందరి గుండెల్లో గుడి కట్టే విధంగా ప్రయత్నించాలన్నారు. కుల వ్యవస్థను కూకటివేలతో పెకిలించేందుకు అంబేద్కర్ కంటే ముందే సంత్ కబీర్దాస్, శివాజీ మహారాజ్, జ్యోతిరావు పూలే, సాహు మహారాజ్ కృషి చేశారని తెలిపారు.సంత్ కబీర్దాస్, శివాజీ మహారాజ్, జ్యోతిరావు పూలే, సాహు మహారాజ్ ఆలోచన విధానాలను అర్థం చేసుకుని అంబెద్కర్ రాజ్యాంగ నిర్మాణం చేశారని అన్నారు.రాజ్యాంగం అమలులోకి రావడంతో నిమ్నజాతులకు ఎంతో మేలు జరిగిందన్నారు.బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే సమానత్వం సాధ్యమవుతుందని చెప్పారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కుల గణన చేసిందని గుర్తు చేస్తూ రాష్ట్రంలో అత్యధికంగా బీసీ,ఎస్సీ,ఎస్టీ లు 85 శాతం ఉన్నపుడు ముఖ్యమంత్రి పదవి కూడా ఈ జాతుల వారికి ఇవ్వకుండా రెడ్లు(రేవంత్ రెడ్డి) ఎలా పరిపాలన చేస్తారని,ఒక వేళ ముఖ్యమంత్రి పదవి రెడ్లకు,వెలుమలకు కాకుండా బిసి,ఎస్టీ,ఎస్సి లకు అప్పచెప్పనప్పుడు కులగణన ఎందుకని ప్రశ్నించారు.ఇప్పుడిప్పుడే చైతన్యం అవుతున్న బిసి, ఎస్సి,ఎస్టీలకు కాంగ్రెస్ పార్టీ బుజ్జగించేందుకు ఎమ్మెల్సీ స్థానాలు కట్టబెట్టిందని,బీఆర్ఎస్ కుడా మరో బీసీ బిడ్డను ఎమ్మెల్సీ గా చేస్తుందన్నారు.డాక్టర్ అంబెద్కర్ రాజ్యాంగం రూప కల్పన చేయకుంటే ప్రజలు ఇంకా అట్టడుగునా అణిచివేతకు గురి అయ్యేవారని, ఆయనను ఈ సమాజం ఎప్పటికీ మరిచిపోరాదని వివరించారు.ప్రకృతి కవి,కవి గాయకుడు జయరాజ్ మాట్లాడుతూ....గ్రామాలలోని ప్రజలు అంబెద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని తెలిపారు.అంబెద్కర్ నిజమైన వారసులు మద్యానికి బానిస కారని,ప్రజలు మద్యానికి దూరంగా ఉండాలని అన్నారు.అంబేద్కర్ వల్లే బాగా చదువుకొని బలహీన వర్గాల ప్రజలు ఆయన లాగా సూటు బూటు వేసుకొని తిరగాలని చెప్పారు.ఏ వసతులు లేని దేశాలు అభివృద్ధి చెందాయని,కానీ మన దేశంలో సారవంతమైన నేలలు,భూమి,ఉక్కు కండరాలు కలిగిన యువత ఉన్న దేశం అభివృద్ధి చెడలేకపోతుంది.దానికి ముఖ్య కారణం కులమే అన్నారు.ప్రతి ఒక్కరు కులం వదిలేస్తే అభివృద్ధి సాధించవచ్చునన్నారు.దేశంలో కుల అహకారంతో హత్యలు నిత్యం జరుగుతున్నాయని,కులం లేకుండా అసలు హత్యలే ఉండవని తెలిపారు.తనకు ఇంటి పేరు ఉండదని,ఎందుకంటే కులం పేరు పెట్టుకుంటే మా కులం వ్యక్తి,మా ఆయన అంటూ వేరు చేస్తారన్నారు.కుల పిచ్చి ఉండొద్దని,ఎయిడ్స్ కంటే ప్రమాదకరం కులమన్నారు.బాబా సాహెబ్ అంబెద్కర్ బ్రాహ్మణ అమ్మాయిని పెళ్లి చేసుకున్నారు.బ్రాహ్మణుల పిల్లలను జ్యోతిరావు పూలే సాదుకున్నారని అన్నారు.కులం పునాదుల పై జాతిని,నీతిని నిర్మించలేరని డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ చెప్పారన్నారు.మనుషులందరు సమానమే అంటూ జీవించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు సదానంద రెడ్డి, ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీందర్,బీజేపీ నియోజక వర్గ ఇంచార్జీ నవీన్ కుమార్,దిశ కమిటీ మెంబర్ వడ్ల నందు,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ,కెవిపిఎస్ నాయకులు మహిపాల్,దళిత సంఘాల నాయకులు మల్లేశం,దానయ్య,విజయేందర్,బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు విజయేందర్ గౌడ్,మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ ముదిరాజ్,గ్రామస్తులు ఆర్ .వెంకటేష్,ఆర్ సురేష్,బి.కుమార్,సహదేవ్ తదితరులు ఉన్నారు.

## ముని్సపల్ పట్టణాల్లో ఉపాధి హామీ పథకం అమలు చెయ్యాలి.




సత్యమేవజయతే వికారాబాద్ టౌన్.... వెంకటాపూర్ తండా, మధులగడ్డ తండా, ఉందూర్ తండాలలో మంచినీళ్ళ సమస్య పరిష్కరించాలని, పెండింగ్ గతంలో మంజూరు అయినా సీ సీ రోడ్స్ పనులు ప్రారంభించి పూర్తి చెయ్యాలి. పెండింగ్ జడ్పీ స్కూల్ భవనం, అంగన్వాడి భవనాల నిర్మాణ%శీ% పూర్తి చెయ్యాలి గేట్ పెట్టించి స్కూల్ కు పెంటింగ్ వేయించాలి. 100మందికి ఇండ్లు నిర్మాణానికి 10లక్షల చొప్పున ఇవ్వాలి.సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ ప్రభుత్వానికి డిమాండ్ వికారాబాద్ మున్సిపల్ పట్టణంలోని వేంకటాపూర్ తండా,మద్దులగడ్డ తండా, ఉందుర్ తండాలో సిపిఎం నాయకులు వార్డ్ లో ఉన్నా సమస్యలు తెలుసుకోవడం జరిగింది. వచ్చిన సమస్యలు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వం చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాము. ఉందుర్ తండాలో చిన చ్చిన వాటర్ ట్యాంకులు ఉన్నవి వాటర్ ఆగి ఆగి వస్తుంది. అంగన్వాడి సెంటర్ ఏర్పాట్లు చెయ్యాలి..సీ సీ రోడ్స్, మంచినీళ్ళ సమస్యలు, స్మశాన వాటిక సమస్యలు స్కూల్ పెండింగ్ పనులను పూర్తి చెయ్యాలనీ,మున్సిపాలిటీలో ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభించలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో గిరిజనులు శాంతి బాయి లక్ష్మి సోనిబాయి, సరోజ, ప్రకాష్,రాహుల్, తరిబాయి,జ్యోతి, స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పరామర్శించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి



సత్యమేవజయతే నారాయణఖేడ్ కంగ్టి మండలం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు అలిగే లలప్ప కొడుకు శంకర్ మరియు వగ్గే అర్జున్ తమ్ముడు లక్ష్మణ్ మరణించిన విషయం తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పిఏసియస్ మాజీ చేర్మెన్ మనోజ్ పటేల్,వైద్యనాథ్ పటేల్, పరశురామ్ రాథోడ్,అంజిరెడ్డి, లక్ష్మణ్,సంగ్రామ్,మజారుద్దీన్, దావీద్,జలీల్ తదితరులు పాల్గొన్నారు

## సుప్రీంకోర్టు జడ్జిగా జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ బాధ్యతలు



సత్యమేవజయతేతెలంగాణసుప్రీంకోర్టు నూతన జడ్జిగా జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ సోమవారం బాధ్యతలు చేపట్టారు. సుప్రీంకోర్టు కొలిజియం జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీను ఇటీవల సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ క్రమంలో తాజాగా ఆయన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. ఈయన కలకత్తా జడ్జిగా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై సుప్రీంకోర్టు జడ్జిగా నియమితులయ్యారు...

# బడుగు బలహీన వర్గాలతోనే రాజ్యాధికారం






ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు

విశారధన్ మహరాజ్..

సత్య మేవ జయతే...వికారాబాద్ జిల్లా.... రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరు వాడు కాదని,ఆయన అందరి వాడని ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశారదన్ మహరాజ్ అన్నారు.సోమవారం రాత్రి వికారాబాద్ మండల పరిధిలోని గొట్టిముక్ల గ్రామంలో అంబెద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఆర్. అనంతయ్య ఆధ్వర్యంలో అంబెద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథులుగా ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపకులు విశారదన్ మహరాజ్, ప్రకృతికవి గాయకుడు జయరాజ్ విచ్చేశారు. ఈ సందర్భంగా విశారదన్ మహరాజ్ మాట్లాడుతూ.... యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకోవాలని, బడుగు బలహీన వర్గాల ప్రజల పిల్లలను వారి తల్లిదండ్రులు ఉన్నతంగా చదివించాలని సూచించారు. విద్యతోనే ఏదైనా సాధ్యమని అంబేద్కర్ నిరూపించి, రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొంతమందికి పరిమితం కాకుండా అందరి గుండెల్లో గుడి కట్టే విధంగా ప్రయత్నించాలన్నారు. కుల వ్యవస్థను కూకటివేలతో పెకిలించేందుకు అంబేద్కర్ కంటే ముందే సంత్ కబీర్దాస్, శివాజీ మహారాజ్, జ్యోతిరావు పూలే, సాహు మహారాజ్ కృషి చేశారని తెలిపారు.సంత్ కబీర్దాస్, శివాజీ మహారాజ్, జ్యోతిరావు పూలే, సాహు మహారాజ్ ఆలోచన విధానాలను అర్థం చేసుకుని అంబెద్కర్ రాజ్యాంగ నిర్మాణం చేశారని అన్నారు.రాజ్యాంగం అమలులోకి రావడంతో నిమ్నజాతులకు ఎంతో మేలు జరిగిందన్నారు.బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే సమానత్వం సాధ్యమవుతుందని చెప్పారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కుల గణన చేసిందని గుర్తు చేస్తూ రాష్ట్రంలో అత్యధికంగా బీసీ,ఎస్సీ,ఎస్టీ లు 85 శాతం ఉన్నపుడు ముఖ్యమంత్రి పదవి కూడా ఈ జాతుల వారికి ఇవ్వకుండా రెడ్లు(రేవంత్ రెడ్డి) ఎలా పరిపాలన చేస్తారని,ఒక వేళ ముఖ్యమంత్రి పదవి రెడ్లకు,వెలుమలకు కాకుండా బిసి,ఎస్టీ,ఎస్సి లకు అప్పచెప్పనప్పుడు కులగణన ఎందుకని ప్రశ్నించారు.ఇప్పుడిప్పుడే చైతన్యం అవుతున్న బిసి, ఎస్సి,ఎస్టీలకు కాంగ్రెస్ పార్టీ బుజ్జగించేందుకు ఎమ్మెల్సీ స్థానాలు కట్టబెట్టిందని,బీఆర్ఎస్ కుడా మరో బీసీ బిడ్డను ఎమ్మెల్సీ గా చేస్తుందన్నారు.డాక్టర్ అంబెద్కర్ రాజ్యాంగం రూప కల్పన చేయకుంటే ప్రజలు ఇంకా అట్టడుగునా అణిచివేతకు గురి అయ్యేవారని, ఆయనను ఈ సమాజం ఎప్పటికీ మరిచిపోరాదని వివరించారు.ప్రకృతి కవి,కవి గాయకుడు జయరాజ్ మాట్లాడుతూ....గ్రామాలలోని ప్రజలు అంబెద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని తెలిపారు.అంబెద్కర్ నిజమైన వారసులు మద్యానికి బానిస కారని,ప్రజలు మద్యానికి దూరంగా ఉండాలని అన్నారు.అంబేద్కర్ వల్లే బాగా చదువుకొని బలహీన వర్గాల ప్రజలు ఆయన లాగా సూటు బూటు వేసుకొని తిరగాలని చెప్పారు.ఏ వసతులు లేని దేశాలు అభివృద్ధి చెందాయని,కానీ మన దేశంలో సారవంతమైన నేలలు,భూమి,ఉక్కు కండరాలు కలిగిన యువత ఉన్న దేశం అభివృద్ధి చెడలేకపోతుంది.దానికి ముఖ్య కారణం కులమే అన్నారు.ప్రతి ఒక్కరు కులం వదిలేస్తే అభివృద్ధి సాధించవచ్చునన్నారు.దేశంలో కుల అహకారంతో హత్యలు నిత్యం జరుగుతున్నాయని,కులం లేకుండా అసలు హత్యలే ఉండవని తెలిపారు.తనకు ఇంటి పేరు ఉండదని,ఎందుకంటే కులం పేరు పెట్టుకుంటే మా కులం వ్యక్తి,మా ఆయన అంటూ వేరు చేస్తారన్నారు.కుల పిచ్చి ఉండొద్దని,ఎయిడ్స్ కంటే ప్రమాదకరం కులమన్నారు.బాబా సాహెబ్ అంబెద్కర్ బ్రాహ్మణ అమ్మాయిని పెళ్లి చేసుకున్నారు.బ్రాహ్మణుల పిల్లలను జ్యోతిరావు పూలే సాదుకున్నారని అన్నారు.కులం పునాదుల పై జాతిని,నీతిని నిర్మించలేరని డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ చెప్పారన్నారు.మనుషులందరు సమానమే అంటూ జీవించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు సదానంద రెడ్డి, ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీందర్,బీజేపీ నియోజక వర్గ ఇంచార్జీ నవీన్ కుమార్,దిశ కమిటీ మెంబర్ వడ్ల నందు,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ,కెవిపిఎస్ నాయకులు మహిపాల్,దళిత సంఘాల నాయకులు మల్లేశం,దానయ్య,విజయేందర్,బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు విజయేందర్ గౌడ్,మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ ముదిరాజ్,గ్రామస్తులు ఆర్ .వెంకటేష్,ఆర్ సురేష్,బి.కుమార్,సహదేవ్ తదితరులు ఉన్నారు.

## రెండవ రోజువికారాబాద్ టౌన్ ఆర్డీవో కార్యాలయం. ముందు.ఎంఆర్ పి ఎస్.నిరసన దీక్షలు....ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ..

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా....ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం అమలు తర్వాతే గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, ఉద్యోగా ఫలితాలు, నియాకాలు చెప్పట్టాలని డిమాండ్ చేస్తూ వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం - నిరసన దీక్షలు.చేయడం జరిగింది

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు నిర్లక్ష్యపూరితంగా, కుట్రపూరితంగా, మాదిగలకు అన్యాయం చేసే విధంగా నిన్న మాట్లాడింద్రు ఆయన తక్షణమే ఎమ్మార్పీఎస్ డిమాండ్ ను పరిష్కరించకపోతే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిచారు

గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, మరియు ఇతర పరీక్ష ఫలితాలను నిలిపివేయాలి.

ఎమ్మార్పీఎస్ - ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్ మాదిగ

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణమాదిగ ఉద్యమ కార్యాచరణలో భాగంగాతెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేయకుండా గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, మరియు ఇతర ఉద్యోగ నియామకాల పరీక్ష ఫలితాలు విడుదల చేస్తు, మాదిగల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జరుగు ఈ నిరసన దీక్షను మంగళవారం వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం ముందర చేపట్టగా



ఈ దీక్షను వికారాబాద్ సీనియర్ ఎమ్మెస్పీ నాయకులు స్వామిదాస్ మాదిగ ప్రారంభించారు ఈ దీక్షలో డప్పు మహేందర్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి ఎమ్మార్పీఎస్ మోమిన్పేట్ మండల అధ్యక్షులు ఉద్దాల జైపాల్ మాదిగ, దారూర్ మండల ఇన్చార్జి రాజు మాదిగ యాలాల్ మండల అధ్యక్షులు సూర్య ప్రకాష్ మాదిగ, తాండూర్ మండలం అధ్యక్షులు జగదీష్ మాదిగ మహిళా నాయకులు పుష్పలత తదితరులు పాల్గొన్నారు... ఈ దీక్ష కార్యక్రమాన్ని న్యాయవాది జంగయ్య పళ్ళ రసం ఇచ్చి విరమింప చేయడం జరిగింది..

## సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం - నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి..



కుత్బుల్లాపూర్, మార్చి 11, సత్యమేవ జయతే ప్రతినిధి :-కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాచుపల్లి 2వ డివిజన్ ప్రగతి నగర్ ప్రెసిడెంట్ సురగణి వీరబాబు పెద్దనాన్న వీరాస్వామి గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 4,00,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. మంజూరి పత్రాలను వీరబాబుకు కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ 1వ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజి రెడ్డి, 126 డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పద్మ రావు , ప్రశాంత్ రెడ్డి, షఫీ, సురేందర్, శివ కుమార్, మల్లేష్, మొహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుంది..



వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బక్క యాదగిరి....సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్....కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేరు స్తుందని వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బక్క యాదగిరి అన్నారు. సత్యమేవ జయతే ప్రతినిధి తో మాట్లాడుతూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో వికారాబాద్ నియోజకవర్గ%శీ% అభివృద్ధి చెందుతుందని అలాగే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి 6 గ్యారంటీలను అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం బస్సు సౌకర్యం లాంటి. సదుపాయాలు విద్యుత్ ఉచితంగా ఇస్తు%శీ% దని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఏస్సీ ఎస్టీలకు పెద్దపీట వేస్తుందని వారు అభిప్రాయపడ్డారు. స్పీకర్ ప్రసాద్ కుమార్ వికారాబాద్ జిల్లా ను అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారని ఆయన అన్నారు..

## తడ్కల్ మండల కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని ఖేడ్,జుక్కల్ మాజీ శాసనసభ్యులు ప్రభుత్వానికి డిమాండ్




సత్యమేవజయతేబినారాయణఖేడ్నారాయణఖేడ్ నియోజకవర్గంలోని తడ్కల్ మండల కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని మంగళ వారం నాడు నిర్వహించిన మహాధర్నా కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి మరియు జుక్కల్ మాజీ ఎమ్మెల్యే గంగారం కాంగ్రెస్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ మండలాన్ని నూతన మండలంగా శాంక్షన్ చేయించి జీవో కూడా విడుదల చేశాను అని దురదృష్టవశాత్తు ఎన్నికల కోడ్ వచ్చి ఎలక్షన్ జరిగాక దీని ప్రక్రియ ఆగిపోయింది అని గుర్తు చేశారు. అప్పుడు ఈ మండలం కోసం దొంగ ధర్నాలు చేసిన వారు ఇప్పుడు ఎమ్మెల్యేగా గెలుపొంది ఈ మండలాన్ని ఏర్పాటు చేయకుండా తమాషాలు చేస్తున్నారని ఎలక్షన్ మరియు ఓట్ల కోసం మాత్రమే అప్పుడు దొంగ ధర్నాలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించారు అని తెలిపారు. ప్రజల పైన చిత్తశుద్ధి ఉంటే ఈ ఎమ్మెల్యేకు దమ్ముంటే ఈ మండలాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు మరియు ఈ మండల పరిసర ప్రాంతాల్లోని గ్రామాలు నేను చేసిన అభివృద్ధి పనులే ఉన్నాయి కానీ ఇప్పుడు ఆయన గెలిచి సంవత్సరం నడుస్తున్న ఇక్కడ ఒక అభివృద్ధి పనులు చేసింది లేదు అని గుర్తు చేశారు. మీకు ఈ ప్రజల మీద చిత్తశుద్ధి ఉంటే ప్రేమ ఉంటే వెంటనే మండల ఏర్పాటుకు కృషి చేయాలని మీకు అనుభవం లేకపోతే నేను కూడా మీకు సలహాలు సూచనలు ఇచ్చి ఎక్కడికి రమ్మంటే అక్కడకు వచ్చి మండల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. జుక్కల్ మాజీ ఎమ్మెల్యే గంగారాం మాట్లాడుతూ తడ్కల్ మండల కేంద్రం కోసం ప్రజలు అనేక సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్నారు అని ఈ జూటా కాంగ్రెస్ పార్టీ ఈ జూటా నాయకులు అన్ని జూట మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి జీవోను విడుదల చేయించిన ఈ నాయకులు ఈ ప్రభుత్వం ఈ మండలాన్ని ఏర్పాటు చేయడం లేదు అని ఈ మండల ఏర్పాటు కోసం నేను కూడా మీతో పాటు ఉద్యమం చేస్తాను అని ఎక్కడికైనా వెళ్లి కొట్లాడుదామని ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఆంజనేయులు సేట్, మాజీ ఎంపీపీ వెంకట్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సంతోష్ రావు పాటిల్, మాజీ సర్పంచులు కృష్ణా ముదిరాజ్, సాయిరాం, శంకర్, సాయిలు, బసవరాజ్ పాటిల్, బలరాం, బసప్ప, సంతోష్, ప్రకాష్, మాజీ ఎంపీటీసీలు అంబాజీరావు , సాయిలు, శ్రీకాంత్ రెడ్డి నాయకులు సాయ గౌడ్, మాణిక్ రెడ్డి, సంజు పాటిల్, దత్తు రావు పాటిల్, అంజయ్య చారి, శ్యామ్ రావు దొర, రాజప్ప, జ్ఞానేశ్వర్ కురుమ, తదితరులు ఉన్నారు.

# బడుగు బలహీన వర్గాలతోనే రాజ్యాధికారం.






## ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు విశారధన్ మహరాజ్..

సత్య మేవ జయతే...వికారాబాద్ జిల్లా.... రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరు వాడు కాదని,ఆయన అందరి వాడని ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశారదన్ మహరాజ్ అన్నారు.సోమవారం రాత్రి వికారాబాద్ మండల పరిధిలోని గొట్టిముక్ల గ్రామంలో అంబెద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఆర్. అనంతయ్య ఆధ్వర్యంలో అంబెద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథులుగా ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపకులు విశారదన్ మహరాజ్, ప్రకృతికవి గాయకుడు జయరాజ్ విచ్చేశారు. ఈ సందర్భంగా విశారదన్ మహరాజ్ మాట్లాడుతూ.... యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకోవాలని, బడుగు బలహీన వర్గాల ప్రజల పిల్లలను వారి తల్లిదండ్రులు ఉన్నతంగా చదివించాలని సూచించారు. విద్యతోనే ఏదైనా సాధ్యమని అంబేద్కర్ నిరూపించి, రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొంతమందికి పరిమితం కాకుండా అందరి గుండెల్లో గుడి కట్టే విధంగా ప్రయత్నించాలన్నారు. కుల వ్యవస్థను కూకటివేలతో పెకిలించేందుకు అంబేద్కర్ కంటే ముందే సంత్ కబీర్దాస్, శివాజీ మహారాజ్, జ్యోతిరావు పూలే, సాహు మహారాజ్ కృషి చేశారని తెలిపారు.సంత్ కబీర్దాస్, శివాజీ మహారాజ్, జ్యోతిరావు పూలే, సాహు మహారాజ్ ఆలోచన విధానాలను అర్థం చేసుకుని అంబెద్కర్ రాజ్యాంగ నిర్మాణం చేశారని అన్నారు.రాజ్యాంగం అమలులోకి రావడంతో నిమ్నజాతులకు ఎంతో మేలు జరిగిందన్నారు.బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే సమానత్వం సాధ్యమవుతుందని చెప్పారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కుల గణన చేసిందని గుర్తు చేస్తూ రాష్ట్రంలో అత్యధికంగా బీసీ,ఎస్సీ,ఎస్టీ లు 85 శాతం ఉన్నపుడు ముఖ్యమంత్రి పదవి కూడా ఈ జాతుల వారికి ఇవ్వకుండా రెడ్లు(రేవంత్ రెడ్డి) ఎలా పరిపాలన చేస్తారని,ఒక వేళ ముఖ్యమంత్రి పదవి రెడ్లకు,వెలుమలకు కాకుండా బిసి,ఎస్టీ,ఎస్సి లకు అప్పచెప్పనప్పుడు కులగణన ఎందుకని ప్రశ్నించారు.ఇప్పుడిప్పుడే చైతన్యం అవుతున్న బిసి, ఎస్సి,ఎస్టీలకు కాంగ్రెస్ పార్టీ బుజ్జగించేందుకు ఎమ్మెల్సీ స్థానాలు కట్టబెట్టిందని,బీఆర్ఎస్ కుడా మరో బీసీ బిడ్డను ఎమ్మెల్సీ గా చేస్తుందన్నారు.డాక్టర్ అంబెద్కర్ రాజ్యాంగం రూప కల్పన చేయకుంటే ప్రజలు ఇంకా అట్టడుగునా అణిచివేతకు గురి అయ్యేవారని, ఆయనను ఈ సమాజం ఎప్పటికీ మరిచిపోరాదని వివరించారు.ప్రకృతి కవి,కవి గాయకుడు జయరాజ్ మాట్లాడుతూ....గ్రామాలలోని ప్రజలు అంబెద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని తెలిపారు.అంబెద్కర్ నిజమైన వారసులు మద్యానికి బానిస కారని,ప్రజలు మద్యానికి దూరంగా ఉండాలని అన్నారు.అంబేద్కర్ వల్లే బాగా చదువుకొని బలహీన వర్గాల ప్రజలు ఆయన లాగా సూటు బూటు వేసుకొని తిరగాలని చెప్పారు.ఏ వసతులు లేని దేశాలు అభివృద్ధి చెందాయని,కానీ మన దేశంలో సారవంతమైన నేలలు,భూమి,ఉక్కు కండరాలు కలిగిన యువత ఉన్న దేశం అభివృద్ధి చెడలేకపోతుంది.దానికి ముఖ్య కారణం కులమే అన్నారు.ప్రతి ఒక్కరు కులం వదిలేస్తే అభివృద్ధి సాధించవచ్చునన్నారు.దేశంలో కుల అహకారంతో హత్యలు నిత్యం జరుగుతున్నాయని,కులం లేకుండా అసలు హత్యలే ఉండవని తెలిపారు.తనకు ఇంటి పేరు ఉండదని,ఎందుకంటే కులం పేరు పెట్టుకుంటే మా కులం వ్యక్తి,మా ఆయన అంటూ వేరు చేస్తారన్నారు.కుల పిచ్చి ఉండొద్దని,ఎయిడ్స్ కంటే ప్రమాదకరం కులమన్నారు.బాబా సాహెబ్ అంబెద్కర్ బ్రాహ్మణ అమ్మాయిని పెళ్లి చేసుకున్నారు.బ్రాహ్మణుల పిల్లలను జ్యోతిరావు పూలే సాదుకున్నారని అన్నారు.కులం పునాదుల పై జాతిని,నీతిని నిర్మించలేరని డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ చెప్పారన్నారు.మనుషులందరు సమానమే అంటూ జీవించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు సదానంద రెడ్డి, ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీందర్,బీజేపీ నియోజక వర్గ ఇంచార్జ్ నవీన్ కుమార్,దిశ కమిటీ మెంబర్ వడ్ల నందు,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ,కెవిపిఎస్ నాయకులు మహిపాల్,దళిత సంఘాల నాయకులు మల్లేశం,దానయ్య,విజయేందర్,బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు విజయేందర్ గౌడ్,మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ ముదిరాజ్,గ్రామస్తులు ఆర్ .వెంకటేష్,ఆర్ సురేష్,బి.కుమార్,సహదేవ్ తదితరులు ఉన్నారు.

# ఏప్రిల్ నెలలో పూలే, అంబేద్కర్ జన జాతరలు

### అంబేద్కర్ పూలే స్ఫూర్తితో కులవివక్ష పై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు

### కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్



శాస్త్ర సాంకేతిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ నేటికీ గ్రామ సీమల్లో కులవివక్ష అంటరానితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని దీనిని సహించబోమని ఏప్రిల్ నెల ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ పిలుపునిచ్చారు...

ఈరోజు జోగిపేట పట్టణంలో జరిగిన సామాజిక సంఘాల నాయకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ హాజరై మాట్లాడుతూ

నేటికి దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని గ్రామాలు, క్షవరం చేయకపోవడం,దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకు తెంపారని దాడి, హొటళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం రచ్చబండ మీద కూర్చోనియ్యకపోవడం వంటి కులవివక్ష రూపాలు కొనసాగున్నాయని చెప్పారు పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు ఇంకా అనేక రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందన్నారు వీటన్నిటిని పారద్రోలటానికి ఉన్న చట్టాలు జీవోలు రాజ్యాంగ బద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడం లేదన్నారు. ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. ఏప్రిల్ నెల మహనీయుల మాసంగా కేవీపీఎస్ ప్రకటించి పూలే అంబేద్కర్ జన జాతరలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు కుల వివక్ష అంటరానితనం ఎక్కడ కొనసాగితే అక్కడ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటం నిర్మించాలన్నారు కులవివక్ష అంటరానితనాన్ని సమూలంగా నిర్మూలనకు కేవీపీఎస్ సన్నద్ధం అవుతుందన్నారు

కులవివక్ష అంటరానితనం కుల దురహంకారహత్యలు సాంఘిక బహిష్కరణలు జోగిని వ్యవస్థ ఇలాంటి వాటిని పారద్రోలటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, రాజ్యాంగ హక్కులు, చట్టాలు అమలుకోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు..

ప్రణయ్ హత్య కేసులో కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం అన్నారు నాడు కేవీపీఎస్ ప్రణయ్ కుటుంబానికి అండగా ఉంటే మతోన్మాద శక్తులు మారుతిరావు కు మద్దతుగా నల్గొండలో ప్రదర్శన నిర్వహించారని అన్నారు

ఈ తీర్పు కులోన్మదులకు కనువిప్పు అన్నారు

ఈ సమావేశంలో కేవీపీఎస్ మాజీ జిల్లా కార్యదర్శి డి విద్యాసాగర్ సామాజిక సంఘాల నాయకులు అందోల్ మల్లేశం దుర్గయ్య కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

## గుడిలో సందడి చేసిన రోబో ఏనుగు..

### క్యూ కట్టిన భక్తులు.. చెవులు, తోక ఊపుతూ తొండంతో ఆశీర్వాదం



సత్యమేవ జయతే - కేరళ కేరళ : కేరళలోని ఒక ఆలయం వద్ద రోబో ఏనుగు సందడి చేసింది. భారీ ఏనుగును పోలి ఉన్న రోబోటిక్ ఏనుగును అచ్చంగా అసలు ఏనుగును తలపించింది. చెవులు, తోక ఊపడంతోపాటు భక్తులను తొండంతో ఆశీర్వదించింది. అందరినీ ఆకట్టుకుంటున్న రోబో ఏనుగుతో ఫొటోలు, సెల్ఫీలు తీసుకునేందుకు భక్తులు పోటీపడ్డారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

సాధారణంగా కేరళలో జరిగే ఆలయ ఉత్సవాల్లో ఏనుగులను వినియోగిస్తారు. అయితే కొన్నిసార్లు ఏనుగులు ఆగ్రహం చెందడంతో ఊహించని సంఘటనలు, అనుకోని ప్రమాదాలు జరుగుతుంటాయి. కాగా, ఇలాంటి వాటికి చెక్ పెట్టేందుకు జంతు సంక్షేమ సంస్థ (పెటా) చొరవ చూపింది. పెరుంకడవిలాలోని బాలభద్రకాళి క్షేత్రం ట్రస్ట్‌కు రోబో ఏనుగును విరాళంగా ఇచ్చింది. 3 మీటర్ల పొడవు, 800 కిలోగ్రాముల బరువున్న ఈ యాంత్రిక ఏనుగులను రబ్బరు, ఫైబర్, మెటల్, మెష్, ఫోమ్, స్టీల్‌తో తయారు చేశారు.అచ్చం ఏనుగును పోలిన రోబో ఏనుగుకు సంబధించిన వీడియోను పెటా సంస్థ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఆలయ సంప్రదాయాల్లో ఒక ముందడుగుగా అభివర్ణించింది. 'దేవీ దాసన్.. సాంకేతిక అద్భుతం. బలభద్రకాళి క్షేత్రానికి చేరుకున్నది. భవిష్యత్తులో నిజమైన ఏనుగులు వాటి సహజ ఆవాసాలలో స్వేచ్ఛగా ఉండేలా ఇది చూస్తుంది. ఇది ఒక చారిత్రక మలుపు' అని పేర్కొంది. వీడియో చూసిన ఇంటర్‌నెట్ వినియోగదారులు సైతం పెటా చొరవను ప్రశంసించారు.

## దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

సత్యమేవ జయతే:మెదక్‌దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో దివ్యాంగుల కోసం ప్రజావాణి కార్యక్రమం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్వయంగా దివ్యాంగుల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల కోసం చేపట్టిన ప్రత్యేక ప్రజావాణి విశేష స్పందన లభిస్తుందని, వారి ద్వారా స్వీకరించిన దరఖాస్తును సత్వర న్యాయం జరిగే దిశగా చర్యలు చేపడతామన్నారు, దివ్యాంగుల వివిధ సమస్యలపై 23 దరఖాస్తు స్వీకరించడం జరిగిందని తెలిపారు.మానవతా దృక్పథంతో వాటిని త్వరగా సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## వర్ధంతి కార్యక్రమం లో యువనేత సాగర్ షెట్కార్



సత్యమేవజయతే నాగల్గిద్దానారాయణఖేడ్ నియోజికవర్గం నాగల్గిద్దా మండలం ఇరకపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కి.షే పండరినాథ్ పటేల్ గారి 25 వ వర్ధంతి సందర్బంగా యువనేత సాగర్ షెట్కార్ పాల్గొని వారి ఫొటోకి పూలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమం లో వారి కుమారులు తాజా మాజీ సర్పంచ్ విట్టల్ రావు పటేల్ రాజు పటేల్ సతీష్ పటేల్ ప్రకాష్ పటేల్ రవి పటేల్ ధను పటేల్ నారాయణఖేడ్ నియోజికవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివకాంత్ పటేల్ నాగల్గిద్దా మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంతోష్ పటేల్ ప్రకాష్ నందు అనిల్ తదితరులు కలరు

## మున్సిపల్ పట్టణాల్లో ఉపాధి హామీ పథకం అమలు చెయ్యాలి.



సత్యమేవజయతే వికారాబాద్ టౌన్.... వెంకటాపూర్ తండా, మధులగడ్డ తండా, ఉందూర్ తండాలలో మంచినీళ్ళ సమస్య పరిష్కరించాలని, పెండింగ్ గతంలో మంజూరు అయినా సీ సీ రోడ్స్ పనులు ప్రారంభించి పూర్తి చెయ్యాలి. పెండింగ్ జడ్పీ స్కూల్ భవనం, అంగన్వాడి భవనాల నిర్మాణ%శ% పూర్తి చెయ్యాలి గేట్ పెట్టించి స్కూల్ కు పెంటింగ్ వేయించాలి. 100మందికి ఇండ్లు నిర్మాణానికి 10లక్షల చొప్పున ఇవ్వాలి.సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ ప్రభుత్వానికి డిమాండ్ వికారాబాద్ మున్సిపల్ పట్టణంలోని వేంకటాపూర్ తండా,మద్దులగడ్డ తండా, ఉందుర్ తండాలో సిపిఎం నాయకులు వార్డ్ లో ఉన్నా సమస్యలు తెలుసుకోవడం జరిగింది. వచ్చిన సమస్యలు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వం చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాము. ఉందుర్ తండాలో చిన చ్చిన వాటర్ ట్యాంకులు ఉన్నవి వాటర్ ఆగి ఆగి వస్తుంది. అంగన్వాడి సెంటర్ ఏర్పాట్లు చెయ్యాలి..సీ సీ రోడ్స్, మంచినీళ్ళ సమస్యలు, స్మశాన వాటిక సమస్యలు స్కూల్ పెండింగ్ పనులను పూర్తి చెయ్యాలనీ,మున్సిపాలిటీలో ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభించలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో గిరిజనులు శాంతి బాయి లక్ష్మి సోనిబాయి, సరోజ, ప్రకాష్,రాహుల్, తరిబాయి,జ్యోతి, స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## భేటీ బచావో భేటీ పడావో,లింగ వివక్షత గురించి ఖేడ్ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమము




సత్యమేవజయతేనారాయణఖేడ్నారాయణఖేడ్ మండలంలోమంగళవారం రోజు మహిళ శిశు సంక్షేమశాఖ మరియు మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో లింగ వివక్షత, భేటీ బచావో భేటీ పడవో గురించి సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం,ప్రతిజ్ఞ పాటాన్ని నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళ సాధికారత కేంద్రం ఫైనాన్సియల్ స్పెషలిస్ట్ శ్రీ పి నర్సింలు మాట్లాడుతూ బాలల హక్కులు ,బాధ్యతలు, విద్య హక్కు చట్టం అమలు, గురించి తెలియజేసారు. హెల్ప్ లైన్ నెంబర్లు100,102,104,181,1098 వివరించారు. బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల కార్మికుల నివారణ చర్యలు మరియు సైబర్ క్రైమ్ నేరాలు, మద్యపానం ధూమపానం వల్ల కలిగే హాని గురించి తెలియజేసారు మరియు సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ కుమ్మరి భూమయ్య మాట్లాడుతూ విద్యార్థుల సత్ప్రవర్తన ,లింగ సమానత్వం ,లింగ వివక్షత, లింగ సాధికారత గురించి వివరించారు. ఆడ పిల్లలు సమాజంలో ఉన్నత చదువులు చదివి ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు అలాగే ఆడ పిల్లలను, మహిళలను మనం ఎలా గౌరవించలో వివారించారు.ఈ కార్యక్రమంలో స్కోప్ ఎన్జీఓ కౌన్సిలర్ సవిత,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### నూతన వస్త్రధారణ కార్యక్రమం లో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



సత్యమేవజయతేబిమనూర్నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండల్ రాయిపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ రాంచందర్ ముదిరాజ్ గారి మనవరాలు, మనవడి నూతన వస్త్రధారణ కార్యక్రమం లో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వాధించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ సర్పంచ్ బ్రహ్మానంద రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంజిరెడ్డి, జానీ పటేల్,బి.రాజు,పి.విష్ణువర్ధన్ రెడ్డి,పరుశరామ్ రాథోడ్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

సత్యమేవ జయతే
బుధవారం 12 మార్చి 2025

## ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారి పై చర్యలు తీసుకోవాలి..



సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్...వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నేపల్లి లోని కలెక్టర్ కార్యాలయానికి వేళ్లె దారిలోని సర్వేనెంబర్ 88లోని 30 గుంటల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనట్లు పలువురు స్థానికులు తెలిపారు. కార్యాలయంలో ఇంతకు ముందు పనిచేసిన సర్వేయర్ భూమి కొలతలు చేయాలని తహసీల్దార్ కార్యాలయం నుండి అదేశాలు ఇచ్చిన పట్టించుకో కుండా ఆక్రమణదారులతో చేతులు కలిపినట్లు అరోపణలు వినిపిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై తహసీల్దారు సంప్రదించగా అక్కడ ప్రభుత్వ భూమి ఉందని, సర్వేయర్ను ఎన్నిసార్లు అదేశించిన పట్టించుకోలేదని అని తెలిపారు.కబ్జా చేసిన వారికీ నోటీసు కూడా ఇస్తామని తహసీల్దారు తెలిపారు వెంటనే జిల్లా కలెక్టర్ సర్వే చేయించి భూమిని స్వాధీనం చేసుకో వాలని స్థానిక ప్రజలు, నాయకులు కోరుతున్నారు...

## సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న అసత్య ప్రచారాలపై భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు.



సత్యమేవ జయతే – సిర్పూర్ కాగజ్నగర్ సిర్పూర్ కాగజ్నగర్ : గత రెండు రోజులుగా కాంగ్రెస్ సోషల్ మీడియా ద్వారా తన రాజకీయ భవిష్యత్తు పై దుష్ప్రచారం చేయడం జరుగుతోంది.
ఈ చిల్లర వేషాలు మానుకోకపోతే, చట్టపరమైన చర్యలు తీసుకుంటాను అని
తను రాజకీయాల్లోకి వచ్చిన ఉద్దేశ్యం మరియు ఏ వర్గాల భవిష్యత్తు కోసం పనిచేయాలనుకుంటున్నానో అనేది తనకు స్పష్టత ఉందని.
పదవుల కోసం ఢిల్లీకి మూటలు మోసే సంస్కృతి తనది కాదన్నారు.
తెలంగాణలో తరతరాలుగా అణచివేతకు గురైన వర్గాల విముక్తి కోసం తెలంగాణా మొదటి ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు స్థాపించిన భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) సరైన వేదిక అని నేను బలంగా నమ్ముతున్నాను అని
ఈ విశ్వాసంతోనే నేను ముందుకు సాగుతున్నాను. రేపు బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత, కేసీఆర్ గారు, కేటీఆర్ గారు మరియు హరీష్ గార్ల ప్రోత్సాహంతో తెలంగాణ 2.0 ను సృష్టించే పనిలో నేను బిజీగా ఉన్నాను అని ట్విట్టర్ విదికగా చెప్పుకొచ్చారు.

## బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ఎల్పీ సమావేశం ప్రారంభం



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో తెలంగాణభవన్‌లో పార్టీ శాసనసభాపక్షం సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. బుధవారం నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలతోపాటు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేస్తున్నారు. బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42% రిజర్వేషన్లపై బిల్లులు ప్రవేశపెట్టాలని ఈ నెల 6న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వాటిపై తీసుకున్న చర్యలపై కేసీఆర్ పార్టీ ప్రజాప్రతినిధులకు వివరించి, అందుకు అనువైన కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రంలో వ్యవసాయరంగం, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లే కార్యాచరణ, తదితర అంశాలపై కూడా మార్గనిర్దేశం చేయనున్నారు.

– అసెంబ్లీ సమావేశాలకు నేనూ వస్తున్నా : కేసీఆర్

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ఎల్పీ సమావేశం ముగిసింది. పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ఎల్పీ సమావేశం మూడు గంటలకు పైగా కొనసాగింది. ఈ సందర్భంగా బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. అందరం కలిసి ప్రజా సమస్యల పరిష్కారం కృషి చేద్దామని కేసీఆర్ సూచించారు. అసెంబ్లీ సమావేశాలకు నేను కూడా వస్తున్నానని పార్టీ ప్రతినిధులతో కేసీఆర్ అన్నారు. రేపట్నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి.

# ఏసీబీకి చిక్కిన మున్సిపల్ ఎంప్లాయి

**స్థలం మ్యూటేషన్ కోసం రూ 20వేలు డిమాండ్**

**రూ 12వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ ఆర్ఐ**

**8గంటల పాటు విచారణ**

**ఆర్ఐ అద్దె ఇళ్లు, సూర్యాపేట లోని సొంత ఇంట్లోనూ దాడులు**

**లంచమడిగితే పిర్యాదు చేయండి. వారిని గొప్యంగా ఉంచుతాం. ఏసీబి డీఎస్పి**





సత్యమేవ జయతే:మెదక్ఖాళీ ఇంటి స్థలం మ్యుటేషన్ చేయడం కోసం లంచం డిమాండ్ చేసి బాధితుడి వద్ద నుంచి రూ. 12 వేలు లంచం తీసుకుంటూ మెదక్ మున్సిపల్ రెవెన్యూ అధికారి జానయ్య ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. ఈ ఘటన మంగళవారం మెదక్ మున్సిపాలిటీలో జరిగింది. ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మెదక్ పట్టణానికి చెందిన శైలజ కు సర్వేనెంబర్ 505/1/2 లో 605 గజాల ఇంటి స్థలం ఉంది. భూమి మ్యుటేషన్ కోసం గత నెలలో దరఖాస్తు చేసింది. కానీ మ్యుటేషన్ కోసం మున్సిపల్ ఆర్ఐ జానయ్య ను సంప్రదించగా పని చేయలేదు. దీంతో పలు మార్లు అతని వద్దకు వెళ్లిన ప్రయోజనం కలగలేదు. దీంతో విషయం సోదరుడు ధర్మకారి శివకుమార్ కు చెప్పడంతో మున్సిపల్ ఆర్ ఐ వద్దకు వెళ్లి మ్యుటేషన్ చేయాలని కోరగా అందుకు రూ. 20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఇందుకు రూ.12 వేలు ఇచ్చేందుకు అంగీకరించాడు. ప్రభుత్వ అధికారి లంచం అడగడంతో శివకుమార్ గత నెల 24న ఏసీబీ అధికారులను ఆశ్రయించారు.దీంతో వివరాలు సేకరించిన ఏసీబీ అధికారులు మంగళవారం
బాధితురాలు సోదరుడు శ్రీనివాస్ తో కలిసి వెళ్లారు. జానయ్య కు రూ. 12 వేలు లంచం ఇవ్వగా సదరు అధికారి ఆ డబ్బులను ప్యాంట్ జేబులో పెట్టుకున్నాడు. అక్కడే కాపు కాసి ఉన్న ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని ఆర్ఐ లంచంగా తీసుకున్న డబ్బులను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.మరోవైపు ఆర్ఐ జానయ్య అద్దెకుండే ఇళ్ళు, సూర్యాపేట లోని సొంత ఇంట్లో సైతం ఏసీబి దాడులు జరిగినట్లు సమాచారం. ఈ దాడుల్లో, ఏసీబి ఇన్స్పెక్టర్స్ రమేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.
లంచం అడిగితె సమాచారమివ్వండి..

ప్రభుత్వ కార్యాలయాల్లో ఎక్కడైనా అధికారులు, సిబ్బంది లంచం అడిగితె తమకు సమాచారం ఇవ్వాలని ఏసీబి డిఎస్పి సుదర్శన్ కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచుతామన్నారు.
పిర్యాదు చేయాలంటే 9440446106 నంబర్ కు కాల్ చేయవచ్చునని డిఎస్పీ తెలిపారు.

## మాతాశిశు మరణాలే నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలి

**మాతాశిశు మరణాలే నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలి**

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





సత్యమేవ జయతే:మెదక్జిల్లాలో మాతా శిశు మరణాల నియంత్రణే లక్ష్యంగా ఏఎన్ఎంలు పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.మంగళవారం మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఏఎన్ఎం లతో జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాతాశిశు మరణాల నియంత్రణపై ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నా మని తెలిపారు. గర్భందాల్చిన మహిళలు పీహెచ్సీ, ప్రభుత్వ ఆసుపత్రులలో వివరాలు నమోదు చేసుకుని మందులు, పౌష్టికాహారం తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. రక్తహీనత, అధిక రక్తపోటు, మధుమేహం, సీ సెక్షన్, కామెర్లు, క్షయ, పిండం ఎదుగు దలకు ముందు రక్తస్రావం తదితర వాటిపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, జాతీయ ఆరోగ్యమిషన్ ద్వారా శిక్షణ ఇస్తున్నామన్నారు.ఇకపై జిల్లాలో ఎలాంటి మాతా శిశు మరణాలు సంభవించకుండా చూడాల్సిన అవసరం ఉందని, ఈ విషయాన్ని ప్రభుత్వ వైద్యులు, ఎయన్ఎం లు, ఆశా కార్యకర్తలు సవాలుగా తీసుకోవాలని తెలిపారు. ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ,గ్రామాల పరిధిలో ఒక్క మాతా శిశు మరణం సంభవించకూడదన్న లక్ష్యంతో పనిచేస్తే మాత శిశు మరణాలు తగ్గిపోతాయన్నారు. గత మూడు నెలలతో పోలిస్తే జిల్లాలో మాత, శిశు మరణాల సంఖ్య తగ్గిందని, ఇందుకు గాను జిల్లా కలెక్టర్ వైద్య అధికారులు, ఆశ కార్యకర్తలను అభినందిస్తూ మాత శిశు మరణాలు లేని జిల్లాగా మెదక్ జిల్లాను తీర్చి దిద్దాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డిప్యూడిఎంహెచ్వో జ్ఞానేశ్వర్ ,డాక్టర్ నవీన్, వెటర్నరీ హెల్త్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సృజన, డాక్టర్ రోహిణి, సంబంధిత ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలి.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు..



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : తెలంగాణ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని ఎమ్మెల్యేలు, శాసనమండలి సభ్యులకు బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ఎల్పీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పలు అంశాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ పార్టీ శాసన సభ, మండలి సభ్యులందరూ నిర్ణీత సమయానికి సభకు హాజరుకావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై చీల్చి చెండాడాలన్నారు. బీఆర్ఎస్‌పై ప్రభుత్వం చేస్తున్న తప్పుడు నిందలను తిప్పి కొట్టాలన్నారు. రాష్ట్రంలో నెలకొన్న పలు సమస్యలు, ఎండిన పంటలు, అందని కరెంటు, అందని సాగునీరు, కాలిపోతున్న మోటర్లు తదితర రైతాంగ సమస్యలపై, మంచినీటి కొరతపై అసెంబ్లీలో, మండలిలో పోరాడాలని సూచించారు. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా గొంతు వినిపించాలని.. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు నిర్వీర్యమవుతున్న తీరుపై మాట్లాడాలని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్, డీఏల పెండింగ్, పీఆర్సీ అమలుపై అసెంబ్లీ మండలి వేదికగా ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు. మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేందుకు కొట్లాడాలన్నారు. ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిని నిలదీయాలన్నారు. విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు.. విడుదల చేయకపోవడం గురించి.. వైద్య రంగంలో దిగజారుతున్న ప్రమాణాలు, తదితర ప్రజా సమస్యలపై ఎండగట్టాలన్నారు. దళితబంధును నిలిపివేయడంపై ప్రశ్నించాలన్నారు. గొర్రెల పెంపకం, చేపల పంపిణీ సమగ్ర అమలు కోసం.. అసెంబ్లీ మండలిలో ప్రభుత్వాన్ని నిలదీయాలని సభ్యులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలను, వారి ఆకాంక్షలను అర్థం చేసుకొని వారి గొంతుకగా బీఆర్ఎస్ సభ్యులు ఉభయ సభల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన దాదాపు మూడు గంటల పాటు ఎల్పీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ప్రజల పక్షాన గట్టిగా పోరాడాలని సమావేశం నిర్ణయించింది. సభలో ఇంకా ప్రతిభావంతంగా ప్రజాసమస్యలపై పోరాడేందుకు సభ్యులను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకునేందుకు డిప్యూటీ లీడర్లను నియమించనున్నట్లు కేసీఆర్ తెలిపారు. ఎల్పీ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, శాసనసభ సభ్యులు, మండలి సభ్యులు పాల్గొన్నారు.

## నదులు, సరస్సుల దగ్గర సబ్బులపై నిషేధం..!



సత్యమేవ జయతే – కర్ణాటక కర్ణాటక : నదులు , సరస్సులు , ఇతర నీటి వనరుల దగ్గర కాలుష్యాన్ని నివారించేందుకు కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా నీటి వనరులకు 500 మీటర్ల పరిధిలో సబ్బులు , షాంపుల విక్రయాలపై నిషేధం విధిస్తూ రాష్ట్ర పర్యావరణ శాఖ నిర్ణయించింది. ఈ మేరకు పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ కంద్రే ఆదేశాలు జారీ చేశారు. అధికారులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ..'యూజ్ అండ్ త్రో సంస్కృతి' ప్రబలంగా ఉందన్నారు. దేవాలయాల సమీపంలోని నదులను సందర్శించే భక్తులు స్నానాలు ఆచరిస్తారని, షాంపూ ప్యాకెట్లు, వాడేసిన సబ్బులను నీటి వనరుల వద్ద వదిలేస్తారని చెప్పారు. ఆధ్యాత్మిక ప్రాంతాల్లోని నదులు, సరస్సులు, ఇతర నీటి వనరులకు 500 మీటర్ల పరిధిలో సబ్బులు, షాంపూలు కాలుష్యానికి కారణమయ్యే ఇతర వస్తువుల విక్రయాలు చేపట్టకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా భక్తులు తమ దుస్తులను నీటిలో వదిలేయకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## పాఠశాలపై బాంబులతో దాడి.. షాకింగ్



సత్యమేవ జయతే – బీహార్‌బీహార్ : బీహార్ రాష్ట్రంలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఓ ప్రైవేటు పాఠశాలపై గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లు, బాంబులతో దాడి చేశారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది.హాజీపుర్ లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో ఈ ఘటన చోటు చేసుకుంది. పాఠశాల వద్దకు వచ్చిన కొందరు వ్యక్తులు స్కూల్‌పై రాళ్లు రువ్వారు. అదేవిధంగా పొగ బాంబులు విసిరారు. అయితే, ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదని తెలిసింది. ఈ ఘటనపై పాఠశాల యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

# సమానత్వం ఇంటి నుండే మొదలవ్వాలి

### స్వశక్తితోనే మహిళా సాధికారిత

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి






సత్యమేవ జయతే:మెదక్సమానత్వం ఇంటి నుంచే మొదలవ్వాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక టీఎన్జీవో భవన్లో టీఎన్జీవో మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలన్నారు. అంతరిక్షంలోకి వెళ్ళిన సునీత విలియమ్స్ లాంటి వారితో స్ఫూర్తి పొందాలన్నారు. ఆర్థిక అభివృద్ధిలో మహిళల క్రియాశీలక పాత్ర కుటుంబ అభివృద్ధికి దోహదపడుతుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అనేక నూతన చట్టాలను అమలు చేస్తుందని, మహిళా సంఘ సమావేశాల ద్వారా వారికి అవగాహన కల్పించి మహిళల సంరక్షణకు పాటుపడుతున్నాయన్నారు. అంతకుముందు టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ మాట్లాడుతూ.. మహిళలు స్వశక్తితోనే మహిళా సాధికారత సాధించగలరని ఉద్ఘాటించారు. సమాజ అవసరాలకనుగుణంగా సంపూర్ణ నిర్మాణాత్మక శక్తిగా ఎదిగి ఆర్థికంగా, సామాజికంగా మరియు రాజకీయంగా అభివృద్ధి చెందినప్పుడే మహిళా సాధికరిత సాధ్యమవుతుందన్నారు. సావిత్రిబాయి పూలే లాంటి మహనీయురాలతో స్ఫూర్తి పొంది ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. మహిళా ఉద్యోగులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్ తో కలిసి గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి మరియు మహిళా జిల్లా అధికారులను ఉద్యోగులను శాలువా మేమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల మరియు తెగల అభివృద్ధి అధికారులు శశికళ, నీలిమ, మెప్మా పీడీ ఇందిరా, టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గాండ్ల అనురాధ, సిడిపిఓలు వెంకటరమణ, పద్మలత, విద్యాశాఖ ఏడి విజయలక్ష్మి, టిఎన్జీవో జిల్లా సహ అధ్యక్షులు ఇక్బాల్ పాషా, కోశాధికారి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఫజలుద్దీన్, లీల, సంయుక్త కార్యదర్శులు శివాజీ, రాధా, ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ప్రచార కార్యదర్శి నర్సింలు, క్రీడల కార్యదర్శి గోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు మరియా, సలావుద్దీన్, సతీష్, నర్సాపూర్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు శేషాచారి, రాకేష్ ఏడుపాయల వనదుర్గ యూనిట్ కార్యదర్శి ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు జంగం నగేష్, గ్రంథాలయ సంస్థ ఫోరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యాదగిరి, శంకర్, ఏ ఈ ఓ ల ఫోరం జిల్లా కార్యదర్శి రాజశేఖర్, క్లాస్ ఫోర్త్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్, రిజ్వాన్ అలీ, మెడికల్ ఫోరం కార్యదర్శి మంజుల, మెప్మా సునీత, జిల్లాలోని మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో అధికారులు సమన్వయంతో వ్యవహరించాలి







### మెదక్ నియోజకవర్గంలో పనులన్నీ వేగవంతంచేసి పూర్తి చేయాలి

### ఏడుపాయల్లో సీఎం చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### మెదక్లో అధికారులతో సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

సత్యమేవ జయతే:మెదక్మెదక్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు సంబంధించి అధికారులు, ప్రజాప్రతినిధుల పరస్పర సహకారంతో ప్రణాళికబద్ధంగా సమన్వయంతో ముందుకు వెళ్ళాలని ఈ విషయంలో తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, నీటి పారుదల, మిషన్ భగీరథ, మున్సిపాలిటీ, వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాత ఆలయం అభివృద్ధి శంకుస్థాపనల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయరాదన్నారు. ఏడుపాయల ఆలయం వద్ద శాశ్వతంగా ఉండేలా నిర్మాణాల పనులు చేపట్టాలని దీంతో పాటు పంచాయతీరాజ్, అటవీ శాఖ అధికారులు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే రోహిత్ రావు సమీక్ష సమావేశంలో సూచించారు.

ఈ విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్టయితే వెంటనే జిల్లా కలెక్టర్తో పాటు తన దృష్టికి తీసుకువచ్చినట్లయితే సమస్య పరిష్కరించానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖల ఆధ్వర్యంలో పెండింగ్ పనులను త్వరితగతిన ప్రారంభించడంతో పాటు వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. దీంతో పాటు నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలోని చెరువుల సుందరీకరణకు అవసరమైన చర్యలు చేపట్టాలని... అందుకు అవసరమైన ప్రతిపాదనలు అందచేయాల్సిందిగా అధికారులను సమీక్ష సమావేశంలో సూచించారు. ప్రస్తుతం వేసవి కాలం దృష్ట్యా నీటి సమస్య తలెత్తకుండా మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందేలా చూడాలని... ఈ విషయంలో ఎలాంటి నీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే అధికారులు ప్రణాళికలు రూపొందించుకొని క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా తెలిపారు. మెదక్ నియోజకవర్గంలో విద్యుత్తు సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని దీనికై ప్రత్యేకంగా సమ్మర్ యాక్షన్ ప్లాన్లో రూపొందించిన చర్యలను తక్షణమే చేపట్టాలని... ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా... లోఓల్టేజి సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు. విద్యుత్తు విషయంలో ఒక్క నిమిషం కూడా కరెంట్ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని... అందుకు ఎక్కడెక్కడ అదనపు విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్లు అవసరమో ప్రతిపాదనలు తయారు చేసినట్లయితే వెంటనే మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. మెదక్, రామాయంపేట, మున్సిపాలిటీలలో అన్ని గ్రామాల్లో వైకుంఠదామాలు ఉండాలని... ఇప్పటికీ లేనట్లయితే వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అందుకు పనులను వేగవంతం చేయాలని ఈ విషయంలో నిధులకు ఎలాంటి కొరతలేదని తెలిపారు. వేసవి కాలం నేపథ్యంలో వాటర్ ట్యాంకులలో క్లోరినేషన్ చేయాలని... గుర్రపుడెక్కలు తొలగించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. ప్రస్తుతం ప్లానింగ్ నిధుల కింద విద్యాశాఖకు రూ.2 కోట్లు కేటాయించడం జరుగుతుందని ఈ నిధులతో పాఠశాలల్లో అవసరమైన సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించి రానున్న విద్యా సంవత్సరానికి ఎలాంటి సమస్యలు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ విషయంలో మరిన్ని నిధులు అవసరమైతే సైతం మంజూరయ్యేలా చూస్తామని ఎమ్మెల్యే తెలిపారు. మెదక్ నియోజకవర్గంలోని మెదక్, రామాయంపేట మున్సిపాలిటీల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సూచించారు.జిల్లా కేంద్రం మెదక్ పట్టణంలోని మెడికల్ కళాశాలలో అవసరమైన సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని... ప్రస్తుతం ఉన్న సదుపాయాలకు తోడుగా మరిన్ని వసతులు కల్పించనున్నట్లు ఎమ్మెల్యే రోహిత్ రావు పేర్కొన్నారు. మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు తాము కృషి చేస్తున్నామని దీనికి అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సహకారం అవసరమని అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు వివరించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని అందుకు క్షేత్రస్థాయిలో పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిందిగా తెలిపారు. ఈ విషయంలో ఎక్కడైనా ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకొని అభివృద్ధి పర్చుకోవాలని తెలిపారు. అలాగే ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం పనులు చేపట్టినట్లయితే అభివృద్ధి మరింత సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.డీఆర్డీవో శ్రీనివాస్ రావు,, జడ్పీ సీఈవో, పంచాయతీరాజ్ , ఆర్ అండ్ బీ, మిషన్ భగీరథ, వైద్య, ఆరోగ్య శాఖ, మున్సిపల్ అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఆహార పదార్థాలను ఇనుప పాన్లో వండటం ఆరోగ్యానికి హాని.. దుష్ప్రభావాలు తెలుసుకోండి..

సత్యమేవ జయతే - కుకింగ్ టిప్స్ ఇనుప పాత్రలో వంట చేయడం ఆరోగ్యానికి హాని అని నిపుణులు చెబుతున్నారు. అయితే, ఏ ఆహార పదార్థాలను ఇనుప పాత్రలో వండితే దుష్ప్రభావాలు ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం.. మీరు ఆరోగ్యంగా ఉండాలనుకుంటే, స్టెయిన్లెస్ స్టీల్ లేదా బంకమట్టి పాత్రలు, ఇనుప పాత్రలతో ఆహారాన్ని వండుకుని తినండి. ఎందుకంటే ఈ రోజుల్లో వంట కోసం ఉపయోగించే అల్యూమినియం, స్టీల్, నాన్-స్టిక్ వంట సామాగ్రి మొదలైన వివిధ రకాల పాత్రలు ప్రాణాంతకం కావచ్చు. నాన్-స్టిక్ పాత్రలలో వంట చేయడం కూడా కొన్ని ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. నాన్స్టిక్ పాత్రలను ఎక్కువసేపు ఉపయోగించడం వల్ల శరీరానికి హాని కలుగుతుందని నిపుణులు అంటున్నారు. ఇనుప పాత్రలను ఉపయోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా, కొన్ని రకాల ఆహార పదార్థాలను ఇనుప పాత్రలలో వండకూడదు. ఆ ఆహార పదార్థాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..

కొన్ని ఆహార పదార్థాలను ఇనుప పాత్రలలో వండకూడదని నిపుణులు చెబుతున్నారు. ఆమ్ల ఆహార పదార్థాలు, పాలకూర, బీట్రూట్, గుడ్లు మొదలైనవి. అలాగే నిమ్మకాయ, టమోటా లేదా వెనిగర్ వంటి ఆమ్ల ఆహారాలను ఇనుప పాత్రలో వండటం వల్ల ఆహారం ఇనుము రుచిగా మారుతుంది లేదా చెడిపోతుంది. ఇనుప పాత్రలో వండిన ఆకుపచ్చ కూరగాయలు కూడా త్వరగా నల్లగా



మారుతాయి.

ఈ ఆహార పదార్థాలను ఇనుప పాత్రలలో వండకూడదు

గుడ్లను ఇనుప పాత్రలలో వండినప్పుడు, అవి పాత్రకు అతుక్కుపోతాయి. దీన్ని శుభ్రం చేయడం కష్టమే కాకుండా, తినడం కూడా కష్టతరం చేస్తుంది. కాబట్టి, గుడ్లను ఇనుప పాత్రలలో వండకూడదు.టమోటాలు సహజంగానే అధిక ఆమ్లత్వాన్ని కలిగి ఉంటాయి. టమోటాలను ఇనుప పాత్రలలో ఎక్కువగా వండినట్లయితే, అవి ఇనుముతో చర్య జరిపి ఆహారం రుచిని మార్చగలవు. దీనితో పాటు, కొన్ని ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తవచ్చు. ముఖ్యంగా, శరీరంలో అధిక స్థాయిలో ఇనుము పేరుకుపోయి ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది.

పనీర్, పెరుగు ఇతర పాల ఉత్పత్తులను ఇనుప పాత్రలలో వండకూడదు. వాటిని ఇనుముతో కలిపినప్పుడు రుచి పూర్తిగా మారుతుంది. అంతేకాకుండా, పాల ఉత్పత్తులను ఇనుప పాత్రలలో వండినప్పుడు, వాటి రంగు చెడిపోతుంది.

చేపలు చాలా మృదువుగా ఉంటాయి కాబట్టి, ఇనుప పాత్రలలో వండినప్పుడు అవి విరిగిపోతాయి. అలాగే, ఇనుప పాత్రలను వేడి చేసినప్పుడు, చేపలలోని ప్రోటీన్లు, వాటి రుచి, ఆకృతి మారిపోతుంది.ఇనుప పాత్రలలో వంట చేసేటప్పుడు ఈ విషయాలను గుర్తుంచుకోండి.ఇనుప పాత్రలో వండిన ఆహారాన్ని వెంటనే మరొక గాజు లేదా ఎనామెల్ పాత్రలో వేయండి. ఇనుప పాత్రలను కడగడానికి తేలికపాటి డిటర్జెంట్ ఉపయోగించండి. ఇనుప పాత్రలను కడిగిన వెంటనే ఒక గుడ్డతో తుడవండి. ఇనుప పాత్రలను ఉపయోగించడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఐరన్ లోపం ఉన్నవారికి అవి మంచి ఎంపిక. ఇనుప పాత్రలలో వండిన ఆహారం శరీరానికి అవసరమైన ఇనుమును అందిస్తుంది. హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. అయితే, అన్ని రకాల ఆహారాన్ని ఇనుప పాత్రలలో వండకూడదు. కొన్ని అంశాలు ఇనుముతో చర్య జరిపి ఆహారం రుచి, పోషకాలను మారే ప్రమాదం ఉంది.(నోట్ : ఇంటర్నెట్లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

## ఆ మందులు వాడొద్దు



సత్యమేవ జయతే - హెల్త్ టిప్స్ వ్యాధులకు చికిత్సలో భాగంగా ఎన్నో మందులు వాడాల్సి వస్తుంది. వ్యాధి తగ్గుముఖం పట్టగానే ట్యాబ్లెట్లు వాడటం ఆపేస్తారు. కొన్నిసార్లు అవసరానికి మించి కొంటూ ఉంటారు. ఇలాంటి సందర్భాల్లో మందులు మిగిలిపోతూ ఉంటాయి. సాధ్యమైనంత వరకు ఎక్స్పైరీ డేట్ చూసుకునే మందులు వాడతారు. కాకపోతే ఎప్పుడో ఓసారి చూసుకోకుండానో, ఏమీ కాదనుకునో గడువు తీరిపోయిన మందులు వేసుకుంటారు. ఇలా చేయడం చాలా సందర్భాల్లో ప్రమాదకరంగా పరిణమిస్తుంది. ఇబుప్రొఫేన్, ఎసిటామినోఫెన్ లాంటి పెయిన్కిల్లర్లు, అలర్జీల నివారణకు వాడే యాంటిహిస్టమైన్స్ తేదీ అయిపోయాక వేసుకున్నప్పటికీ అంత ప్రమాదకరం కాకపోవచ్చు. డేట్ అయిపోయిన తర్వాత వాటి ప్రభావం అంతగా ఉండదు. దీంతో మరిన్ని వేసుకుంటారు. ఇలాంటి మాత్రలు ఒకసారి వేసుకుంటే అంత ఇబ్బంది కలగకపోవచ్చు కానీ, పరిమితి దాటితే మాత్రం ఆరోగ్యం మీద దుష్ప్రభావం తప్పకుండా పడుతుందనిఅంటున్నారు వైద్యులు. ఇక గడువు తీరిపోయిన యాంటిబయాటిక్స్, గుండె మందులు, ఇన్సులిన్, ఎపిపెన్స్ లాంటి వాటి విషయంలో మాత్రం చాలా జాగ్రత్తగా ఉండాలి. నిజానికి డేట్ అయిపోయిన తర్వాత ఆ మందులను అసలు వాడనేకూడదు. కాబట్టి, మందులు వేసుకునేటప్పుడు తప్పనిసరిగా వాటి లేబుళ్లను చదవాలి.యాంటిబయాటిక్స్నిపుణుల అభిప్రాయంలో టెట్రాసైక్లిన్ లాంటి యాంటిబయాటిక్స్ను డేట్ అయిపోయాక వేసుకుంటే, అవి కిడ్నీలను దెబ్బతీసే ప్రమాదం ఉంటుంది. పైగా అప్పటికే ఇవి తమ సామర్థ్యం కోల్పోయి ఉంటాయి. కాబట్టి, శరీరంలో చెడు బ్యాక్టీరియాను నిర్మూలించలేవు. దీంతో వ్యాధి మరింత ముదురుతుంది. ముఖ్యంగా లిక్విడ్ (ద్రవరూప) యాంటిబయాటిక్స్ విషయంలో మరీ జాగ్రత్తగా ఉండాలని వైద్యుల సూచన. అందువల్ల యాంటిబయాటిక్స్ విషయంలో వైద్యులు చెప్పిన కోర్సు వరకే వాడాలి. అదనంగా నిల్వ ఉంచుకోకూడదు. ఇక కోర్సు పూర్తి కాకముందే యాంటిబయాటిక్స్ ఆపేశారంటే అవి ముందుముందు మీ శరీరంపై పనిచేయవు.

గుండె మందులు: గుండె సమస్యలు ఉన్నవాళ్లు డేట్ అయిపోయిన మందులు అసలే ఉంచుకోకూడదు. వాటి సామర్థ్యం కోల్పోతాయి కాబట్టి, అవి వాటికి నిర్దేశించిన పనిచేయవు.

ఇన్సులిన్: డయాబెటిస్ వ్యాధిగ్రస్తుల్లో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి ఇన్సులిన్ అవసరమవుతుంది. అయితే, డేట్ అయిపోయిన ఇన్సులిన్ వాడకూడదు. ఒకవేళ వాడితే డయాబెటిస్ (హైపర్గ్లైసిమియా) సమస్య మరింత తీవ్రమవుతుంది.

ఎపిపెన్స్: ఇవి జీవితాన్ని నిలబెట్టే మందులు. అయితే, డేట్ అయిపోయాక వాడితే మాత్రం జీవితానికి ముప్పు తెచ్చిపెడతాయి.

మందుగోలీలు కూడా రోజువారీ ఆహారం లాంటివే. ఎక్కువసేపు ఉంటే ఆహారం పాచిపోయినట్టే, మాత్రలు కూడా పనిచేయకుండా పోతాయి. అందుకే, ఎక్స్పైర్డ్ ట్యాబ్లెట్లు, ఇతర మందులు వాడొద్దు.


ఇతర సైడ్ ఎఫెక్ట్స్

టాక్సిసిటీ: డేట్ అయిపోయిన యాంటిబయాటిక్స్, ఐ డ్రాప్స్, క్రీములు బ్యాక్టీరియాతో (టాక్సిన్స్) కలుషితమైపోతాయి. దీంతో ఇవి అసలు సమస్యను తగ్గించడానికి బదులు కొత్త సమస్యలకు దారితీస్తాయి.

ఇన్ఫెక్షన్: ఎక్స్పైర్ అయిపోయిన మందుల్లో రసాయన మార్పులు జరుగుతుంటాయి. ఇవి చర్మం మంటపెట్టడం (ఇరిటేషన్) లాంటి అలర్జీ లక్షణాలకు దారితీస్తాయి. ముఖ్యంగా క్రీములు, ఆయింట్మెంట్లు, ఐ డ్రాప్స్ విషయంలో దీన్ని గమనించవచ్చు.

మరో మాట: మీ మందులను చల్లగా ఉన్న పొడి ప్రదేశంలోనే నిల్వ ఉంచాలి. ఒకవేళ తడి ప్రదేశంలో ఉంచితే వాటిలో ఉండే రసాయనాలు తొందరగా విచ్ఛిన్నమైపోతాయి. (నోట్ : ఇంటర్నెట్లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

## మాడల్ ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 20కి వాయిదా




సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : ఏప్రిల్ 13న నిర్వహించాల్సిన తెలంగాణ మాడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్షను 20కి వాయిదావేసినట్టు మాడల్ స్కూల్స్ డైరెక్టర్ శ్రీనివాసచారి తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 10తో ముగియనుండగా, ఈ నెల 20 వరకు పొడిగించినట్టు తెలిపారు. ఏప్రిల్ 15న హాల్టికెట్లను విడుదల చేస్తామని, 20న ఉదయం 10 నుంచి 12 గంటల వరకు 6వ తరగతిలో ప్రవేశాలకు, మధ్యాహ్నం 2నుంచి 4 గంటల వరకు 7వ తరగతి నుంచి 10వ తరగతిలోని ఖాళీల భర్తీకి ప్రవేశపరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 33,892 మంది దరఖాస్తు చేసుకున్నట్టు వెల్లడించారు.

## నిరుద్యోగులకు శుభవార్త చెప్పిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క....




వికారాబాద్ జిల్లా... నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశపెడుతున్నట్టు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సంక్షేమ శాఖ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతకు ఈ పథకం కింద మూడు లక్షల నుంచి ఐదు లక్షల వరకు సహాయం చేస్తున్నామని అన్నారు మార్చి 15 నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు ఈ పథకం కోసం దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. 6000 కోట్లతో పథకం రూపొందించామని ఐదు లక్షలమంది కీ ఇస్తామని అన్నారు...

సత్యమేవ జయతే



## ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..? అయితే మీకు జింక్ లోపం ఉన్నట్లే..!




సత్యమేవ జయతే - హెల్త్ టిప్స్

మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే అందుకు అనేక రకాల పోషకాలు అవసరమని అందరికీ తెలిసిందే. పోషకాల విషయానికి వస్తే వాటిల్లో విటమిన్లు, మినరల్స్ చాలా ముఖ్యమైనవి. మినరల్స్ మన శరీరంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. వాటిల్లో జింక్ అనేక జీవక్రియలను నిర్వహిస్తుంది. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా ఉండేందుకు జింక్ అవసరం అవుతుంది. అలాగే గాయాలు త్వరగా మానడానికి, మెదడు పనితీరుకు, చర్మం, శిరోజాలు ఆరోగ్యంగా ఉండేందుకు, కంటి చూపు కోసం కూడా జింక్ ఉపయోగపడుతుంది. అయితే మన శరీరంలో జింక్ లోపం ఉంటే పలు లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలను బట్టి జింక్ లోపం ఏర్పడిందని తెలుసుకుని జింక్ ఉండే ఆహారాలను తింటుంటే ఈ లోపం నుంచి బయట పడవచ్చు. అలాగే అనేక వ్యాధుల నుంచి బయట పడవచ్చు. జింక్ లోపం ఉంటే మన శరీరం మనకు ఎలాంటి సంకేతాలను ఇస్తుందంటే..

రోగ నిరోధక వ్యవస్థ..

మన శరీర రోగ నిరోధక వ్యవస్థ మెరుగ్గా పనిచేసేందుకు జింక్ అవసరం అవుతుంది. అయితే జింక్ లోపిస్తే రోగ నిరోధక వ్యవస్థ పనితీరు సరిగ్గా ఉండదు. దీంతో తరచూ ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. లేదా వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు వచ్చినా ఒక పట్టాన తగ్గవు. చాలా కాలం పాటు రోగాలు అలాగే ఉంటాయి. ముఖ్యంగా తరచూ దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తుంటాయి. అలాగే రోగ నిరోధక శక్తి తగ్గుతుంది. గాయాలు త్వరగా మానవు. పుండ్లు పడతాయి. ఈ లక్షణాలు కనిపిస్తుంటే జింక్ లోపం ఉందని అర్థం చేసుకోవాలి. అలాగే జింక్ లోపం వల్ల ఆకలి కూడా ఉండదు. మీకు అసలు ఆకలి సరిగ్గా లేకపోయినా కూడా జింక్ లోపంగానే భావించాలి. జింక్ లోపం వల్ల మన నాలుక రుచి చూసే శక్తిని, ముక్కు వాసన చూసే శక్తిని కోల్పోతాయి. దీంతో ఆహారం రుచిగా ఉండదు. అలాగే ఆకలిగా కూడా అనిపించదు.

చర్మం, శిరోజాలు..

జింక్ లోపం ఉంటే జుట్టు పలుచబడి చిట్లిపోతుంది. జుట్టు కుదుళ్లు, జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటే జింక్ అవసరం అవుతుంది. జింక్ లోపిస్తే జుట్టు సమస్యలు ఎక్కువవుతాయి. జుట్టు బాగా రాలిపోతుంది. అలాగే తలలో ఇన్‌ఫెక్షన్లు వస్తాయి. చుండ్రు ఏర్పడుతుంది. రాలుతున్న జుట్టు మళ్లీ రాదు. ఈ లక్షణాలన్ని జింక్ లోపాన్ని సూచిస్తాయి. అలాగే జింక్ లోపం వల్ల చర్మ సమస్యలు సైతం వస్తుంటాయి. ముఖ్యంగా చర్మంపై దురదలు ఏర్పడుతాయి. దద్దుర్లు వస్తుంటాయి. ముఖంపై మొటిమలు కూడా వస్తాయి. ఇతర చర్మ వ్యాధులు కూడా వస్తుంటాయి. ఇవన్నీ జింక్ లోపాన్ని సూచిస్తాయి.

జీర్ణ వ్యవస్థ..

మన జీర్ణ వ్యవస్థ పనితీరుకు జింక్ అవసరమే. అలాగే మెటబాలిజంను క్రమబద్ధీకరించేందుకు కూడా జింక్ ఉపయోగపడుతుంది. జింక్ లోపం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. ముఖ్యంగా తరచూ విరేచనాల బారిన పడుతుంటారు. కొందరికి మలబద్దకం కూడా ఉంటుంది. తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకోలేదు. మెదడు పనితీరుకు కూడా జింక్ పనిచేస్తుంది. జింక్ లోపిస్తే జ్ఞాపకశక్తి తగ్గుతుంది. దేనిపై కూడా దృష్టి పెట్టలేరు. ఏకాగ్రత తగ్గిపోతుంది. మానసికంగా అనారోగ్యంగా ఉన్నట్లు డల్‌గా ఫీలవుతారు. ఈ లక్షణాలన్నీ జింక్ లోపం వల్ల కనిపించేవే. ఈ లక్షణాలు ఎవరిలో అయినా ఉంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. జింక్ లోపిస్తే డాక్టర్లు ఇచ్చే మందులను వాడాలి. అలాగే జింక్ ఉండే ఆహారాలను తింటుంటే ఈ సమస్యల నుంచి బయట పడవచ్చు.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

## ఫిలిప్పీన్స్ మాజీ అధ్యక్షుడు అరెస్ట్



సత్యమేవజయతేబితెలంగాణఫిలిప్పీన్స్ మాజీ అధ్యక్షుడు రోడ్రిగో డ్యూటెర్టేను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలో 'డ్రగ్స్‌పై యుద్ధం' పేరుతో అనేక అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడడం వల్ల అనేక మంది యువత చనిపోయినట్లు ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (%×జజ%) వారెంట్ జారీ చేయడంతో మనీలాలో ఆయనను అదుపులోకి తీసుకున్నారు.

## పంచముఖి హనుమాన్ మందిరంలో వైభవంగా హనుమాన్ చాలీసా పారాయణం



సత్యమేవజయతేబితెలంగాణ జహీరాబాద్ దత్తగిరి కాలనీ పంచముఖ హనుమాన్ మందిరంలో వైభవంగా హనుమాన్ చాలీసా పారాయణం లో భాగంగా గణపతి మంత్రం గురు మంత్రం గౌరీ మంత్రం హనుమాన్ ప్రార్థన శ్రీరామ ప్రార్థన గాయత్రి మంత్రం మహా మృత్యుంజయ మంత్రం తో పాటు హనుమాన్ చాలీసా పారాయణం లింగాష్టకం ద్వాదశ జ్యోతిర్లింగ స్తోత్రం అష్టాదశ పీఠ స్తోత్రం భగవద్గీత శ్లోకాలు భజన హనుమాన్ శతనామావళి హారతి ఆ తర్వాత ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఆలయ మెంబర్ గోపాల్ రెడ్డి మహేశ్వర్ సార్, సోమప్ప సార్ శివశక్తి మండల అధ్యక్షులు వేంపల్లి సంగమేశ్వర్ శివశక్తి జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్యామ్ రావు కాలనీవాసులు పిల్లలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి అధ్యక్షులుతో పాటు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీమతి కొండా సురేఖ, వైద్యారోగ్య శాఖామంత్రి దామోదర్ రాజనర్సింహ మరియు నారాయణఖేడ్ ఎమ్మెల్యే






సత్యమేవజయతేబితెలంగాణహైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీమతి కొండా సురేఖ మరియు తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖామంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ మరియు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి బలం అని ప్రతి నాయకుడు కార్యకర్తలకు అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని టీపీసీసీ అధ్యక్షులు మరియు మంత్రులు సూచించారు ఈ సందర్భంగా మంత్రులు ఇరువురు స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న విషయాన్ని క్షేత్రస్థాయిలో గ్రామాల్లో ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు గ్రామస్థాయిలో ప్రతి వాడలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను సేకరించి తీసుకురావాలని కోరారు అసెంబ్లీ పూర్తి అవ్వగానే ఎస్డిఎఫ్ నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు.అభివృద్ధి కార్యక్రమాల పనులను కార్యకర్తలకే కేటాయించేలా ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జీలు చొరవ తీసుకోవాలని కోరారు కార్యకర్తలే పార్టీకి వెన్నుముకని ప్రతి నాయకుడు కార్యకర్తకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో తోడుండాలన్నారు రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కార్యకర్తలకు అవకాశాలు కల్పించి వారిని నాయకులను తయారు చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు నాయకులంతా కలిసికట్టుగా పనిచేసే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటుదామని వారు చెప్పారు

ఈ కార్యక్రమంలో వారితోపాటు మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనపల్లి హన్మంతు రావు, జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చంద్రశేఖర్,మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్, పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్,నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, తదితర జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా నాయకులు





సత్యమేవజయతేబినారాయణఖేడ్నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మంగళ వారం నాడు నారాయణఖేడ్ మండలం అల్లాపూర్ గ్రామపంచాయతి పరిధి లోని మల్ప రేగడి తండా నివాసి రాజుకు 24000/- రూపాయలు సిఎంఆర్ఎఫ్ చెక్కును మరియు సిర్గాపూర్ మండల పరిధిలోని ఖజాపూర్ గ్రామ పంచాయతీ చింతల్ల మల్లేశం గారి 18500/- రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులకి అందించిన వారి సోదరులు డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ సర్పంచ్ బ్రహ్మానందరెడ్డి, పిఎసియస్ వైస్ చైర్మెన్ అంజిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రాంకిషన్,హన్మన్న,జానీ పటేల్, నగేష్ రెడ్డి,రాంశెట్టి తదితరులు పాల్గొన్నారు

## సూర్యపేట జిల్లాలో నకిలీ డీఎస్పీ అరెస్ట్



సత్యమేవజయతేబితెలంగాణ సూర్యాపేట జిల్లా మఠంపల్లికి చెందిన బత్తుల శ్రీనివాస్ అనే వ్యక్తి డీఎస్పీగా చలామణి అవుతూ, పోలీసు, పౌరసరఫరాల శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానని యువత నుండి భారీగా డబ్బులు వసూలు చేశాడు కోదాడకి చెందిన యువతికి ఎస్ఐ ఉద్యోగం ఇప్పిస్తానని రూ.36 లక్షలు, కానిస్టేబుల్, జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇప్పిస్తానని ఆంధ్రప్రదేశ్ కు చెందిన యువత నుండి పెద్దఎత్తున డబ్బులు వసూలు చేశాడు అయితే సూర్యాపేట పట్టణంలోని శ్రీగ్రాండ్ హోటల్ యాజమాన్యం తమ హోటల్లో అనుమానాస్పద వ్యక్తి ఉన్నట్టు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, నిందితుడు పోలీసులకు పట్టుబడ్డాడు.

## భారీ స్కాం దిశగా శ్రీ చైతన్య కాలేజ్.పన్ను ఎగవేతకు శ్రీకారం




సత్యమేవజయతేబితెలంగాణదేశవ్యాప్తంగా శ్రీ చైతన్య కాలేజీలపై ఐటీ సోదాలు. ఏపీ, తెలంగాణతో పాటు ఢిల్లీ, ముంబై, బెంగళూరు చెన్నైలో సోదాలు. హైదరాబాద్ కేంద్రంగా నడుస్తున్న శ్రీచైతన్య విద్యాసంస్థలు. పెద్ద మొత్తంలో అక్రమ లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు గుర్తింపు ? విద్యార్థుల నుంచి నగదు రూపంలో డబ్బులు తీసుకొని ట్యాక్స్ చెల్లించకుండా ఎగవేసినట్లు ఆరోపణలు.విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా సాఫ్ట్వేర్ తయారు చేసుకొని లావాదేవీలు? ప్రభుత్వానికి కట్టే ట్యాక్స్ కోసం మరో సాఫ్ట్వేర్ ఏర్పాటు చేసుకున్న శ్రీ చైతన్య ? మాదాపూర్ లోని శ్రీ చైతన్య కాలేజ్ హెడ్ క్వార్టర్స్ లో కొనసాగుతున్న సోదాలు. ఆంధ్రప్రదేశ్ లో అయితే స్కూల్స్ బంద్ చేసి పరుగులు పెడుతున్న శ్రీ చైతన్య కాలేజ్ యాజమాన్యాలు ఎక్కడిక్కడ కంప్యూటర్ హార్డ్ డిస్కులు మాయం దేనికి సంకేతం పన్ను ఎగవేతకు శ్రీకారం చుట్టిన శ్రీ చైతన్య కళాశాల

## మార్చి 12వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు




సత్యమేవజయతేబితెలంగాణమార్చి 12వ తేదీన ఉదయం 11 గంటలకు అసెంబ్లీ హాలులో ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించనున్నారు.ఆ తర్వాత బీఏసీ సమావేశం ఉండనుంది. ఈసారి సభను ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై ఈ సమావేశంలో నిర్ణయిస్తారు. దీనిపై త్వరలో అధికారికంగా ప్రకటన వెలువడుతుంది. అయితే అసెంబ్లీ దగ్గర మూడంచెల భద్రత ఏర్పాట్లు మరియు నిరసనలు,ర్యాలీలు, ధర్నాలకు అనుమతి లేదన్న పోలీసులు.

### ప్రణయ్ హత్య కేసులో తీర్పుపై స్పందించిన అమృత

### ఈ కేసులో న్యాయం జరిగిందన్న అమృత

### పరువు పేరిట చేసే దురాగతాలు ఈ తీర్పుతో తగ్గుముఖం పడతాయని ఆకాంక్ష

### తాను ఎలాంటి మీడియా సమావేశాలు నిర్వహించలేనని వెల్లడి

ప్రణయ్ హత్య కేసులో తీర్పుపై అమృత స్పందించారు. 2018లో తెలుగు రాష్ట్రాల్లో ప్రణయ్ హత్య కేసు సంచలనం సృష్టించింది. ఈ కేసులో ఏ-2 నిందితుడికి మరణ శిక్ష, మిగతా నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు తీర్పును వెలువరించింది. ఈ తీర్పుపై అమృత స్పందించారు. ఈ మేరకు ఆమె సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టారు. ఈ కేసులో న్యాయం జరిగిందని, పరువు పేరిట చేసే దురాగతాలు ఈ తీర్పుతో అయినా తగ్గుముఖం పడతాయని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.తన నిరీక్షణ ముగిసిందని, న్యాయం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం తన హృదయం భావోద్వేగాలతో నిండిపోయిందని రాసుకొచ్చారు. తనకు అండగా నిలిచిన పోలీసు శాఖ, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, మీడియా సిబ్బందికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజాసంస్కృతిని పెంపొందించే సాహిత్యం రావాలి



'సంస్కృతి' అంటే ఒక ఒక జాతి జీవన విధానం. ఇంగ్లీషులో సంస్కృతిని 'కల్చర్' అంటారు. కల్చర్ (సంస్కృతి) లాటిన్ పదం కల్చుర లేదా కొలెరె నుంచి వచ్చింది. దీని అర్థం 'సాగు'. కోలెరె అనే పదం అర్థం 'పండించడం'. దీనిని బట్టి ఈ పదాలు వ్యవసాయం చేయడం నుంచి ఉద్భవించాయని తెలుస్తుంది. ఒక సమాజంలో ఉన్న పద్ధతులు, నిర్మాణాలు, వ్యవస్థలు ఆ సమాజం యొక్క సంస్కృతిని సూచిస్తాయి. మధ్య యుగాల్లో సంస్కృతి అంటే భూమిని సాగు చేసే విధానం. పునరుజ్జీవనోద్యమంలో 'పండించిన' మనిషి వికాసంగా మారింది. అవి సాహిత్యం, లలిత కళలకు సంబంధించినదిగా మారింది. 19వ శతాబ్దంలో, సంస్కృతిలో మంచి, మర్యాదలు, ఆచారాలు కలిశాయి. ఇప్పుడు సంస్కృతిలో విలువలు, నమ్మకాలు, భాష, సమాచార వ్యవస్థలు కూడా వచ్చి చేరాయి. సంస్కృతి డైనమిక్‌గా ఉంటుంది. అంటే సంస్కృతిలోని అంశాలు రూపాంతరం చెందుతాయని అర్థం. అవి ఇతర సంస్కృతుల ప్రభావానికి లోనవుతాయి కూడా. సంస్కృత భాషలో 'సంస్కృతి' అంటే 'సంస్కరణ చెందిన విషయం' అని అర్థం. సంస్కరణకు అర్థం చెడులో ఎంతో కొంత తగ్గించడం. ఆచారాలలో జరుగుతున్న చెడు పద్ధతులను కొంత మంచి మార్పు చేయాలని భావించేవారు సంస్కర్తలు. బ్రిటన్‌కు చెందిన ఎడ్వర్డ్ టైలర్ ప్రకారం సమాజంలో మానవులు అలవర్చుకున్న జ్ఞానమూ, నమ్మకాలూ, కళలూ, నీతులూ, చట్టాలూ, ఆచారాలు, అలవాట్లు, నైపుణ్యం, అవకాశం – ఈ విషయాలన్నింటినీ కలుపుకుని, ఆ సమాజం 'సంస్కృతి'గా నిర్వచించారు. టైలర్ దృష్టిలో సమాజం 'వర్గాల సమాజం' కాదు. వర్గభేదాల సంగతి అతనికి తెలియదు. యునెస్కో ప్రకారం ఒక సమాజానికి లేదా సమూహానికి చెందిన ప్రత్యేకమైన ఆధ్యాత్మిక, లౌకిక, వైజ్ఞానిక, భావోద్వేగ అంశాలు ఆ సమాజపు సంస్కృతి అవుతాయి. ఒక సమాజం చేసిన, వాడిన పరికరాలు, నిర్మించిన కట్టడాలు, వారి సంగీతం, కళ, ఆహారం, శిల్పం, చిత్రం, నాటకం, నాట్యం, సినిమా – ఇలా సమాజపు జీవన విధానం ఆ సమాజపు సంస్కృతి అంటాం. ఒక సమాజంలో ఉన్న వస్తు వినియోగం, సంపన్నత, జానపద వ్యవహారాలు కూడా సంస్కృతిగా భావింపబడతాయి. వస్తువుల వినియోగమే కాకుండా ఆనాటి ఉత్పత్తి విధానం, వాటిని గురించిన దృక్పథం, సమాజంలో ఆ వస్తువులతోపాటు పెనవేసుకొని పోయిన సంబంధాలు, ఆచారాలు కూడా సంస్కృతి లోనివే. కనుక కళలు, విజ్ఞానం, నైతికత కూడా సంస్కతి కిందకు వస్తాయి. ప్రపంచీకరణలో భారతీయ సంస్కృతి శరవేగంగా మార్పులు చెందుతోంది. ఏ జాతి సంస్కృతి అయినా ... దేని విశిష్టత దానిదే. కొందరు తమకు నచ్చిన కొన్ని అంశాలను ప్రమాణంగా పెట్టుకొని ఒక సంస్కృతి కంటే మరొక సంస్కతి గొప్పదని తీర్మానిస్తుంటారు. ఇది సరైన దృక్పథం కాదు. కవి బాలగంగాధర తిలక్ అన్నట్టు– 'యుగయుగానికి స్వభావం మారుతుంది/ అగుపించని ప్రభావాలకు లొంగుతుంది/ ఏ దేశ సంస్కృతి అయినా ఏనాడూ కాదొక స్థిరబిందువు / నైక నదీనదాలు అదృశ్యంగా కలిసిన అంతస్సింధువు'. ఉత్పత్తిక్రమం, ఉత్పత్తి సంబంధాలు సమాజ స్వరూపాన్ని నిర్ణయిస్తాయని మార్క్సిస్టులు భావిస్తారు. సమాజంలో ఉత్పత్తిదారుల అవసరాలకు సరిపడా సంపద మిగిలితే అది సంస్కృతి నిర్మాణానికి, పెంపుదలకూ మూలమవుతుంది. ఆయా కాలాల్లో అలాంటి మిగులు ఉత్పత్తి ఉండబట్టే చైనాగోడ, ఈజిప్టు పిరమిడ్లూ నిర్మించటం సాధ్యమైంది. మిగులు ఉత్పత్తిని చేజిక్కించుకున్న పాలకుల సంస్కృతే పాలితుల సంస్కృతిగా ప్రచారంలోకి రావటం చరిత్రలో చాలాసార్లు జరిగింది. చరిత్రలో భాగమే సంస్కృతి. సంస్కృతి నీడలా దానిని వెన్నంటి వుంటుంది. సంస్కృతికి సామ్రాజ్యవాదానికి గల గాఢమైన సంబంధాన్ని ఎడ్వర్డ్ డబ్ల్యు సెయిర్ కల్చర్ అండ్ ఇంపీరియలిజం అనే పుస్తకంలో విపులంగా చర్చించారు. ఆయన కొలంబియా విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు తులనాత్మక సాహిత్యాలను బోధించే ప్రొఫెసర్. సంస్కృతిలో రెండు అంశాలు ప్రాధాన్యం వహిస్తాయని ఆయన అంటారు. కళలు, రాజకీయ, ఆర్థిక, సామాజిక విభాగాల్లో సమాజం సాధించిన అభివృద్ధి మొదటి అంశమైతే, రెండవది మానవుల అభిరుచి సున్నితమైన విషయాల్లో పెంపొందటం. కక్షలు కార్పణ్యాలతో నిండిపోయిన సమాజంలో సుఖశాంతుల్ని నెలకొల్పటం, సరైన సామాజిక అభిరుచుల్ని పెంపొందించటమే సంస్కృతిగా మేథ్యూ ఆర్నాల్డ్ భావించాడు. సామ్రాజ్యవాదం ఇప్పుడు 'సబాల్టరన్ స్టడీస్'ను ప్రోత్సహించటం పేరిట వివిధ జాతులు తమ మూలాలను అన్వేషించి, తెలుసుకొని, తమ జాతుల ఐడెంటిటిని నిలబెట్టుకోవాలని ప్రచారం చేస్తున్నది. ప్రపంచాన్ని చీలదీసే ప్రయత్నంలో అపారమైన నిధుల్ని కుమ్మరిస్తోంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నిధులు యువతరాన్ని ఎక్కువగానే ఆకట్టుకుంటున్నాయి. దీనివల్లే నేడు అనేక అస్థిత్వ వాదాలు పుట్టుకొచ్చాయి. నూరేళ్ల సామ్రాజ్యవాదం తన సంక్షోభాన్నుంచి బయటపడటానికి ప్రపంచీకరణ ప్రక్రియను ప్రారంభిస్తే అది ఢిల్లీ నుండి పల్లె వరకు పేద, మధ్య తరగతి ప్రజానీకాన్నేకాక, భౌతిక విలాసాల్లో బతికేస్తున్న సంపన్న వర్గాల్లో కూడా మనశ్శాంతి లేని సాంస్కృతిక సంక్షోభాన్ని సృష్టించింది. టీవీ సీరియళ్ల నిండా కోటీశ్వరుల కుటుంబాలే దర్శనమిస్తాయి. అవి ఎప్పుడూ పగతో, ప్రతీకారంతో, పోటీ, ఈర్ష్యాసూయలతో, పచ్చి స్వార్థంతో రగిలిపోతూ వుంటాయి. మౌఢ్యాలతో మునిగితేలుతుంటాయి. భయంకరమైన కుళ్లు సంస్కృతిని దేశమంతా వెదజల్లుతుంటాయి. కాకుంటే దాని ప్రభావం నుంచి బయటపడాలంటే 'ప్రపంచీకరణ' విలువలను తిరస్కరించే ప్రత్యామ్నాయ సంస్కృతికే సాధ్యపడుతుంది. ఒక కవి ప్రస్తుత పరిస్థితుల్ని ఇలా చెపుతాడు : 'వేల మైళ్ల దూరంలో మనిషికి మనిషికీ మధ్య ఇంటర్నెట్/ ఒకే గదిలో మనసుకూ మనసుకూ మధ్య వేల మైళ్లు'. ఇదీ నేటి వర్తమాన సంస్కృతి ! గ్రామాల్లో, పట్టణాల్లో, పేద, మధ్య తరగతి ప్రజల జీవితాల్లో ప్రపంచీకరణ సంస్కృతి వెలుగులు నింపిందా, చీకట్లు పంచిందా చర్చించుకుంటేగానీ మనమెక్కడ ఉన్నామో అర్థం కాదు. మానవీయ విలువలైన కరుణ, దయ, జాలి, సాటి మానవుల పట్ల సానుభూతి, సంఘీభావం పెరిగాయా, తరిగాయా ఆలోచించాలి. కుటుంబ జీవితంలో భార్యభర్తల మధ్య, అత్తాకోడళ్ళ మధ్య, తల్లితండ్రులు బిడ్డల మధ్య సంబంధాల్ని ఏ విలువలు నడిపిస్తున్నాయో అవి కుటుంబ సౌఖ్యాన్ని పెంపొందిస్తున్నాయో లేదో పరిశీలించాలి. భాష అనేది సంస్కృతిలో ఒక ముఖ్యమైన అంశం. తమ తమ భావోద్వేగాలను ప్రజలు తమ మాతృభాషలోనే మనస్ఫూర్తిగా ఇతరులకు తెలియ చేయగలుగుతారు. వీటిని పరాయి భాషలో అంత శక్తివంతంగా వ్యక్తీకరించలేరు. కెన్యా రచయిత గూగీవా థియాంగో చెప్పినట్లు తుపాకీ శరీరాన్ని వశపరుచుకుంటుంది. భాష ఆత్మను వశపరచుకుంటుంది. ఇది మనభాషా సంస్కృతుల పరాయీకరణ గురించి తెలుపుతుంది. ఉదాహరణకు మమ్మీ, డాడీ, ఆంటీ, అంకుల్ అనేవి పరాయి భాషా పదాలు. అమ్మా, నాన్న అనే పదాలకున్న శక్తి మమ్మీ, డాడీలలో ఉండదు. అవి కేవలం పిలుపులుగానే ఉంటాయి. పెద్దమ్మ, చిన్నమ్మ, పిన్ని, బుల్లెమ్మ, అత్త, మేనత్త అన్న రకరకాల బంధుత్వాలకు తెలుగులో విడివిడిగా పదాలుండగా ఇంగ్లీషులో 'ఆంటీ' అనే పదం ఒక్కటే ఉంది. పెదనాన్న, బాబాయి. చిన్నాన్న, మామ, మేనమామలకు బదులుగా ఇంగ్లీషులో అంకుల్ అనే పదం ఒక్కటే ఉంది. ఫలితంగా ఆ ఇంగ్లీషు పదాలు వాడుతున్న సందర్భంలో భావం ఖచ్చితంగా వ్యక్తీకరింపబడదు. ఆంటీ, అంకుళ్ళ సంతానమంతా ఇంగ్లీషులో 'కజిన్స్' అవుతారు. తెలుగులో అయితే అన్న, తమ్ముడు, అక్క, చెల్లెలు, వదిన, మరదలు, భావ, బావమరిది ఇలా బహుముఖం గా ఉంటాయి. ఇది బంధు సంబంధాల్లో ఎక్కువ ఖచ్చితత్వాన్ని తెలుపుతుంది. 'ఆంటీ', 'అంకుల్' పిలుపుల్లో ఈ ఖచ్చితత్వం లేక, మన సంబంధాలు పరాయీకరణ చెందుతాయి.

అభ్యుదయవాదులు సమాజ ప్రయోజనం కోసం కళారూపాల్ని, సాహిత్యాన్ని ఉపయోగించాలని అన్నప్పుడు... సంప్రదాయవాదులు దాన్ని ప్రచారం కోసం చేస్తున్న కళలుగా చిత్రిస్తుంటారు. వందల సంవత్సరాలుగా కుప్పలు తెప్పలుగా వచ్చిన భక్తి సాహిత్యం కూడా భక్తి ప్రచారమే. భాగవతం వైష్ణవ మత ప్రచారం కోసమైతే, బసవ పురాణం శైవమత ప్రచారం కోసం రాశారు. బైబిలు క్రైస్తవ మత ప్రచారం కోసమైతే, ఖురాన్ ఇస్లాం మతం ప్రచారం కోసం రాశారు. అందువల్ల అభ్యుదయకరమైన మానవీయ సంస్కృతి నుంచి పెంపొందించే సాహిత్యాన్ని ప్రచారసాహిత్యమని కొట్టి పారేయడం సరైంది కాదు. సాహిత్యంలో, సినిమాల్లో అశ్లీల, భయానక అద్భుత ఘటనలు చొప్పించి ధనార్జన చేయడంతో పాటు వాటిని అపురూప కళాసృష్టిగా చలామణీ చేయడం నిత్యమూ గమనిస్తున్నాం. అలాంటప్పుడు సమాజశ్రేయస్సు కోసం, ఒక ఉన్నతమైన సమసమాజం కోసం సాహిత్య సృష్టి, కళా ప్రదర్శనలు దోహదపడితే వాటిని స్వాగతించాలి. మరింతగా విస్తృతపరచాలి. పెట్టుబడిదారీ సమాజంలో కళల్ని 'మార్కెట్' సంస్కృతిలోకి లాగేస్తున్నారు. సినీరంగ ప్రముఖులంతా కళాకారులే. కానీ వారు తమ రంగాన్ని 'వ్యాపారం'గా, 'పరిశ్రమ'గా గర్వంగా చెప్పుకుంటారు. ఆటలు కూడా (ఉదా. క్రికెట్, టెన్నిస్) వ్యాపారంగానే మారిపోయాయి. వ్యాపార సంస్థలకు ప్రచార సాధనాలు అయిపోయాయి. పెద్ద పెద్ద కంపెనీలు మహిళల సౌందర్యాన్ని వస్తువుల అమ్మకానికి వినియోగించుకుంటు న్నాయి. అందాల పోటీల నిర్వహణ వెనుక వున్నది కూడా ఈ వ్యాపార సంస్కృతే. కాబట్టి ఏ పదజాలం వెనుక ఎలాంటి భావజాలం దాగుందో గ్రహించాలి. ప్రచారకళల పేరుతో ప్రజాకళల్ని తక్కువ చేసే సంస్కృతిని వ్యతిరేకించాలి. అదే సందర్భంలో శిల్పనైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా ప్రజాకళలను పదును పెట్టుకోవాలి. ఫ్రెంచ్ సామాజిక శాస్త్రవేత్త పియర్ బోర్డియు ప్ర కారం ... 'విద్య ఆధిపత్య తరగతి సంస్కృతిని శాశ్వతం చేస్తుంది'. దీన్నే అతను 'సాంస్కృతిక పునరుత్పత్తి' అన్నాడు. మన సమాజంలో ఆధిపత్య వర్గాల సంస్కృతి, లింగ అసమానత, ఇతర సామాజిక సంస్కృతి లక్షణాలు యువతరాలనికి బదిలీ చేయబడుతుంటాయి. దీన్ని గుర్తించి సరైన ప్రజా సంస్కృతి వ్యాప్తికి సాహిత్యకారులు, అభ్యుదయవాదులు కృషి చేయాలి

## వేకువ పిట్ట



నాయన ఎప్పుడు లేచిండో
దంతావధానం కానిచ్చాడు
నులక మంచం గుడిసెకు ఆంచాడు.
నాగలి నాయన భుజం మీద ఎక్కి కూర్చింది
తలకి తలపాగా వేకువ పిట్టకు శ్రీరామ రక్ష
రాళ్ళు రప్పలు ముళ్ల కంపలు ఎదురైనా
తొక్కుకు పోతున్నాడు.
గాయాలైన రక్తం కారుతున్నా
బాధ మెలిపెడుతున్నా
అడుగుల సవ్వడి ఆగదు
చేనుగట్టు మీద పాదం మోపేవరకు.
బురద పూల కోసం
చెమట చుక్కల సేద్యం చేస్తాడు
వెన్నెముక అరిగే వరకు
పాటు పడతాడు.
విల్లు విరిచిన బాణం తానౌతాడు
చీడపీడలు అరికడతాడు
పసిడి రాసులు
కళ్ల చూడాలి అనుకుంటాడు.
అతివృష్టి అనావృష్టి రక్కసులు
పిలవని పేరంటాలు
నాయన పాలిట రాక్షస పుండ్లు.
యుద్ధ క్షేత్రంలో గెలిచినా
మద్దతు ధర దొరకదు
అప్పుల ఊబిలో
కూరుకపోక తప్పదంలా
వ్యవసాయం ఎక్కిరించక మానదంలా.

## భూమిని మాటాడనివ్వు ..

మనమింకా బతికే వున్నామా ?
ఇదేదో భేతాళుని
భుజాన వేలాడే రాజు ప్రశ్న కాదు
వాదనలు ముగిసిన వేళ
వాడొక్క మాటతో ఫుల్ స్టాప్
పెట్టేసే వేళ
అటూ ఇటూగా సరిపెట్టుకుంటే
నువ్వూ నేనూ కోల్పోయేదేమీ లేదు
వాడి తుపాకీ మొన ముందు
వారి మానం ఛిద్రమైన వేళ
కోర్టుల ముందు
నగంగా నిలబడిన
తల్లులను వంచించిన
నీ న్యాయం
నీకు నైతిక విజయమా?
కోల్పోయిన మానానికి
కళ్ళు లేని న్యాయం
ధర కడుతుందా?
తాను రుజువు చేయలేని
ఆ పదముగ్గురినీ
వాకపల్లిలో నిలబెడితే
న్యాయమేదో బిగ్గరగా
వినబడేది కదా?
పదారేళ్ళ నీ విచారణకు
తమ కొంగు చివర
కట్టుకున్న దమిడీ బిళ్ళ

# యాసభాషల సమాహారం వ్యాకరణం

**యాసభాషల సమాహారం వ్యాకరణం 'సామాన్యుడు మాట్లాడే భాషలో ఏయే క్రమాలను పాటిస్తున్నాడో, వాక్యాలను ఎన్ని రకాలుగా నిర్మిస్తున్నాడో గమనించి సూత్రీకరించే 'వ్యాకరణం' కావాలి. ఈ సూత్రీకరణ ఇవాళ మనం మాత్రమే చేసుకుంటున్నది కాదు. వ్యాకరణాన్ని వృద్ధి చేసేది భాషా శాస్త్రవేత్తలు కారు. 'సామాన్యుడు మాట్లాడే భాషలో ఏయే క్రమాలను పాటిస్తున్నాడో, వాక్యాలను ఎన్ని రకాలుగా నిర్మిస్తున్నాడో గమనించి సూత్రీకరించే 'వ్యాకరణం' కావాలి. ఈ సూత్రీకరణ ఇవాళ మనం మాత్రమే చేసుకుంటున్నది కాదు. వ్యాకరణాన్ని వృద్ధి చేసేది భాషా శాస్త్రవేత్తలు కారు. భాషా సాహిత్యాలు బోధించే అధ్యాపకులూ కారు. పైగా కుహనా భాషా శాస్త్రవేత్తలు, రచయితలు కొందరు అసలు వ్యాకరణమే లేదని బుకాయించవచ్చు.**

లేదా ఏదో మెలిక పెట్టి ఉన్న వ్యాకరణాలకు సరైన ప్రచారం చేయనీయకుండా, విలువ తగ్గేలా అడ్డు పడుతుండవచ్చు. వారి భ్రమలను సమాజంపై రుద్దే ప్రయత్నమూ చేయవచ్చు. ఇలా కుయుక్తులు పన్నేవారు 'వ్యాకరణం' రాయబోయి విఫలమైనవారై ఉండాల'ని ఆధునిక ఆంగ్ల వ్యాకరణ వేత్త ప్రొఫెసర్ హాలడే క్కాణించారు.

ఓ పరదేశీయుడు మన మధ్యలోకి వచ్చి తన అనుభవాలను గుదిగుచ్చి చెప్పగా.. ఎందరికి జ్ఞానోదయం కలిగిందన్నది ప్రశ్నార్థకమే! కానీ, మన తెలుగు గడ్డ మీద ఇదే వాస్తవం నాలుగు దశాబ్దాలుగా జరుగుతున్నా నేటికీ మన విశ్లేషకులు సరిగ్గా స్పందించకపోవడం ఎంత దారుణం?

నిజమైన విద్వాంసుని దార్శనికత అన్ని కాలాల్లోనూ, విపత్కర పరిస్థితుల్లోనూ చెక్కుచెదరక నిలిచి ఉంటుంది. దీన్నే 'అమోఘం', 'ఆచంద్రార్కం' అని మన పెద్దలంటారు. అలాంటి అమోఘమైన 'వ్యావహారిక భాషా వ్యాకరణాన్ని శేముషి వ్మాయ మహాధ్యక్ష డాక్టర్ వడ్లమూడి గోపాల కృష్ణయ్య ఎంతో దార్శనికతతో తెలుగు జాతికోసం రచించారు. ఇప్పుడు యాసా ప్రయుక్త రాష్ట్రాలుగా వేరైన తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లోని తెలుగు భాష చదివే విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నది అతిశయోక్తి కాదు!వడ్లమూడి గోపాలకృష్ణయ్య తన 28వ ఏట అంటే 1956–57 మధ్యకాలంలో ఉమ్మడి ఏపీలోని 23 జిల్లాల్లోనూ తిరిగి, యాస భాషలన్నిటినీ క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. 1474 వాడుక భాషా సూత్రాల తో వ్యాకరణ గ్రంథం రచించారు. ఈ గ్రంథంలో పది (1.సంజ్ఞా పరిచ్ఛేదం, 2.సంధి పరిచ్ఛేదం, 3.శబ్ద పరిచ్ఛేదం, 4.కారక పరిచ్ఛేదం, 5.సమాస పరిచ్ఛేదం, 6.తద్ధిత పరిచ్ఛేదం, 7.క్రియాపరిచ్ఛేదం. 8.కృదంత పరిచ్ఛేదం, 9.వాక్యపరిచ్ఛేదం. 10.ప్రకీర్ణక పరిచ్ఛే దం) సూత్రాలను విపులీకరించారు. విశేషమేమం టే 'వక్ష్య మాణ విధి' చేత పదశబ్ద విభజన చేసి అనేక తెలంగాణ, ఆంధ్ర పదాలకు సూత్రాలు రచించారు. ఇదే ఆయన విశేష కృషికి తార్కాణమైంది.


సూత్రాలు ఎలా ఉన్నాయంటే?

వాడుక భాషా వ్యాకరణ గ్రంథంలోని సూత్రాలను కొన్నింటిని ఇక్కడ విపులీకరించాల్సి ఉన్నది. మన ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ చలామణిలో ఉన్నది 'రాజు శబ్దం', 'సంజ్ఞా పరిచ్ఛేదం' ప్రకారం 'దంత్యయుక్తం రాజు శబ్దం' అని వడ్లమూడి వారు సూత్రీకరించి.. రాజు శబ్దం సంస్కృత సమమే అయినా ఇకారాంతం కాకపోయినా దానికి పరంలో బహువచనం లేకపోయినా దంత్యయుక్తంగా కనిపిస్తున్నదని తాత్పర్యమిచ్చారు. ఉదాహరణగా 'రాజు–రాజులు–రాజును–రాజు చేత–రాజుకు' అన్న శబ్దాలిచ్చారు. ఇలాంటి అన్యభాషా పదాలెన్నో మన భాషలో లీనమైపోవడం వల్ల ప్రామాణికత ప్రాధాన్యాలు తగ్గే అవకాశం లేదు.

'నవలాదులు' గురించి వచ్చే ప్రస్తావనలో%ొా%'దేశ్యా లైన నవలాదుల తుది దీర్ఘానికి హ్రస్వ అరుదుగా వస్తుంది' అని సూత్రం చెప్పారు. ఇందులో 'నవలా %--% నవల –నేజా – నేజ –లకోరీ –లకోరి – తేజీ -- తేజి' మొదలైనవి నవలాదులుగా విపులీకరించారు ఆయన.

'ఆనికి 'క' కారానికి ద్విత్వం విభాష' అన్న సూత్రరీత్యా 'ఆనికి– అనిక్కి' అంటూ వడ్లమూడి ఉభయ యాసా శబ్దాలకూ సమపీఠం చూపారు.

'పెండ్లి'–'పెళ్ళి' శబ్దాలకు రెండు వేర్వేరుగా చక్కని సూత్రాలు కట్టారు. తొలుత తెలంగాణలో చలామణి అయ్యే 'పెండ్లి' శబ్దాన్ని గమనిస్తే %ొా% 'బహువచన పరమైతే 'పెండ్లి' శబ్దానికి బిందు పూర్వక 'డు' వర్ణం ఆగమంగా వస్తుంది' అని సూత్రీకరించారు. పెండ్లిండులు %--% ఉత్వలోపం పెండిండ్లు–డాకు 'ళా' దేశం బిందులోపం –పెండ్లిళ్లు %--% పెండిండ్లతో %--% పెండ్లిళ్లతో %--% పెండ్లిండ్లలో %--% పెండ్లిళ్లలో– అని వివరణిచ్చారు.




ఆంధ్ర యాసలో వచ్చే 'పెళ్ళి' శబ్దాన్ని తీసుకుం టే– 'పెండ్లి డాకు 'ళా' దేశం విభాష' అని సూత్రీకరించి, పెండ్లి–పెళ్ళి–'ళా' దేశావస్థలో బిందులోపం నిత్యం–పెళ్లిళ్లుగా చూపారు. ఇక్కడ ప్రస్తుత పరిస్థితుల ప్రకారం 'పెళ్ళిళ్ళు' శబ్దం మాత్రం ఉభయ యాసభాషల్లోనూ ప్రబలంగా నాటుకుపోయి ఉందన్నది గమనార్హం.

నుడుల గురించి వచ్చే ప్రస్తావనలో%ొా% 'కొన్ని నుడుల ఆది మధ్య మాంతాల అత్వానికి ఇత్వం బహుళంగా వస్తుంది' అని సూత్రం చెప్పారాయన. ఈ సూత్ర రీత్యా

ఆది:–దబ్బడ–దిబ్బడ–టంగణా–టింగణా, మధ్య:–తడక–తడిక–నరయు–నరియు–నెరయు–నెరియు,

అంతం:–చిన్న–చిన్ని–పోలిక–పోలికి. మరి కొన్ని నుడులకు మధ్యమాంతాల్లో అత్వానికి ఉత్వం బహుళంగా వస్తుందని సూత్రీకరించారు..

మధ్య: –నడచు–నడుచు–నడవడి–నడువడి–చదను–చదును., చలవ–చలువ–నలగు–నలుగు అంటూ పద వ్యుత్పత్తి భేదాలు చూపారు.

'కొన్ని పదాది మధ్యమాల్లో అత్వానికి ఎత్వం బహుళం' అన్న మరో సూత్రంలో%ొా% ఉదాహరణగా

ఆది:–గడ–గెడ–గడ్డ–గెడ్డ–గంతులు–గెంతులు, –నమిలి–నెమిలి–మట్టె–మెట్టె, మయివడి–మెయివడి–రక్కొను–రెక్కొను పదాలిచ్చారు.

'కొన్నిచోట్ల పదాది మధ్యమాంతాల్లో ఇత్వానికి ఉత్వం బహుళం' అని సూత్రం చెప్పి, ఆది పదం ఉదాహరణగా.. ఇసుళ్లు–ఉసుళ్లు–ఇసుక– ఉసుక' అని వివరించారు.

మధ్య: –మొగిలి–మొగులు–మొయిలు–మొయులు–అరిది–అరుదు.. అలికిడి–అలుకుడు–కానిక–కానుక–కుత్తిక–కుత్తుక, నాలిక– నాలుక–పిచ్చిక–పిచ్చుక అని పేర్కొన్నారు.

అందున వర్ణకాలకు ఒకానొకచోట ఉంచి ఉండులు అను ప్రయుక్తాలౌతున్నాయన్న సూత్రంలో.. నాకలోకం నందుంచి –నాకలోకం నందుండి %--% నడాననుంచి %--% నడాన నుండి, నడాన్నుంచి– నడాన్నుండి మొదలైన శబ్దాలు ప్రయుక్తాలవుతున్నాయని చూపారు.

'త్రికాదుల మీది కడ శబ్దం 'క' వర్ణానికి లోపం పూర్వ హ్రస్వానికి దీర్ఘం బహుళం' అన్న సూత్రం కింద%ొా% అ–కడ–ఆడ–అక్కడ, ఈ–కడ–ఈడ–ఇక్కడ, ఏ– కడ–ఏడ–ఎక్కడ, ఆది శబ్దం చేత–పెందల–కడ–పెందలాడ–పెందలకడబీ తల–కడ–తలాడ–తలగడ ఇత్యాదులు గ్రాహ్యాలుగా వడ్లమూడి చూపారు.

'అద్విరుక్తాలైన తడవాదులు ప్రాయికంగా సంఖ్యా పూర్వకాలవుతాయి' అన్న సూత్రంలో..ఒకతడవ–రెండు తడవలు మొదలైనవి ప్రయుక్తాలవుతాయి.

ఇక్కడ తడవ–తూరి–తేప–సారి–మారు ఇత్యాదులు ఉభయ యాసల్లో నూ 'తడవాదులుగా' వడ్లమూడి పేర్కొన్నారు.

# దోపిడీ రహిత సమాజం కోసం.. పునరంకితమవుదాం


**వందేళ్ల కిందట మన దేశంలో మొట్టమొదటిసారిగా మే డే జరుపుకున్నాం. 1923లో మే డే సందర్భంగా మద్రాస్ మెరీనా బీచ్‌లో కామ్రేడ్ సింగరవేలు ఎర్రజెండా ఆవిష్కరించారు. అయితే నేడు మన కార్మిక వర్గం తిరిగి బ్రిటిష్ వలస పాలన నాటి పరిస్థితులలోకి నెట్టివేయబడుతోంది. ఎనిమిది గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల స్వేచ్ఛాధీనం కోసం చేసిన పోరాటానికి చిహ్నం మేడే. కార్మిక వర్గ పోరాటాలు, త్యాగాల ఫలితంగానే 8 గంటల పని విధానం ఏర్పడింది. గరిష్టంగా రోజుకి 8 గంటల పని, వారానికి 48 గంటల పని వుండాలని 1919లో జరిగిన ఐఎల్‌ఓ (అంతర్జాతీయ కార్మిక సంస్థ) మొదటి సమావేశం నిర్ణయించింది. అంతేగాదు, కార్మికులు వర్గపోరాటం ద్వారా మాత్రమే మెరుగైన పని పరిస్థితులను సాధించుకోగలిగారు. సంఘాన్ని ఏర్పాటుచేసుకునే హక్కు, సమ్మె చేసే హక్కు కూడా వారు పొందగలిగారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే 1948లో ఫ్యాక్టరీల చట్టం రూపొందించబడింది. స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా పాల్గొన్న కార్మికవర్గ ఆకాంక్షలు కొంతమేరకు ప్రతిబింబించేలా పని గంటలకు సంబంధించిన కొన్ని సెక్షన్లను ఈ చట్టంలో పొందుపరిచారు. అయితే, పెట్టుబడిదారుల లాభాల పెంపుకోసం ఏర్పడిన నయా ఉదారవాద పాలనలో పని గంటలను పెంచడం ద్వారా, వారు కష్టపడి సాధించుకున్న హక్కులపై దాడి చేయడం ద్వారా కార్మికులను దోచుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి.**

మోడీ ప్రభుత్వం ఆమోదించిన నాలుగు లేబర్ కోడ్లలో ఒకటైన ఉపాధి భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితులకు సంబంధించిన నిబంధనల విషయమై సంస్థలకు మినహాయింపునిచ్చే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఇస్తున్నది. ఆ వెంటనే పలు రాష్ట్ర ప్రభుత్వాలు పని గంటలను 8 నుంచి 12కు పెంచుతూ ఫ్యాక్టరీ చట్టాన్ని సవరించాయి. అయితే కార్మికుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో వాటిలో కొన్ని రాష్ట్రాలు వెనక్కి తగ్గాయి. ఈ క్రమంలోనే బిజెపి పాలనలో వున్న కర్ణాటక, డిఎంకె నాయకత్వంలోని తమిళనాడు ప్రభుత్వం కార్మికుల పనిగంటలను పెంచేలా ఫ్యాక్టరీల చట్టాన్ని సవరించాయి. కార్మిక సంఘాలతో పాటు పాలక డిఎంకె మిత్రపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో తమిళనాడు ముఖ్యమంత్రి బిల్లును నిలిపివేస్తున్నట్టు ప్రకటించాల్సి వచ్చింది. కార్మికుడి నుంచి మరింత శ్రమను పిండుకోవాలన్నా, యజమాని లాభాలను మరింత పెంచుకోవాలన్నా పని గంటల పెంపు ముఖ్య సాధనంగా ఉపయోగపడుతుందన్నది తెలిసిన విషయమే.ద్రవ్యోల్బణం పెరిగిపోతోంటే మరీ ముఖ్యంగా ఆహారం, చమురు ధరలు పెరిగిపోతోంటే...అమెరికా, బ్రిటన్, అనేక యూరోపియన్ యూనియన్ దేశాలలో నిజవేతనాలు పడిపోతున్నాయి. బ్రిటన్‌లో జీవన ప్రమాణాలు 2022లో దారుణంగా పడిపోయాయి. భారత పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 2022-23 ఆర్థిక సర్వే ప్రకారం గత రెండేళ్లలో సుమారు 36.5 కోట్ల మంది గ్రామీణ కార్మికుల నిజవేతనాలు స్తబ్దుగా వున్నాయి. 2014-15 నుంచి 2021-22 మధ్య నిజ వేతనాల వృద్ధి రేటు ఏడాదికి ఒక్క శాతం కంటే తక్కువగా నమోదైంది.

ప్రపంచవ్యాప్తంగా కార్మకవర్గం మేడే జరుపుకుంటున్న ఈ సందర్భంలో...పెట్టుబడిదారీ దేశాలలో 8 గంటల పని దినంతో పాటుగా కష్టపడి సాధించుకున్న హక్కులన్నీ దాడికి గురవుతున్నాయి. వేతనాలు, బోనస్‌లు, పింఛన్లు కోతకు గురవుతున్నాయి. పూర్తి పెన్షన్ పొందేందుకు రిటైర్మెంట్ వయసు పెంచుతున్నారు. కార్మిక సంఘాల హక్కులపై, మరీ ముఖ్యంగా సమ్మె చేసే హక్కుపైన దాడి జరుగుతోంది.

వ్యవస్థాగత సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న పెట్టుబడిదారీ వ్యవస్థ దాని నుంచి బైటపడే పరిష్కార మార్గాన్ని ఇప్పటికీ కనిపెట్టలేకపోయింది. కార్మిక వర్గం, శ్రమ జీవులు సృష్టించిన అపార సంపదను కొన్ని ధనిక దేశాలలో కొద్దిమంది స్వాధీనం చేసుకుంటున్నారు. అపూర్వమైన శాస్త్రసాంకేతిక పురోగతులను ప్రజా ప్రయోజనాల కోసం గాక, బడా కార్పొరేట్లు, బహుళజాతి కంపెనీల లాభాల కోసం వినియోగిస్తున్నారు. 1970లలో పెట్టుబడిదారీ సంక్షోభానికి పరిష్కారంగా తీసుకొచ్చిన నూతన ఆర్థిక విధానం విఫలమైనట్టుగా చాలా చోట్ల అంగీకరిస్తున్నారు. సంపద సృష్టికర్తలైన కార్మికులకు, ఆ సంపదను సొంతం చేసుకొనే బడా పెట్టుబడిదారులకు మధ్య తీవ్రమౌతున్న వైరుధ్యాలకు పరిష్కారాన్ని కనుగొనలేకపోతున్నట్లు పెట్టుబడిదారీ విధానం గ్రహించింది.

ఈ తీవ్ర వైరుధ్యాలు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అన్ని రకాల భారీ పోరాటాలలోనూ



కనిపిస్తున్నాయి. రవాణా కార్మికులు, రైల్వే కార్మికులు, నర్సులు, డాక్టర్లతో సహా ఇతర ఆరోగ్య రంగ కార్మికులు, టీచర్లు, లెక్చరర్లు, విద్యారంగ ఉద్యోగులు, రిటైల్ రంగ కార్మికులు, ప్రభుత్వ రంగ ఉద్యోగులు, ఆటోమొబైల్ కార్మికులు, అమేజాన్, గూగుల్, స్టార్‌బక్స్ కార్మికులు, గిగ్ వర్కర్లు తదితరులు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, గ్రీస్...ఇతర అనేక దేశాలలో మునుపెన్నడూ లేని విధంగా సుదీర్ఘ సమ్మెలకు, అపూర్వమైన పోరాటాలకు దిగుతున్నారు.

మన దేశానికి వచ్చేసరికి 2022 మార్చిలో పది కేంద్ర కార్మిక సంఘాలు ఐక్య వేదికను ఏర్పాటు చేసుకుని రెండు రోజుల పాటు సమ్మె చేశాయి. ఇదిగాక బొగ్గు కార్మికులు, విద్యుత్, స్టీల్, బ్యాంకు, బీమా, స్కీమ్ వర్కర్లు, ప్రభుత్వ ఉద్యోగులు రంగాల వారీగా పోరాటాలు చేపడుతున్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగాను, ఇతర డిమాండ్ల సాధన కోసం సమ్మెలు చేస్తున్నారు. ఈ పోరాటాల ధాటికి నూతన ఆర్థిక విధానాలు కొంత మేరకు వెనకపట్టు పట్టాయి.

లేబర్‌కోడ్లు పార్లమెంట్‌లో పాసై మూడు సంవత్సరాలైనప్పటికీ వాటిని ప్రకటించలేకపోయింది. స్కీమ్ వర్కర్లు పోరాటాల ద్వారా వేతనం, ఇతర బెనిఫిట్లను సాధించుకోగలిగారు. పేదలకు, మరీ ముఖ్యంగా మహిళలు పిల్లలకు సేవ చేసే ఈ పథకాలను ప్రైవేటీకరించకుండా, నిర్వీర్యం చేయకుండా అడ్డుకోగలిగారు. సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వాన రైతాంగం చేపట్టిన చారిత్రిక పోరాటంతో మోడీ ప్రభుత్వం దిగివచ్చి మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాల్సి వచ్చింది.

సంపద సృష్టికర్తలైన కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు తమ ఉమ్మడి సమస్యలపై పోరాడేందుకు కలిసికట్టుగా ముందుకొస్తున్నారు. నేడు కేంద్రంలో అధికారంలో వున్న మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం దూకుడుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలే వారి సమస్యలకు మూల కారణం. అందుకే వీటికి వ్యతిరేకంగా సిఐటియు, ఎఐకెఎస్, ఎఐడబ్ల్యుయు ఏప్రిల్ ఐదవ తేదీన భారీ మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీని నిర్వహించాయి. అయితే, మన దేశంతోపాటు ప్రపంచ స్థాయి అనుభవాలను చూసినట్లయితే కేవలం పోరాటాలే సరిపోవు. నాయకత్వానికి నయా ఉదారవాద విధానాల పట్ల స్పష్టమైన ప్రత్యామ్నాయ దృక్పథం లేకపోవడాన్ని...

దోపిడీ పెట్టుబడిదారీ వ్యవస్థకు చెందిన మితవాద శక్తులు అవకాశంగా తీసుకుని ప్రజల్లో వున్న అసంతృప్తి నుంచి ప్రయోజనం పొందుతున్నాయి. ఫ్రాన్స్, ఇటలీ, హంగేరి, పోలాండ్, నెదర్లాండ్స్...వంటి అనేక యూరోపియన్ దేశాలలోను, అమెరికాలోను ఇదే విధంగా జరిగింది. మన దేశంలో ఆర్‌ఎస్‌ఎస్ నేతృత్వంలోని మతతత్వ విభజన శక్తులు లాభం పొందుతున్నాయి. మితవాద శక్తులు ఉదారవాదాన్ని వ్యతిరేకించకుండా...కులం, మతం, జాతి, భాష పేరిట శ్రామికుల మధ్య చిచ్చు పెట్టి ఐక్య పోరాటాలను బలహీన పరుస్తున్నాయి. భారత దేశంలో మనం చూస్తున్నట్టుగా పాలక వర్గాలు మితవాద శక్తులకు మద్దతునిస్తున్నాయి. అపఖ్యాతి పాలైన ఉదారవాదానికి స్పష్టమైన ప్రజానుకూల ప్రత్యామ్నాయాన్ని కలిగివున్న వామపక్షాలు పోరాటాల్లో గెలుపొందకూడదన్నదే వాటి లక్ష్యంగా వుంది.

అందుకే, తమ తక్షణ సమస్యలైన పని గంటలు, వేతనాలు, సాంఘిక భద్రత, పని ప్రాంత హక్కులు వంటి వాటికి...ఈ విధానాలను పెంచి పోషించే నయా ఉదారవాద రాజకీయాలకు మధ్య గల సంబంధాన్ని కార్మికులకు, ప్రజలకు తెలియచేయాల్సిన అవసరం ఎంతైనా వుంది. కార్మిక వర్గానికి, శ్రమజీవులకు తమ తక్షణ శత్రువు ఎవరో మిత్రుడు ఎవరో తెలుసుకునేలా చేయాలి. వారి అసలు శత్రువులైన నయా ఉదారవాద విధానాలకు, దోపిడీ పెట్టుబడిదారీ వ్యవస్థకు, పాలక- కాషాయ-కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరు సల్పేలా దిశానిర్దేశం చేయాలి. దోపిడీ రహిత సమాజాన్ని సాధించుకునే దిశగా కదలాలి. కష్టపడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి మాత్రమే కాకుండా...పెట్టుబడిదారీ వ్యవస్థ నుండి మొత్తం సమాజాన్ని విముక్తి చేయడం కోసం పునరంకితమవుదాం. 2023 మేడే నాడు మనం చేస్తున్న ప్రతిజ్ఞ ఇది.

# ప్రపంచీకరణపై సంధించిన కవితాస్త్రం

**అనునిత్యం మనిషిని సమ్మోహనపరుస్తూనే ఇప్పుడు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్నఅతిపెద్ద సమస్య అయిపోయింది ప్రపంచీకరణ. జనజీవితమంతా మెల్లమెల్లగా దాని వ్యామోహపు కోరల్లో చిక్కుకొని దాని ఉక్కు పిడికిలిలో బిగుసుకుపోతూవుంది. ఆది చాప కింద నీరులా ప్రపంచ మంతా ఆక్రమించుకుంటూ వుంటే మనిషి దానికి దాసోహమైపోయి తన అస్తిత్వాన్నే కోల్పోతున్నాడు. ప్రపంచీ కరణ ఆవాహనతో మన సంపదే మనకు దూరమైపోతూ వుంది. మన హృదయాల్ని స్పృశించే అనుబంధాలు ఆర్థిక బంధాలుగా మారిపోతున్నాయి. ప్రపంచీకరణ ధాటికి కవిత్వమూ నిరసన వెల్లువవుతోంది. అగ్రరాజ్యాల సామ్రాజ్యవాద దాహానికి చిన్నదేశాలు దాసోహమయ్యే వైనాన్ని అది తూర్పారబడుతోంది. ప్రపంచీకరణ నీడలో మనుగడ సాగిస్తున్న మనిషి జీవితం విలువలు కోల్పోవడాన్ని అది ఎత్తిచూపుతోంది. గ్లోబల్జేషన్ ఉక్కుపాదాల కింద నలిగిపోతున్న జనజీవితాల విషాదాన్నీ, పైకి కనిపించే పూల దరహాసం వంటి మోజులో పడి పతనమైపోతున్న సంస్కృతిని చూసి కవిత్వం కన్నీళ్ల పర్యంతమై పోతోంది. రోజురోజుకూ సహజ సౌందర్యాలను కోల్పోతూ కృత్రిమత్వాన్ని నింపుకుంటున్న మన పల్లెల దీనస్థితిని అది దృశ్యమానం చేస్తూ ప్రపంచీకరణ పట్ల వుండవలసిన అప్రమత్తతను ప్రమాద హెచ్చరికలా గుర్తుచేస్తూ వుంది.**



'భారతదేశం అట్లాంటిక్ మహాసముద్రం మీదికి ఒరిగి పోతోంది' అంటూ మూడు వాక్యాల్లో సామ్రాజ్యవాదపు వికటాట్టహాసాన్ని ధ్వనింపజేశాడు కవివరేణ్యుడు అద్దేపల్లి రామమోహనరావు. సామ్రాజ్యవాద దాహానికి అట్లాంటిక్ మహాసముద్రం ప్రతీక అయింది. మనిషికి ముంచుకొచ్చే ప్రమాదానికి సముద్రం సంకేతమైంది.

'ఇలా వుంటుందనుకోలేదు/ఉరితాడు
ఇంత అందంగా వుంటుందనుకోలేదు
ఒకర్నుంచి ఒకరిని వేరుచేసి
ఇంటినిండా శ్మశానం చేస్తుందనుకోలేదు
అందరం ఒకే ఇంటిలో వుంటాం
ప్రక్కప్రక్కనే కూర్చోనున్నా
ఒకరితో ఒకరం మాట్లాడుకోలేం
ఇల్లంతా పరచుకున్న రంగుల్లో
ఊపిరాడక మునకవేస్తుంటాం'
('ఉరితాడు' ఖండిక నుంచి)

అంటూ ఉరితాడై మానవజీవితాన్ని కబళిస్తూ మనిషి అనుభూతుల్నీ, అనుబంధాల్ని పూర్తిగా తన వశం చేసుకుంటున్న ప్రపంచీకరణ పదఘట్టనల ఉధృతాన్ని వర్ణిస్తాడు వర్తమాన కవి ఆశారాజు. ప్రపంచీకరణ విసిరిన అందమైన సాంకేతికత వలలో చిక్కుకుని విలవిలలాడు తోంది మానవ జీవితం. మన శరీరాలు మాత్రం పక్కపక్కనే వున్నా ఆప్యాయంగా మాట్లాడుకోలేని మన మనసులు మాత్రం ఆ సాంకేతికతకు కనెక్టు అయిపోయి వుంటుంది. మన ఆప్యాయతల్నీ, అనుబంధాల్నీ రంగరంగుల చానళ్ల రూపంలో, ఎన్నో హంగుల సోషల్ మీడియా యాప్‌ల రూపంలో హరించివేయడానికి మనమధ్యే పొంచివుంటుంది ప్రపంచీకరణ. అవును%ాా%దానికి ఉరితాడును మించిన ప్రతీక ఏముంటుంది!? అది మనిషి నిండా కృత్రిమత్వాన్ని, యాంత్రికతనూ నింపేస్తూ అతనిలోని అసల్కైన స్పృహను మాయం చేసేస్తూవుంది. ఆ యాంత్రికతలోనే మనిషి కొట్టుమిట్టాడుతూ మనిషితనాన్నే కోల్పోతూ వుంటాడు. అందుకే మనచుట్టూ అన్నీ వున్నా, మనచుట్టూ అందరూ వున్నా ఎవరూ లేనితనంతో మనం తెచ్చిపెట్టుకున్న శ్మశాన వైరాగ్యాన్ని అనుభవిస్తుంటాం. మనల్ని ఆవహించేసిన టెక్నాలజీలో ఊపిరి తీసుకోవడం కూడా కష్టమైపోతోంది.

'చురుకుదారాలను ఒంటికి చుట్టుకొని
పెరటిబావి దగ్గర జలకాలాడిన
జ్ఞాపకాల ఊట ఒకటుండేది
జీవన వ్యాసార్థాలకు అటూ ఇటూ
గంటలమోతలేని రెక్కల విహారం
పక్షుల్ని కర్ణభేరీలకు తగిలించుకొని
లోపలి లోకాన్ని మేల్కొలిపే ప్రభాతగానం
కావిట్లో తెచ్చిన చెరువు చేవ్రాలును
వసారాలో మట్టికుండతో అనుసంధానించే విన్యాసం
ఒకటుండేది ఒకటుండేది ఒకటుండేది'
('చాలా ఒకట్లుండేవి' ఖండిక నుంచి)

ఎన్నెన్నో అందాల్ని వొలికించిన, ఎన్నెన్నో మధురానుబూతుల్ని అందించిన జ్ఞాపకాలు ప్రపంచీకరణ ఉచ్చులో చిక్కుకొని క్రమంగా మాయమైపోతూ పురాజ్ఞాపకాలుగా మిగిలిపోవడాన్ని గుర్తుచేసుకుంటాడు వర్తమాన కవి ఎమ్వీ రామిరెడ్డి. పెరటిబావి, మనసులో రాగాల్ని పలికించే పక్షుల ప్రభాతగానం, మట్టికుండ ద్వారా మన వొంటినిండా ఆరోగ్యాన్నందించే చెరువు చేవ్రాలు%ాా% ఇప్పుడు ఈ పల్లె సౌందర్యాలన్నీ పురాజ్ఞాపకాల్కై పోతున్నాయి. ఆ జ్ఞాపకాల కోసం మనిషి పదేపదే పలవరించే క్షణాలు దాపురించే పరిస్థితి ఇప్పుడు వచ్చింది. ఆ పల్లెలోని పచ్చని పొలాలు కాలుష్యాన్ని వొంటినిండా నింపుకొనే ఫ్యాక్టరీలుగా మారిపోతున్నాయి. ప్రపంచీకరణ ఒక అదృశ్యశక్తిలా మనిషి నుంచి అందమైన జీవితాన్ని వేరుచేసేస్తూ వుంది. అతడి పలుకుకూ, కులుకుకూ, ఆఖరికి అతడి పూర్తి బతుకుకూ కృత్రిమత్వపు నాజూకుతనాన్ని తొడిగేస్తూవుంది. అతడిలోని అసల్కైన మనిషితనాన్ని కడిగేస్తూవుంది. ఆ దృశ్యాల్ని చూసి కవిత్వం కొండంత ఆవేదనను వెళ్లగక్కుతూ పూలకీ, ప్లాస్టిక్ పూలకీ గల తేడాను విడమరచిచెబుతోంది. అది మనిషి మనుగడను ప్రశ్నిస్తూ ఒక బృహత్తర బాధ్యతతో చైతన్యవాహికై అనేక హెచ్చరికలు చేస్తూనేవుంది.

# తక్కువ ఖర్చుతో సెలవుల్లో ఎంజాయ్ చేయాలనుకుంటున్నారా.. మన దేశంలో బెస్ట్ బీచ్‌లు ఇవే!





వేసవి సెలవులొచ్చాయంటే.. కొందరు పల్లెటూర్లకు పయనమవుతున్నారు. ఇంకొందరు టూర్లు ప్లాన్ చేసుకొని హాయిగా ప్రయాణాలు చేస్తున్నారు. వీలైతే ఈ సమ్మర్‌లో ఈ బీచ్‌లకు వెళ్లండి. విదేశాలకు వెళ్లాలంటే పాస్‌పోర్ట్, వీసాలు కావాలి. బడ్జెట్ కూడా ఎక్కువ అవుతుంది. భారతదేశంలో ఉన్న బీచ్‌లు చూస్తే చాలు ప్రపంచంలో ఉన్న భిన్నమైన బీచ్‌లన్నింటినీ చుట్టేసినట్టే. ఈ సమ్మర్ మీకు మెమరబుల్‌గా మిగలాలంటే ఈ బీచ్‌లను కచ్చితంగా చూడాలి. కేంద్రపాలిత ప్రాంతమైన అండమాన్ నికోబర్ దీవుల్లో ఈ బీచ్‌ని నిశ్శబ్దానికి పర్యాయపదంగా చెప్తారు. స్క్యూబా డైవింగ్, ట్రెక్కింగ్, వాటర్‌గేమ్స్, వంటి ఎన్నో సాహస క్రీడలను ఇక్కడ ప్రయత్నించవచ్చు. ఇటు వెళ్తే ఒకటి రెండు రోజులు కాదు. వారం రోజుల పాటు తిరిగినా పూర్తవ్వని చూడదగ్గ ప్రదేశాలున్నాయి. సముద్రపు ఏనుగుల మీద స్వారీ అయితే చెప్పనక్కర్లేదు.

**మరారి బీచ్ :**
కేరళలో ఉన్న ప్రతీ బీచ్ అందమైందే. అలప్పిలో ఉన్న మరారి బీచ్ పట్టణానికి నాలుగు వైపులా విస్తరించి ఉంటుంది. నగరానికి దగ్గరగా ఉండడం వల్ల విదేశీయుల తాకిడి ఎక్కువ ఉంటుంది. ఒక్కసారి ఈ బీచ్‌కి వెళ్తే మైమరిచి.. ఈ ప్రపంచం నుంచి వేరే ప్రపంచానికి వెళ్తారు. ఖరీదైన రిసార్టులు ఇక్కడ ఉంటాయి. అవి స్వర్గాన్ని తలపిస్తాయి.

**మహాబలిపురం బీచ్ :**
మన దేశంలో ఉన్న అత్యంత పరిశుభ్రమైన బీచ్‌లలో ఇది ఒకటి. నిత్యం ఆకట్టుకునే పర్యాటకులు, రకరకాల వంటకాలు, కలర్‌ఫుల్ కార్యక్రమాలు బాగుంటాయి. సాయంత్రం అలల మీద సర్ఫింగ్ చేస్తుంటే చూడాలి గానీ అక్కడినుంచి రావాలనిపించదు. ఇవన్నీ ఇలా ఉంటే.. పాండవుల రథాల వంటి ఏడవ శతాబ్దానికి చెందిన ఎన్నో చారిత్రక ఆధారాలు ఇక్కడ ఉన్నాయి.

**ఒరిస్సా బీచ్ :**
గోపాల్‌పూర్ బీచ్.. ఇది ఒరిస్సా రాజధాని భువనేశ్వర్‌కు 190 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. గిరిజనులుండే ఈ ప్రాంతమంతా ప్రశాంతంగా ఉంటుంది. చుట్టూ హిందూ దేవాలయాలు, పురాతన కట్టడాలున్న ఈ ప్రాంతం పర్యాటకంగా బాగా అభివృద్ధి చెందింది. ముఖ్యంగా ఇక్కడ పోర్టులోని లైట్‌హౌజ్ అన్నింటికన్నా ప్రత్యేకం.

**ఆర్కే బీచ్ :**
విశాఖపట్టణంలోని ఆర్కే బీచ్ గురించి తెలుగు ప్రజలకు చెప్పనక్కర్లేదు. మనకు దగ్గరలో ఉన్న అతిపెద్ద బీచ్ ఇదే. ఈ బీచ్ చుట్టూ మ్యూజియంలు, గార్డెన్స్, గేమింగ్ జోన్‌లు ఇలా ఎన్నో సదుపాయాలున్నాయి. విశాఖపట్టణానికి వెళ్తే ఆర్కే బీచ్‌తో పాటు కైలాసగిరి, అరకు, బొర్రాగుహలు ఇలా చాలా పర్యాటక ప్రాంతాలను చుట్టేసి రావొచ్చు.

**గోవా బీచ్ :**
మానసిక ప్రశాంతత కోసం ఈ మధ్య కాలంలో చాలామంది వెళ్తున్న ప్రాంతం గోవా. ఒక్కటా రెండా వందల సంఖ్యలో బీచ్‌లున్న ప్రాంతం గోవా. అక్కడి భిన్న వాతావరణం సరికొత్త ప్రపంచాన్ని పరిచయం చేస్తుంది. గేమ్స్, డీజే నైట్స్ కొత్త లోకాల్లోకి తీసుకెళ్తాయి.

## పర్యాటకులను ఆకర్షిస్తున్న చందంపేట గుహలు.. మన తెలంగాణలోనే!



గుహలంటే బెలుం గుహలేనా? గుహలంటే బొర్రా గుహలేనా? వీటిని మించి మైమరిపించి ఆహ్లాదాన్ని పంచే గుహలు మన దగ్గర కూడా ఉన్నాయి. కానీ అవి సరైన గుర్తింపునకు నోచుకోలేదు. పర్యాటక ప్రదేశాలుగా పేరుగాంచలేదు. వసతులుంటే వనాల్లోనే ఉండి హాయిని పొందే గుహలు తెలంగాణలో కూడా ఉన్నాయి. వీలైతే చందంపేట గుహల వైపు ఓ రౌండేసి రండి.. ఎంతటి ఆనందం పొందుతారో మీరే చూడండి..తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి అందాలకు కొదువే లేదు. ఎత్తైన కొండలు, గలగలపారే జలపాతాలు అడవుల సంగతైతే ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వీటితో పాటు దర్శనీయ స్థలాలు చాలానే ఉన్నాయి. అందులో ముఖ్యమైనవి గుహలు . గుహలు అనగానే మనకు బొర్రా గుహలు , బెలుం గుహలు గుర్తొస్తాయి. తెలంగాణలో అద్భుతమైన కళాసంపద మాత్రమే కాదు అత్యద్భుతమైన శిలా సంపద కూడా ఉన్నది.

**చల్లని చందంపేట...** కృష్ణానదీ లోయలో నల్గొండ జిల్లా చందంపేట మండలంలో ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మాత్రమే ఉండే అరుదైన గుహలున్నాయి. ఐస్‌లాండ్లోని ఒక అగ్నిపర్వతంలో కరిగి చిమ్మిన లావా వేడి,వేగాలకు ఏర్పడిన భూమికి 400అడుగుల లోతున వున్న దిహ్నుకగిగుర్ అనే గుహ ప్రకృతే స్వయంగా వేసిన హరివిల్లు రంగులతో ఏర్పడి ఉంది. నల్గొండ జిల్లా చందంపేట మండలంలోని కాచరాజుపల్లికి దగ్గర వున్న గుట్టల వరుసలో మునులగుహగా పేరున్న గాజుబేడం గుహ ఆక్వామెరీన్ (నీలి ఆకుపచ్చ) రంగుతో మెరిసిపోతు కనపడుతుంది. గుహలోకి ప్రవేశించే మార్గం విశాలంగా ఉంటుంది. కళ్ళుచెదిరే రంగులగోడలు, అంతస్తుల గుహలు మనల్ని అబ్బురపరుస్థాయి. ఈ మునుల గుహ లేదా భావోజి గుహలో ఏర్పడిన గుహాంతర్భాగాలు సొరంగాలుగా, అంతస్తులుగా చక్కగా చెక్కినట్టుగా రాతిగోడలు,అందమైన ఆకృతులు ఒకచోట ఎరుపు రంగు, మరొకచోట కొంచెం నారింజవర్ణం, గుహలో 90 శాతం ఆక్వామెరీన్(నీలి ఆకుపచ్చ)రంగుతో చాలా అందంగా కనపడుతున్నాయి. ఈ రాతిగోడలు ఇలా రంగులతో మెరిసిపోతున్నాయంటే అగ్నిపర్వతంలో లావా ప్రవాహంతో ఇట్లాంటి గుహలు ఏర్పడివుంటాయి. లావావేడికి కరిగిన వివిధ ఖనిజాలు కలిసిపోవడంతో ప్రాకృతికంగా గుహలగోడలకు ఈ రంగులు వచ్చి ఉంటాయి . ఈ గుహలోని రాళ్ళు ఖనిజసంపన్నమైనవి. ప్రభుత్వం వీటిని పరీక్షించి వీటిలోని ఖనిజాలను అన్వేషించాలి. అంతేకాదు దేశంలోనే అరుదైన ఈ గుహలకు మంచిదారులు వేసి విహార యాత్రాస్థలంగా రూపొందించాలి.ప్రభుత్వం దృష్టిపెడితే ప్రతిష్టాత్మకంగా మారడమే కాక రేపటి పర్యాటక సంపదకు కూడా మూలకారణం అయ్యే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. గుహలోని మార్గాలను అన్వేషిస్తే అనేకమైన కొత్తసంగతులు, ఆశ్చర్యపరిచే చారిత్రక విశేషాలు బయటపడే అవకాశాలున్నాయి. సహజమైన అందాలు పర్యాటకానికి అవసరమైన అన్ని హంగులనూ సొంతం చేసుకుంది చందంపేట మండలం. దేవరచర్లలోని పురాతన శివాలయంతో పాటు గాజు బేడం గుహలు, మునిస్వామి గుట్ట దగ్గర ముని స్వామి, ఏలేశ్వరంలో మల్లయ్యస్వామి ఆలయాలు పుష్కరాలకు వేదికలు. దేవరచర్ల సమీపంలోని మునిస్వామిగుట్టలో జలపాతం దగ్గరి శివలింగం ఆధ్యాత్మిక అనుభూతికి లోను చేస్తుంది. గాజు బెడం గుహలు కాచరాజుపల్లి అటవీప్రాంతంలో ఉన్నాయి. వైజాగ్ కాలనీ నుంచి కృష్ణానదిలో ప్రయాణిస్తే కొండల మధ్య కృష్ణా నది పరవళ్లు తీసే దృశ్యాలు పాపికొండలను తలపిస్తాయి.

**మైమరిపించే మైలారం...** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పాండవుల గుట్టకి చేరువలో ఉన్న మైలారం గుహలు లక్షల సంవత్సరాల నాటి ఆనవాళ్లకు, ప్రకృతి చెక్కిన అందాలకు ప్రతీకగా నిలుస్తున్నాయి. నల్లగుట్టలుగా పేరొందిన నల్లరాతి గుట్టలలో 3.5 కి.మీ. మేర ఈ సున్నపు గుహలు విస్తరించి ఉన్నాయి. ఇలాంటి గుహలు మన దేశంలో ఉత్తరాఖండ్, హర్యానా, మేఘాలయ, మధ్యప్రదేశ్ , చత్తీస్ ఘడ్, అండమాన్-నికోబార్ దీవులలో ఉన్నాయి. తెలంగాణలో ఉన్న సున్నపు గుహలు ఇవొక్కటే కావడం విశేషం. నల్లగుట్టల్లో గుహల లోపలికి సహజసిద్ధంగా ఏర్పడిన సొరంగాలు, ఆ సొరంగాల్లో రహస్య మార్గాలు ఉన్నాయి. గుహల పై భాగంలోని సున్నపురాతి పైకప్పుల నుండి సున్నపునీటితో జారిపడి గట్టిపడిన స్టాలక్టైట్స్ , వాటితో ఏర్పడిన వింతైన ఆకృతులున్నాయి. పరిసర ప్రాంతాల్లో ప్రకృతి సోయగాలు, ఎన్నో అపురూప దృశ్యాలు మనల్ని అబ్బురపరుస్తాయి. ఈ గుట్టలను ఆదిమానవుల ఆవాసాలుగా చరిత్రకారులు భావిస్తున్నారు. అందుకు నిదర్శనంగా ప్రాచీన శిలాయుగానికి చెందిన అనేక రాతి పనిముట్లు ఇక్కడ కనిపిస్తున్నాయి. ఈ గుహల్లో ఆర్కియన్ శిలలు ఉన్నాయి. కొన్నిచోట్ల గుహలు 10, 50, 100 అడుగుల విస్తీర్ణంతో, కొన్నిచోట్ల గుండ్రంగా, మరికొన్ని చోట్ల పొడవు గదుల్లా ఉన్నాయి. గుహ ప్రారంభంలో వెలుతురు ఉన్నప్పటికీ లోపలికి వెళ్తున్న కొద్దీ చిమ్మచీకటి కమ్ముకుంటుంది. అక్కడక్కడా గుట్ట పైభాగం నుంచి పడే సూర్యరశ్మి వల్ల గుహలో కాస్త వెలుతురు ఉంటుంది. గుహలో గుండుసూది వేసినా స్పష్టంగా వినిపించేంత నిశ్శబ్దం ఉంటుంది. గుహలో 20 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత, చల్లని గాలి ఉంటాయి. ఈ గుహల్లో సున్నపు రాతి నీళ్ళు జారిపడి అనేక ఆకృతులు ఏర్పడ్డాయి. వాటిలో ఎగిరే పక్షులు, నగిషీలు, నేల మీద వాలిన డేగ, సింహం, మనిషి ముఖం వంటి ఆకృతులు ముఖ్యమైనవి. సున్నపు గుహలను అభివృద్ధి చేస్తే బొర్రా గుహలు, బెలూం గుహలను మైమరిపించేట్లు పర్యాటకులను ఆకట్టుకుంటాయనడంలో అతిశయోక్తి లేదు.

## వేసవిలో టూర్లు ప్లాన్ చేస్తున్నారా.. ఈ జాగ్రత్తలు తప్పక తీసుకోండి!



సెలవులొచ్చాయి. ఎండలు దంచి కొడుతున్నాయి. ఎన్ని ఎండలుంటే ఏంటి సమ్మర్ టూర్లు వేయకపోతే మనసు ప్రశాంతంగా ఉండదు కదా!పర్లేదు. వేసవిలో ప్రయాణం చేయాలనుకునే వాళ్లు ఈ జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది.

-ప్రయాణమే కదా ఎంజాయ్ చేస్తే పర్లేదు. ఎండలే కదా అని నిర్లక్ష్యం చేయకండి. జాగ్రత్త పడకపోతే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. వడదెబ్బ తగిలి మంచానికెక్కాల్సి వస్తుంది.

-వేసవిలో దాహం ఎక్కువే అవుతుంది.కాకున్నా సరే నీళ్లు ఎంత ఎక్కువ తాగితే అంతమంచిది. ఇది చాలా ముఖ్యం. నీళ్లు ప్రయాణపు అలసట నుంచి దూరం చేయడమే కాకుండా శరీరాన్ని వాతావరణపు మార్పులు తట్టుకునేలా చేయగలవు.

-ప్రయాణమంటేనే చిరుతిండ్లు అంటారు చాలామంది. అది సహజం కూడా. కానీ ఇక్కడే జాగ్రత్తగా ఉండాలి. అసలే ఎండాకాలం ఆరోగ్యకరమైన ఆహారానికి ప్రాధాన్యమివ్వాలి. నీటిశాతం ఎక్కువగా ఉన్న పండ్లను, కాయలను తీసుకోవాలి. ముఖ్యంగా పుచ్చకాయ, కీరదోస వంటివాటిని ఎంత ఎక్కువ తీసుకుంటే అంతలాభం.

-ఎండలకు చర్మం మండిపోతుంది. దాని ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ప్రయాణాలేంటో కానీ చర్మం పాడైపోయి ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఎండలో వెళ్లే ముందు చర్మానికి సన్‌స్క్రీన్, లోషన్ వంటివి రుద్దుకోవడం మరిచిపోవద్దు. అవి మీ చర్మాన్ని కాపాడుతాయి.

-సెలవులు ఉన్నప్పుడు బాగా నిద్రపోవాలనుకుంటాం. కానీ తిరిగి అలిసిపోతాం. కొత్త ప్రదేశాల్లో నిద్రకూడా పట్టదు. కానీ నిద్ర అవసరం. చాలాముఖ్యం కూడా. బాగా నిద్రపోయి శరీరానికి తగిన విశ్రాంతి ఇవ్వండి. సుదూర ప్రయాణాలను సురక్షితంగా చేసి ఈ సమ్మర్‌ని ఎంజాయ్ చేయండి

## ఎండలకు దూరంగా వెళ్లాలనుకుంటున్నారా.. అయితే ఈ పర్యాటక ప్రదేశాలు మీ కోసమే!



మన దేశంలో ప్రజలు ఫ్యాన్ల గాలికి సరిపడక, కూలర్లు, ఏసీలు అంటూ వెతుక్కుంటున్నారు. చల్ల గాలికోసం వెతుకుతున్నారు. ఇంత హాట్ సమ్మర్‌లో కూడా అక్కడమాత్రం జీన్స్, స్వెటర్స్, షూస్ తప్పని సరిగా వేసుకోవాలి. లేకపోతే చలికి గజగజ వణికిపోవాల్సి వస్తుంది. ఆ ప్రదేశాలేంటి.. వాటి ప్రత్యేకతలేంటో చదివేయండి. ఎండలు మండిపోతున్నాయి. ముఖాలు మాడిపోతున్నాయి. వేడిని తట్టుకోలేక ఊటీ, కొడైకెనాల్‌లాంటి హిల్ స్టేషన్ల బాటపడుతున్నారు భారతీయులు. ఎండల విషయం పక్కన పెడితే ఇరవై నాలుగు గంటలు మంచు కురిసే దేశాల్లో పరిస్థితి ఎలా ఉంటుంది. ఇవి ప్రపంచంలోనే అత్యంత చల్లని నగరాలు.. ఈ మండుటెండల్లో వెళ్లి వేసవిని కాస్త చల్లగా మార్చుకోండి. ఈ హాట్ సమ్మర్.. కూల్ ప్రదేశాల గురించి చదివి.. వీలైనప్పుడు ఓ ట్రిప్పేసి రండి..

**అస్తానా, కజకిస్థాన్...** అతి తక్కువ ఉష్ణోగ్రత కలిగి ఉన్న నగరాల్లో ఇదొకటి. శీతాకాలంలో మైనస్ 30నుంచి 35 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రత నమోదు అవుతుంది. ఎనిమిది లక్షల మంది నివాసముంటారు ఇక్కడ. నవంబర్ నుంచి ఏప్రిల్ వరకు ఈ నగరంలో ఉన్న నదిలో నీరు గడ్డకట్టిపోతుంది. ప్రయాణాలు సాగవు.

**వెర్కోయాన్స్, రష్యా...** ఒమైకాన్ పక్కనే ఉన్న వెర్కోయాన్స్ కూడా అతి చల్లని నగరాల్లో ఒకటి. చలికాలంలో రాకపోకలన్నీ స్తంభించిపోతాయి. యానా నది మీద ప్రయాణ రాకపోకలు జరుగవు. కేవలం హెలిక్యాప్టర్ల ప్రయాణమే సాధ్యమవుతుంది. అదొక్కటే ఏకైక మార్గం. ఇక్కడి జీవితాలు చాలా భిన్నంగా ఉంటాయి. గుడారాలు వెచ్చగా ఉండడం కోసం 24 గంటలు మంటలు పెట్టుకొని జీవిస్తారు. ఇక్కడి జనాభా కూడా చాలా తక్కువ. కేవలం 1300 మంది నివసిస్తారిక్కడ. వేట ఇక్కడి ప్రజల ప్రధాన వృత్తి.

**స్నాగ్, కెనడా...** ఇదొక చిన్న గ్రామం. కెనడాలోని యుకున్లోని అలస్కా హైవే వద్ద ఉన్నది. ఇక్కడి ప్రజలు చలికాలంలో అసలు బయట కనిపించరు.కారణం చలికి తట్టుకోలేకపోవడం. వృత్తులకు, వ్యాపారాలకు సెలవులు ప్రకటించి ఇండ్లలో ఉండిపోతారు.ఉలాన్బాతర్, మంగోలియా 13 లక్షల మంది నివాసముండే పెద్ద నగరం. మంగోలియా రాజధాని కూడా ఇదే. గుడారాల ముందు బొగ్గులతో నిప్పులను తయారు చేసుకొని వెచ్చదనంతో ఉంటారు. చలికాలంలో ఇక్కడి ప్రజలు ఇండ్లలోనే ఉంటారు. ఇక్కడి ప్రజలను వేరే దేశాలకు పంపే ప్రయత్నాలు చేస్తున్నది అక్కడి ప్రభుత్వం.

**ఒమైకాన్, రష్యా...** ఆర్కిటిక్ సర్కిల్‌కు వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాంతంలో 500 మంది జనాలు మాత్రమే నివసిస్తున్నారు. ఇది ప్రపంచంలోనే అతి చల్లని ప్రదేశం. ఇక్కడ జనవరి ప్రాంతంలో ఉష్ణోగ్రత మైనస్ 50 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతుంది. 1933లో అత్యల్పంగా ఉష్ణోగ్రత మైనస్67.7 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. ఇక్కడ వ్యవసాయం చేయడం సాధ్యం అవదు. వెచ్చగా ఉండడానికి ఎక్కువ చేపలను ఆహారంగా తీసుకుంటారు.